సమావేశము - II
వాల్యూము - III
నెం. 5

వెల : రూ. 21-00
12 నవంబర్, 2014
బుధవారము,
(శక సం. 1936,
కార్తీక - 21)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### బుధవారం, నవంబరు 12, 2014

### రెండవ సమావేశపు ఐదవ రోజు , సంపుటము III , నంబరు. 5

### శక సం.1936, కార్తీక – 21

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక.

## (రెండవ సమావేశము - ఐదవ రోజు)

## బుధవారము, నవంబరు 12, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ మంత్రిగారికి అసెంబ్లీలో పని ఉండడం వలన ముందుగా ఈ ప్రశ్నలను తీసుకోవడం జరిగింది. ప్రశ్న నెం. 22.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, ఒక్క నిముషం, మంత్రిగారికి అసెంబ్లీతోపాటు కౌన్సిల్ కూడా ముఖ్యమే కద. దీనికి కూడా ప్రాముఖ్యత ఇవ్వాలి.

శ్రీ టి. హరీష్‌రావు : లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గా నాకు అక్కడ ఒక నోటీసు వచ్చింది. తప్పనిసరి పరిస్థితులలో ముందుగా ఈ ప్రశ్నకు సమాధానం చెపుతానని చెప్పడం జరిగింది. రెండు సభలూ మాకు ముఖ్యమైనవే. రెండుచోట్ల మా బాధ్యతలని నిర్వర్తించే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, గతంలో కూడా ఇలాగే జరిగాయి...

మిస్టర్ ఛైర్మన్ : సభ ప్రారంభం ముందు నేను ఈ విషయం చెప్పాను. ఆ తరువాతనే ప్రశ్నను అనౌన్స్ చేశాను. కాబట్టి, ప్రొసీజర్ ప్రకారమే జరుగుతోంది కాబట్టి, దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, కనీసం మంత్రిగారు అయినా సభకు వచ్చారు, చాలా సంతోషం. అసలు ప్రశ్నలే తీసేస్తున్నారు. మొన్న మా ప్రశ్న ఉంటే, మంత్రిగారికి పని ఉన్నదని అన్నారు. వాటిని అసలు ఎప్పుడు ఇస్తారో, ఇవ్వరో కూడా తెలియడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : ఒకవేళ ఒకటే ప్రశ్న కనుక 2, 3 ఫార్మ్స్‌లో కనుక వచ్చి ఉంటే, అన్నింటికీ ఒకసారే సమాధానం చెప్పవలసి ఉంటుంది. మిగిలిన ప్రశ్నలు తరువాత వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆ ప్రశ్నలను తీసే ప్రసక్తే ఉండదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : రెండూ వేరు వేరు ప్రశ్నలే అధ్యక్షా. నిజాం షుగర్ ఫ్యాక్టరీ వేరు, నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వేరు. ఈ రోజున కూడా ఎన్ఎస్ఆర్ షుగర్ ఫ్యాక్టరీ మీద ప్రశ్న ఉన్నది, ఈ రోజున కూడా అలాగే జరుగుతుందేమోనని అనిపిస్తున్నది.

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్ : వాటిని నేను పరిశీలిస్తాను. ప్రశ్న నెం. 33.

### తెలంగాణ రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి

ప్రశ్న నెం. 22 (33)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో విద్యుత్ లోటును తీర్చడానికి కొత్త హైడల్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) "ఎన్‌టిపిసి" 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటు పురోగతి ఏమిటి?

గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి తరఫున నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు)

(అ) లేదండీ.

(ఆ) ఈ క్రింది విధంగా రెండు దశలలో ప్రాజెక్టును చేపట్టాలని ఎన్‌టిపిసి ప్రతిపాదిస్తుంది.

(1) 1600 (2X800) మెగావాట్ల సామర్ధ్యంతో రామగుండం-IVలో విస్తరణ ప్రాజెక్టు.

(2) 2400 (3X800) మెగావాట్ల సామర్ధ్యంతో II వ దశ.

తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 4,000 మెగావాట్ల విద్యుత్‌ను కేటాయించడానికి, ప్రతిపాదిత థర్మల్ ప్లాంట్ల కోసం మెస్సర్స్ ఎన్‌టిపిసికి బొగ్గు అనుసంధానాల కోసం బొగ్గు మంత్రిత్వ శాఖతో ఈ విషయాన్ని పరిశీలించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వ ఇంధన మంత్రిత్వ శాఖను సంప్రదించడమయింది. ఎన్‌టిపిసి సర్వే పనిని ఆరంభించింది. మొదటి దశ పనులు అతి త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన సమస్య ఇది. మంత్రివర్యులు రొటీన్‌గా సమాధానం లేదండీ అన్నారు. కేంద్రప్రభుత్వం విభజన చట్టంలో శ్రీమతి సోనియా గాంధీ గారు చాలా దూరదృష్టితో ఆలోచించి, తెలంగాణాలో వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణకు 4,000 మె.వా. విద్యుదుత్పత్తి కేంద్రం ప్రతిపాదించారు. ఈ విషయం నిన్న బడ్జెట్ ప్రసంగంలో కూడా చెప్పాను. దాని కొరకు ఇంకా నిర్మాణాత్మకమైన ఒత్తిడి చేయడం కొరకు అందరం కలిసి పనిచేద్దామని మీ ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి అందరికీ తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రశ్న వేశాను. మొదటి ప్రశ్నకు లేదండీ అన్నారు. ముఖ్యంగా నేను చెప్పేది ఏమిటంటే, గోదావరి పరీవాహక ప్రాంతంలో మనకు నాసిక్ నుంచి పుట్టి, బహుశా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, భద్రాచలం మీదుగా అనేక నీటి సౌకర్యాలు మనకు ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులలో ప్రైవేటు కంపెనీలు బెంగుళూరు నుంచి వచ్చి, దుమ్ముగూడెం దగ్గర సుమారు 24 మె.వా. ప్రాజెక్టు కమీషన్ అయింది. ఆ ప్రాంతంలో గత ఆరు నెలల నుంచి విద్యుదుత్పత్తి జరుగుతోంది. వీటికి సంబంధించి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయడం లేదు. మీ దగ్గర ఏమైనా ఫీజిబులిటీ రిపోర్ట్సు ఉన్నాయా? ఎక్స్‌పర్ట్స్‌ను నియమించి సర్వే చేయించి, ఈ హైడల్ బేస్, ముఖ్యంగా వాటర్ మీద చాలా అవకాశం ఉంటుంది. నేను చెప్పేదేమిటంటే, నాకున్న సమాచారం ప్రకారం పర్ణశాల దగ్గర ఒక ప్లాంటుకు అవకాశం ఉంది. ఆ రకంగా కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ లోని పరీవాహక ప్రాంతాలలో మొత్తం పాయింట్లు నెలకొల్పి, విద్యుత్ శాఖ అధికారులు వీటిని అసెస్‌మెంట్ చేసి, ఫీజిబులిటీ రిపోర్టు ఇచ్చి, ప్రభుత్వం వాటిని యుద్ధప్రాతిపదికన పరిశీలించాలని కోరుతున్నాను. అలాగే, హైడల్ బేస్ విద్యుత్ చాలా ముఖ్యమైనది. అవే కాకుండా, కోల్ బేస్, గ్యాస్ బేస్, వీటిమీద కొన్ని సమస్యలు వస్తున్నాయి. కానీ, ఈ హైడల్ బేస్‌మీద గోదావరి నీరు వృధాగా పోకుండా, ఆ నీటిమీద కనీసం 5, 6 నెలలు విద్యుదుత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. వీటిమీద ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరుతున్నాను. నీటి ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలకు అవకాశం ఏమన్నా ఉంటే, మన దగ్గర రిటైర్డ్ అయిన ఎక్స్‌పర్ట్స్ చాలా మంది ఉన్నారు, వారితో తక్షణమే ఒక కమిటీని వేసి, వారిచేత ఒక రిపోర్టు తీసుకుంటే, మనకు కేంద్రం ద్వారా కొంత సబ్సిడీ మరియు లోన్లు కూడా రావడానికి అవకాశం ఉంది కాబట్టి, ప్రభుత్వాన్ని ఆ దిశగా ఆలోచన చేయమని తమ ద్వారా కోరుతున్నాను.

తమకు ఇంతకు ముందే నేను ఒక ఉదాహరణ చెప్పాను, ప్రైవేటు వ్యక్తులు నెలకొల్పిన విద్యుత్ కేంద్రం గురించి కూడా చెప్పాను. ఆ రకంగా ప్రభుత్వమే ఎందుకు చేయకూడదని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఎక్కడైనా యాక్ట్‌లు, గిరిజన చట్టాలు అమలు అయ్యే చోట ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కలిసి చేయవచ్చు, లేనిచోట్ల ప్రైవేటు సంస్థలను కూడా ప్రోత్సహించవచ్చు. ప్రస్తుతం విపరీతమైన నష్టాలు వున్నాయి, దానికి ఎవరు కారణం అనేది ముఖ్యం కాదు. ఎందుకంటే, వీటితో అనేక అంశాలు ముడిపడి ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, గ్రానైట్ ఇండస్ట్రీస్, చాలావరకూ మూతపడుతున్నాయి. తెలంగాణాలో అతి ముఖ్యమైన సమస్య ఇది. ముఖ్యంగా గౌరవ ప్రభాకర రావు గారు మంచి ఆఫీసరు. ఆయనను మేము అభినందిస్తున్నాము. జెన్‌కోకు, ట్రాన్స్‌కోకు వారి మీదనే బాధ్యతలు పెట్టారు. ఆయన అనుభవం ఉన్న అధికారి. కానీ, ఇటీవల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి లీవ్ పెట్టి వెళ్ళిపోయారు. అధికారుల కొరత కూడా ఉంది. ఇంజనీర్లను పెట్టండి. అనేకరకాలుగా షట్‌డౌన్ అవుతుంది. పవర్ ఉత్పత్తిలో కూడా పిఎల్‌ఎఫ్ అంటే పవర్ లోడ్ ఫ్యాక్టర్ల మీద కూడా సరైన అంచనాలు లేక, నాణ్యమైన బొగ్గు ఉత్పాదన సరిగ్గా లేక జరుగుతోంది. హైడల్ విద్యుత్ విషయంలో కూడా ఎక్స్‌పర్ట్స్ కమిటీతో ఒక రిపోర్టు తెప్పించుకోండి. మాకున్న సమాచారాన్ని కూడా ప్రభుత్వానికి ఇస్తాము. ముందు అధికారుల, ఇంజనీర్ల కొరతని తీర్చండి. ప్రస్తుత అధికారి ప్రభాకరు రావు గారి మీద జెన్‌కో, ట్రాన్స్‌కో, రెండు అదనపు బాధ్యతలు ఉన్నాయి. అధ్యక్షా, నేను చెప్పేవి ఉపన్యాసాలు కావు, వాస్తవాలు మాట్లాడుతున్నాను.

ఎన్‌టిపిసి 4,000 మెగావాట్లు అన్నారు. మీకు ఒక ఇన్సిడెంట్ చెప్పాలి. బొగ్గు ఎంత పెద్ద స్కాం అంటే, అక్రమార్కులకు బొగ్గు రవాణా బంగారమైంది. నేను మీ ద్వారా ప్రభుత్వానికి తక్షణం విజిలెన్స్ వేయండి, ఈ వాషరీస్‌మీద, ప్రైవేటు వాటి మీద తేమ ఎక్కువ శాతం ఉన్న బొగ్గుపైన కానీ, ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న బొగ్గును సప్లై చేస్తున్నారు. విదేశాల నుంచి వచ్చిన బొగ్గు కూడా అలాగే ఉంటోంది. ఇటీవల విశాఖపట్టణంలో మన రామగుండానికి వచ్చే దాదాపు

88,000ల మెట్రిక్ టన్నుల బొగ్గును 30వ తారీఖున ఎం.ఇ.ఫుల్బియా అనే షిప్పును ఆపేశారు. పర్యావరణ పోర్టు డిపార్టుమెంటు వారు అందులో ధూళి, దుమ్ము ఉందని ఆపేశారు. అది మన రామగుండం బొగ్గు. వాటిమీద నియంత్రణ లేదు. ఆ రకంగా మన సప్లయ్ తగ్గుతుంది. యంత్రాలు ఆగిపోయి, బాయిలర్స్ పగిలిపోతున్నాయి. ఎప్పుడు ఉత్పత్తి ఆగిపోతుందో తెలియడం లేదు కాబట్టి, గౌరవ మంత్రిగారు దీనిమీద తక్షణమే స్పందించాలని కోరుతూ బొగ్గు సప్లయ్‌లో నాణ్యతను పాటించి, బొగ్గు కుంభకోణం చేసిన వారి మీద తగిన చర్యలు చేపట్టి, హైడల్ ఉత్పత్తి మీద ఫీజిబులిటీ రిపోర్టు తెప్పించుకుని సర్వే చేసి మనకు వచ్చే మార్గాలను అన్వేషించి, గిరిజన చట్టాలు అప్లికబుల్ కాని చోట ప్రైవేటు సంస్థల సహకారం తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. మేము చేసింది నిర్మాణాత్మకమైన సూచన అనుకోండి, ఏదైనా కానీ, ప్రతి చిన్న సమస్య అయినా విద్యుత్‌తోనే ముడిపడి ఉంది. ఆ రకంగా సహృదయంతో అర్థం చేసుకుని అందరూ కలిసి పని చేద్దాము తప్పితే, మీరు ప్రతిపక్షాల మీద ఎదురు దాడిచేస్తే, బంగారు తెలంగాణా అనేది స్వప్నమే అవుతుంది, ఆ రకంగా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

**12.15 మ.**

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రతిపక్షాల నుంచి మంచి నిర్మాణాత్మకమైన సూచనలు వచ్చినప్పుడు వాటిని స్వీకరించేటటువంటి ప్రభుత్వం మా ప్రభుత్వం. విద్యుత్ విషయంలోనే కాదు ఏ విషయంలోనైనా మీరు ఇచ్చే సూచనలను తప్పకుండా మేము తీసుకుంటాము. అయితే వారు చెప్పినట్లుగా విద్యుత్ అనేది ఏ రాష్ట్రానికి అయినా అతి ప్రాధాన్యమైనది. రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి అంతా విద్యుత్తు మీద ఆధారపడుతుంది. ఈరోజు ప్రశ్న ఆ విధంగా ఉండడం వలన మేము అలా చెప్పడం జరిగింది తప్ప, వేరే ఉద్దేశ్యం కాదు. హైడల్ విద్యుత్ అనేది నిజానికి మనకు జూరాల నుంచి, 20 నుంచి 25 రోజులు మాత్రమే వస్తుంది. సాగర్, శ్రీశైలం లాంటిచోట్ల హయ్యర్ సైడ్ 60, 70 రోజులకు మించి ఎక్కువగా వాడుకునేటటువంటి అవకాశం ఉండదు. హైడల్ విద్యుత్ అనేది ఎప్పుడైనా గ్రిడ్ మీద లోడ్ బాగా డౌన్ అయినప్పుడు దానిని మెయిన్‌టైన్ చేయడానికి అత్యవసర పరిస్థితులలో వాడుకోవడానికి సంబంధించి మాత్రమే దానిని ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాము. ఫ్లడ్స్ వచ్చినప్పుడు గ్రిడ్లు ఎక్కువగా మెయింటైన్ చేయడానికి ఉపయోగిస్తున్నాం. వాస్తవానికి ఒకరాష్ట్రానికికాన్స్టాంటుగా నూటికి నూరుశాతం విద్యుత్తు రావాలన్నప్పుడు థర్మల్ విద్యుత్తే ఎక్కువగా నమ్మతగినది. అయినప్పటికీ హైడల్ విద్యుత్ అనేది ఇనీషియల్ ఇన్వెస్టిమెంటే ఎక్కువగా ఉంటుంది, రికరింగ్ ఎక్స్‌పెండిచర్ ఉండదు కనుక ఎక్కడ అవకాశం ఉంటే, అక్కడ దానిని మనం వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నాము. నిజానికి కృష్ణా మీద అవకాశాలు అయిపోయాయి. గోదావరి మీదనే కొద్దో గొప్పో అవకాశాలు ఉన్నాయి. గోదావరికి సంబంధించి కాంతానపల్లి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం టెండర్లు పిలిచింది కానీ, పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అయితే, ఇరిగేషన్ శాఖ ద్వారా కాంతానపల్లి బ్యారేజిని మనం నిర్మాణం చేయడం జరుగుతుంది. అయితే, అందులో హైడల్ జనరేషన్‌కి అవకాశం ఉంది. 6X46 మెగావాట్లకు సంబంధించి సుమారు రూ.1700 కోట్లతో హైడల్ విద్యుత్తుకు అవకాశం ఉంది. దానికి సంబంధించి టెక్నికల్‌స్టడీ, ఫీజుబులిటీ అంతా జరిగే ఉంది. ఏ విధంగా ఇరిగేషన్ ద్వారా బ్యారేజ్ పనులు ముందుకు సాగుతాయో, దానికి అనుసంధానంగానే, ఈ 6X46 మె.వా. హైడల్ జనరేషన్ స్టేషన్‌కు ఆల్‌రెడీ ఏర్పాట్లు చేయడం జరిగింది.

అదేవిధంగా, దుమ్ముగూడెం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టుకు కాస్ట్ చాలా ఎక్కువగా అవుతోంది. కాంతానపల్లిది చూస్తే, లెవలైజ్డ్ టారిఫ్ కేవలం రూ.06.80 పైసలుగా గుర్తించడం జరిగింది. దుమ్ముగూడెం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టుకు అవకాశం ఉన్నప్పటికీ, బ్యారేజ్‌తో సహా, హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ రెండూ మన విద్యుదుత్పాదన సంస్థే రెండూ నిర్మాణం చేసే క్రమంలో సుమారు 3,862కోట్లు దానికి పెట్టుబడి అవసరం ఉంది. లెవలైజ్డ్ టారిఫ్ దాదాపు రూ.10.00లు పడుతోంది. అందువలన దీని విషయంలో కూడా ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇనీషియల్ ఇన్వెస్ట్‌మెంట్ ఎక్కువ అయినప్పటికీ కూడా ఈ దుమ్ముగూడెం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు మీద కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అదేవిధంగా ఈ మధ్య మహారాష్ట్ర గవర్నరుగా అధికారంలోకి రాగానే మన తెలంగాణా రాష్ట్ర బిడ్డ విద్యాసాగరరావు గారు పదవీ స్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా హైదరాబాదు వచ్చినప్పుడు వారితో కూడా చర్చించడం జరిగింది. ఏదైతే చాలాఏళ్లుగా ఇచ్చంపల్లి ప్రాజెక్టు పెండింగులో ఉందో, దాని హైట్‌చాలా ఎక్కువగా ఉందని, బాగా విద్యుత్తు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. కాకపోతే అది మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, తెలంగాణా మూడు రాష్ట్రాల మధ్య ఉంది. ఈ మూడు రాష్ట్రాల ఉమ్మడి ఒప్పందంతో అక్కడ ఒక స్టేషన్ వచ్చే అవకాశం ఉంది. దానిమీద కూడా మనం చర్చ చేసి, ఇతర రాష్ట్రాలతో కూడా సంప్రదిస్తున్నాము. ఏ మాత్రం అవకాశం ఉన్నా తప్పకుండా ఇచ్చంపల్లి పవర్ ప్రాజెక్టును తీసుకురావడానికి ఈ ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచన చేస్తోంది. అయితే, మన మిత్రులు గోదావరి నది మీద ఒక పవర్ ప్లాంట్ ఉందని అన్నారు.

నాకున్న సమాచారం మేరకు గోదావరి నది మీద ఎటువంటి హైడల్ విద్యుత్తు ప్లాంట్లు లేవు. అటువంటివి ఏమన్నా ఉంటే మేము తప్పకుండా రెక్టిఫై చేస్తాము. అయితే, ప్రభుత్వ ఆలోచన ఏమిటంటే, ఎక్కడ అవకాశం ఉన్నా, హైడల్ జనరేషన్ స్టేషన్లను ఎంకరేజ్ చేయాలని అనుకుంటున్నాము. అయితే, బిలో 20మెగావాట్లు సాంప్రదాయ ఇంధన వనరులు, నెడ్‌క్యాప్ ఏదైతే ఉందో, వారి ద్వారా చేస్తున్నాం. 20 మెగావాట్ల కంటే ఎక్కువ ఉంటే, తెలంగాణా స్టేట్ జనరేషన్ కార్పొరేషన్ ద్వారా వాటిని చేపట్టడం జరుగుతుంది.

అదే విధంగా మిత్రులు ప్రస్తుత ప్రశ్నకు సంబంధం లేకపోయినప్పటికీ, ఖమ్మం జిల్లా గ్రానైట్ అంశాన్ని కూడా ప్రస్తావనకు తీసుకువచ్చారు. అందులో పవర్‌కు, మైన్స్‌కు సంబంధించి వాళ్ళు కొంత ఇబ్బందులు పడుతున్నారు. దానికి కూడా మేము ఈ మధ్యన ఒక ఆలోచన చేసి, ఎన్.ఓ.సి.లు జిల్లా కలెక్టర్ల ద్వారా ఉండడం వలన కొంత ఇబ్బంది అవుతోందని మా దృష్టికి ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ తీసుకువచ్చిన క్రమంలో అప్టు 5 హెక్టార్లు తహశీల్దారు లెవెల్లోనే ఎన్ఓసి ఇచ్చే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో రెండు ఇష్యూలు ఉన్నాయి. అందులో ఒకటి రా మెటీరియల్ దొరకడం లేదు, పవర్ సమస్య మరొకటి. రా మెటీరియల్‌కు సంబంధించి గతంలో జిల్లా కలెక్టర్లే అనుమతి ఇవ్వవలసి రావడం వలన అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు కనుక వాటిని తహశీల్దార్లకు మార్చడం వలన ఇవి అందుబాటులోకి వచ్చేవిధంగా తగిన ప్రయత్నం చేస్తున్నాము. అలాగే స్లాబ్ సిస్టమును కూడా మరింత సులభతరం చేసి ఖమ్మం జిల్లా గ్రానైట్ ఇండస్ట్రీని కూడా ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. మైన్స్ కూడా నేనే చూస్తున్నాను కనుక గౌరవ సభ్యుల సమాచారం కోసం చెపుతున్నాను. పవర్ విషయంలో కూడా పంటలు ఎండిపోతున్న పరిస్థితులలో ముందుగా రెండు రోజులు పవర్ హాలిడే ప్రకటించినా, కొద్దిగా రిలీఫ్ దొరికిన వెంటనే ప్రైవేటు రంగంలో మనకు విద్యుత్తు కొనడానికి అవకాశం దొరికిన వెంటనే, అధిక ధరకైనా వాటిని కొని, ఇండస్ట్రియల్ కట్ ఏదైతే ఉందో, దానిని రెండు రోజుల నుంచి ఒక రోజుకు తగ్గించి, ఇండస్ట్రీలను కూడా కాపాడడం కోసం మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

మిత్రులు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ బాగాలేదని అన్నారు. నిజం చెప్పాలంటే, తెలంగాణా రాష్ట్రంలో జెన్‌కో మీద బాగా ఒత్తిడి పెంచి, మా ప్రభాకరు రావు గారు, వారు అన్నట్లుగా ఆయన ఎఫిషియంట్ ఆఫీసరు. వారి మీద చాలా ఒత్తిడి పెంచి, నాలుగు రోజుల క్రితమైతే, భూపాలపల్లి 99శాతం పిఎల్‌ఎఫ్ వచ్చింది. కొత్తగూడెంలో గానీ, పాల్వంచలో కానీ, మేము దాదాపుగా గతంలో కంటే, గత నాలుగు మాసాలలో 8 నుంచి 9 శాతం అధికంగా సాధించాము. సింగరేణితో మాట్లాడి దానికి సప్లయ్ అయ్యే నాణ్యమైన బొగ్గును మన పవర్ ప్లాంట్లకు సప్లయ్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నాము. జెన్‌కోలో ఎఫిషియంట్ మేనేజ్‌మెంట్‌ను మరియు క్లోజ్ మానిటరింగ్ ఏర్పాటు చేసి, గతంలో కంటే, ఎక్కువ పిఎల్‌ఎఫ్‌ను ఈ నాలుగుమాసాలలోనే సాధించేలా తగిన చర్యలు తీసుకున్నామనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

హైడల్ జనరేషన్‌కు సంబంధించి జూరాలలో 2 X 40 మెగావాట్లది రావలసి ఉంది. దానికి కూడా వేగంగా పనులు జరిపిస్తున్నాం. అందులో రెండు స్టేషన్లు మనకు మే, 2015కు ఉపయోగంలోకి వస్తున్నాయి. ఇంకొక నాలుగు 2 X 40 మెగావాట్లు అక్టోబరు, 2015 నాటికి జూరాలలో కూడా హైడల్ జనరేషన్ ప్లాంట్లు తెచ్చుకోబోతున్నాము. పులిచింతలకు సంబంధించిన లాండ్ అక్విజిషన్ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి, ముంపుకు గురవుతున్న ప్రాంతాలు తెలంగాణాలో ఉన్నాయి. వీటికి సంబంధించి మరిన్ని నిధులు ఇవ్వాలని మేము ఆ ప్రభుత్వాన్ని కోరుతున్నాము. 2 X 40 120 మె.వా. పులిచింతలలో హైడల్ జనరేషన్ స్టేషన్ తెప్పించడానికి క్లోజ్‌గా మా ప్రభుత్వం మానిటరింగ్ చేస్తోంది. దానిని తెచ్చుకోబుతున్నామనే విషయం తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇవి కాకుండా ఇంకా ఎక్కడైనా చిన్న చిన్నవి కాలువల మీద రెండు, నాలుగు మెగావాట్లవి ప్రైవేటు హైడల్ జనరేషన్స్ వారు ముందుకు వస్తే, దానిని కూడా ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుతం మనం నార్మల్‌గా ఫాలో అవుతున్న సిస్టం ఏమిటంటే, ఆ స్టేషన్‌ను ప్రభుత్వం గుర్తించినప్పుడేమో, వాటిని ప్రభుత్వం ద్వారానే చేస్తున్నాము. ప్రైవేటు ఎంటర్‌ప్రెన్యూర్స్ ఎవరైనా గుర్తించి ముందుకు వచ్చినప్పుడు ఫస్ట్ కం ఫస్ట్ బేసిస్‌లో మనం డ్యాం సేఫ్టీని మనకు నీళ్ళకు ఇబ్బంది లేకుండా ఉండేలా చూసుకుని వారికి కూడా అవకాశం ఇచ్చేలా చూసుకునే ప్రక్రియ కొనసాగుతోంది. అయితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని అప్లికేషన్లు వచ్చినప్పుడు వాటిని పరిశీలించి, వారికి అవకాశం ఇచ్చారు. కానీ చాలామంది టర్నవుట్ కాలేదు, ప్లాంట్లు పెట్టడానికి ముందుకు రాలేదు. తిరిగి మళ్ళీ వారితో కూడా మాట్లాడతాము. ఇంకా ఎవరైనా ముందుకు వస్తే వారిని కూడా ఎంకరేజ్ చేయడం జరుగుతుంది.

**10.20 ఉ.** గౌరవ సభ్యులు చెప్పినట్లుగా విద్యుత్ గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. On-going విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను త్వరితంగా అభివృద్ధి చేసి, రాష్ట్రంలో ఉండే విద్యుత్ ఉత్పత్తి సమస్యను పరిష్కరించడానికి ఒక ప్రయత్నం చేస్తున్నాం.

దీర్ఘకాలంగా రాష్ట్రంలో పెరిగే విద్యుత్ వినియోగాన్ని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూడా ఒక ప్రణాళికతో ద్విముఖ వ్యూహంతో ముందుకు పోతున్నాం. భూపాలపల్లిలో 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణంలో ఉంది. దానిని అత్యంత వేగవంతంగా పూర్తి చేసి, సెప్టెంబర్, అక్టోబర్ 2015 నాటికి ప్రొడక్షన్‌లోకి తీసుకురావడానికి అన్ని విధాలా మా ప్రభుత్వం కృషి చేస్తుంది.

రెండవది సింగరేణీ కాలరీస్ కు సంబంధించి నిర్మాణంలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు పనులు కొంచెం మందకొడిగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా ఈ ప్లాంటు విషయంలో రెండుసార్లు అధికారులతో రివ్యూ చేయించారు. ఆ ప్లాంటు నిర్మాణం కూడా పూర్తి చేసి వచ్చే అక్టోబర్, నవంబర్ నాటికి వినియోగంలోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాం. అదే విధంగా మరో 270 మెగావాట్లు సిజిఎస్ షేర్ క్రింద కేంద్రం నుండి రావాల్సి ఉంది. అంటే మొత్తం 2015 నవంబర్ నాటికి 2,070 మెగావాట్ల థర్మల్ పవర్ అదనంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఈ 2,070 మెగావాట్ల థర్మల్ పవర్, 240 మెగావాట్లు జూరాల, 120 మెగావాట్లు పులిచింతల, ఇవన్నీ మనం వచ్చే సంవత్సరానికి తెచ్చుకోబోతున్నాము. ఇవేకాకుండా, ఇప్పుడున్న విద్యుత్ కొరతను అధిగమించడానికి 2,000 మెగావాట్ల సరఫరా కొరకు Short term tenderలను పిలవడం జరిగింది. మే 2015 నుండి ఏప్రిల్ 2016 వరకు విద్యుత్ సరఫరా చేసే వారు ఎవరైనా ఉంటే బిడ్‌లో పాల్గొనవలసిందిగా 2000 మె.వా కొరకు షార్ట్ టర్మ్ టెండర్లు పిలవడం జరిగింది. ఆ విషయం ప్రస్తుతం స్క్రూటినీలో ఉంది. ఈ కార్యక్రమాలన్నీ తాత్కాలికంగా రైతులు, పారిశ్రామిక వేత్తల అవసరాలను తీర్చడానికి ఉద్దేశించబడింది. ఇకపోతే దీర్ఘకాలికంగా చూస్తే.. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న 4,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏదైతే ఉందో దానిని త్వరగా పూర్తి చేయవలసిన అవసరాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లి, అక్కడ ప్రధాని నరేంద్రమోదీ గారిని కోరడం జరిగింది. అలాగే కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌గారిని కలిసి NTPC విద్యుత్ ఉత్పాదన ప్లాంటు ఏదైతై స్థాపించవలసి ఉందో దానిని యుద్ధ ప్రాతిపదికన చేయవలసిందిగా కోరడం జరిగింది. NTPC ఛైర్మన్ గారిని కూడా ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో ఒకసారి కలిసారు, మరియు ఇక్కడకు మూడు సార్లు పిలిపించుకుని, ఈ విషయం గురించి మాట్లాడారు. ఈ మధ్యకాలంలో నేను కూడా ఢిల్లీ వెళ్లి కలిసిరావడం జరిగింది. BPL కు కేటాయించిన Coal Blockను కూడా NTPCకే కేటాయించాము. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఉన్న Coal Blockతో విద్యుత్ ఉత్పత్తి మొదలు పెట్టవలసిందిగా BPL కు కేటాయించిన స్థలాన్ని కూడా NTPC కే కేటాయించాము. అయితే ఈ 4,000 మెగావాట్లలో ఒక 2X800 = 1600 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేయడానికి NTPC రామగుండంలో స్థలం కూడా అందుబాటులో ఉంది కాబట్టి అక్కడ ఉత్పత్తి చేయడానికి వారి బోర్డు రిజుల్యూషన్ కూడా పాస్ చేసింది. త్వరలోనే Pollution Clearance కోసం Public Hearing కు మనకు లెటర్ రాస్తామన్నారు. ఈ లెటర్ అందిన వెంటనే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ Public Hearing ను ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా 1600 మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మిగిలిన 3X800 = 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి BPL కు కేటాయించిన స్థలాన్ని NTPC కి ఇవ్వడం జరిగింది. ఈ విధంగా 4,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవసరమైన పనులన్నీ మా ప్రభుత్వం నిరంతరంగా కొనసాగిస్తోంది. అదే విధంగా మరో 6,000 మెగావాట్లు రాష్ట్రప్రభుత్వం తరుపున మన జెన్‌కో ద్వారానే ఉత్పత్తి చేయడానికి కృషి చేస్తోంది. ఈ పనిని ప్రైవేటు వాళ్లకు అప్పగిస్తే వాళ్ల ధరలు విపరీతంగా పెంచేసి, ప్రాజెక్టు విలువను పెంచుతున్నారు. ఆ భారం తిరిగి ప్రజలమీద పడుతోంది. అలా జరగకుండా ప్రజల మీద భారం పడకుండా ఉండడానికి మన రాష్ట్ర ప్రభుత్వం మన జెన్‌కో ద్వారానే ఉత్పత్తి చేసినట్లయితే ప్రజలకు లాభం చేకూరుతుంది. ఈ పని వేగవంతంగా పూర్తి చేయడానికి కేంద్రప్రభుత్వ రంగ నవరత్న సంస్థలలో ఒకటైన BHEL కు ఇవ్వడం జరిగింది. ఈ 6000 మె.వా ప్లాంట్‌ను BHEL కు ఇవ్వడానికి రెండు కారణాలున్నాయి. గత ప్రభుత్వంలో కేటాయించబడిన Coal Blocks సుప్రీంకోర్టు తీర్పుతో రద్దుచేయబడ్డాయి. ఆ Coal Blocks ఆధారంగా కొన్ని రాష్ట్రాలలో కొన్ని ప్రవేటు సంస్థలు BHELకు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. Coal Blocks ఎప్పుడైతే రద్దయ్యాయో ఈ BHEL ఆర్డర్లు కూడా రద్దయ్యాయి. BHELకు గతంలో వచ్చిన ఆర్డర్ల కోసం 4x270 =1080 మెగావాట్ల టర్బైన్లను తయారు చేసుకొని పెట్టుకొంది. ఈ టర్బైన్లు BHEL వద్ద రెడీగా ఉన్నాయి కాబట్టి మనం ఈ పనిని BHEL కు అప్పగిస్తే ఈ 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రెండు సంవత్సరాలలో పూర్తి చేసుకోసుకునే అవకాశం ఉంది కాబట్టి బిహెచ్ఇఎల్‌కు ఇవ్వడం జరిగింది. 4 x 270 =1080 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం మణుగూరులో 1031 ఎకరాల భూమిని కూడా BHEL కు అప్పగించడం జరిగింది. భూమి, టర్బైన్లు రెడీగా ఉన్నాయి. Coal Blocks కూడా మధ్యప్రదేశ్‌లోని సిల్వేరీ, బెల్వార్‌లో ఒక Coal

Block ఉంది. మరియు ఒరిస్సాలోని నౌపారాలో 170 మిలియన్ టన్నుల Coal Block ఉంది. ఈ Coal Blocksని ఉపయోగించుకుంటూ, ఇంకా Coal Blocks తక్కువయితే Imported Coal Blocks ఉపయోగించుకుంటూ, ఈ 6,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన ప్లాంట్లు BHEL ఆధ్వర్యంలో తెచ్చుకోబోతున్నాము. ఈ 1080 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం భూమి, టర్బైన్లు, కోల్ రెడీగా ఉన్నాయి కాబట్టి రాబోయే రెండు సంవత్సరాలలో దీనిని తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మరో 1X800 మెగావాట్లు కొత్తగూడెంలో తీసుకురాబోతున్నాము. అక్కడ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన భూమి, టర్బైన్లు, కోల్ రెడీగా ఉన్నాయి. Public Hearing కూడా పూర్తయ్యింది. అంటే 1080 + 800 = 1880 మెగావాట్లు రాబోయే రెండు సంవత్సరాలలో తీసుకురావడానికి ప్రభుత్వం తరుపున చేయాల్సిన పనులు, స్థలాల కేటాయింపుతో సహా, పూర్తయ్యాయి. ఈ 6,000 మెగావాట్లలో ఈ 1880 మెగావాట్లు పోగా మిగిలిన విద్యుత్ ఉత్పాదనకు రామగుండం, భూపాలపల్లి, మణుగూరులలో స్థలాలను అన్వేషిస్తున్నాము. స్థలం దొరికిన వెంటనే ఆ విద్యుత్ ఉత్పాదనను కూడా ప్రారంభిస్తాము. మరో 2,000 మెగావాట్లు Medium term cum Long term క్రింద 7సంవత్సరాల పాటు విద్యుత్ కొనుగోలు చేయడానికి టెండర్లు పిలిచాము. టెండర్ల చివరితేదీ కూడా ముగిసింది. ప్రభుత్వం ఈ విషయాన్ని కూడా చాలా సీరియస్‌గా తీసుకుంది. ఆదే విధంగా, మరో 500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కూడా టెండర్లు పిలిచాము. నిన్ననే బిడ్స్ కూడా ఓపెన్ చేశారు. రూ. 6.45 పైసల నుండి రూ.9.99 పైసల వరకు దాదాపు 1930 మెగావాట్ల ఉత్పత్తి కోసం ప్రైవేటు ఉత్పత్తి దారులు ముందుకు వచ్చారు. అయితే ఇందులో దాదాపు 1,000 మెగావాట్ల వరకు రూ.6.45 పైసల నుండి రూ.6.99పైసలకు విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ముందుకొచ్చారు. అయితే దీనిని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతమైతే కేవలం 500 మెగావాట్లకు మాత్రమే టెండర్లు పిలిచాము. కానీ ప్రవేటు ఉత్పత్తిదారులు ముందుకొచ్చినట్లయితే దీనిని 2,000 మెగావాట్ల వరకూ కూడా పెంచే ఆలోచనలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. అంటే సోలార్ పవర్‌ని కూడా ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహబూబ్‌నగర్ జిల్లా గద్వేల్ నియోజకవర్గం గట్టులో మరో 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం తెలంగాణా ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ మరియు కేంద్రప్రభుత్వం ఉమ్మడిగా చర్యలు చేపట్టాయి. దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించడం జరిగింది. కేంద్రప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాము. మరో 1,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఛత్తీస్‌ఘడ్‌కు వెళ్లి అక్కడి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. అయితే గౌరవసభ్యులకు ఇక్కడ ఒక అనుమానం రావచ్చు. కరెంటు లైన్లు లేకుండా విద్యుత్ ఎలా కొనుగోలు చేస్తారు? ఎలా తీసుకువస్తారని సభ్యులు ప్రశ్నించవచ్చు. దీనికి సంబంధించి రెండు అవకాశాలను మేము పరిశీలిస్తున్నాము. మొదటిది, పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు వార్ధా నుండి డిచ్‌పల్లికి ఒక లైన్ వేయడానికి ఇప్పటికే టెండర్లు పిలిచారు. 16 నుండి 18 నెలలలోపు దానిని పూర్తి చేస్తామని వారు చెప్పడం జరుగుతోంది. దానిలో భాగంగా నిజామాబాదు జిల్లా డిచ్‌పల్లిలో 72 ఎకరాల స్థలం కావాలని వారు మనల్ని కోరితే ఆ ప్రాజెక్టు వెంటనే పూర్తి కావాలనే ఉద్దేశ్యంతో ఆ స్థలాన్ని కూడా వారికి వెంటనే ఇవ్వడం జరిగింది.

పిజిసిఐఎల్ వేసిన ఆ లైన్‌లో మనం కారిడార్ బుక్ చేసుకోవాలంటే, ఖచ్చితముగా ప్రభుత్వంతో గాని, ప్రైవేటు ఉత్పత్తి దారుడితో మీరు అగ్రిమెంటు ఉన్నటువంటి వాళ్లకు మాత్రమే ఆ పిజిసిఐఎల్‌లో మనం గ్రిడ్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని రూల్ వుంది. Power Grid Corporation of India ఉద్దేశ్యం ఏమిటంటే. ఎవరు బడితే వాళ్లు లైన్ బుక్ చేసుకుంటే వాళ్లతో ఒప్పందం లేకపోతే అది వృథా అవుతుంది. అలా జరుగకూడదు. వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పుడు అది ఉపయోగంలోకి రావాలనే ఉద్దేశ్యంతో ఆల్‌రెడీ అక్కడ అగ్రిమెంటు ఉన్న వాళ్లకు మాత్రమే అక్కడ బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. గతంలో సదరన్ కారిడార్‌లో వచ్చినపుడు గౌరవ ముఖ్యమంత్రిగా అప్పుడు ఎన్.కిరణ్‌కుమార్‌గారు ఉన్నప్పుడు మనకు ఇతర రాష్ట్రాలతో ఒప్పందం లేకపోవడం వల్ల మనం అందులో ఒక్క మెగావాటు కూడా బుక్ చేసుకోలేదు. ఆ రోజు మనం బుక్ చేసుకోకపోవడం వల్ల మొత్తం రెండు వేల వాట్లు తమిళనాడు బుక్ చేసుకుంది. దానివల్ల మొత్తం కరెంటు తమిళనాడుకే వెళ్లిపోయింది. ఆరోజు బుక్‌చేసుకుంటే మనకు ఈరోజు ఇంత ఇబ్బంది ఉండేది కాదు. కాబట్టి ముందు జాగ్రత్తతో, ముందు వ్యూహంతో ఛత్తీస్‌గఢ్‌తో మనం ఒప్పందం చేసుకున్నాం, వార్ధా నుండి డిచ్‌పల్లికి వచ్చేటువంటిది 16 నుంచి 18 నెలల కాలంలో వచ్చే అవకాశం ఉంటుంది గనుక దాని ద్వారా మనం కరెంటు తెచ్చుకునే ఒక అవకాశం ఉంది.

రెండవది, పలాస నుంచి ఒకలైను ఇప్పటికే ఉంది. అయితే, 220 కె.వికి సంబంధించిన లైను అది. దానిలో కొన్ని టవర్లను గతంలో పేల్చేశారు. మరి ఆ టవర్లేమున్నా రిస్టోర్ చేసుకుంటే వెంటనే తెచ్చుకునే అవకాశాన్ని కూడా మనం పరిశీలించడం జరుగుతుంది. మనం దాని

గురించి ఒక Technical Expert Committee వేసి ఆ లైనును పరిశీలించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ఒకవేళ దానిని వెంటనే రెక్టిఫై చేసుకోగలిగితే, కొద్దిపాటి డబ్బుతో తెచ్చుకోగలిగితే వెంటనే ఛత్తీస్‌ఘడ్ నుంచి 1000 మె.వా తెచ్చుకునే అవకాశం ఉంటుంది. అది లేనప్పటికి కూడా మనం వార్ధా నుండి డిచ్‌పల్లిలో బుక్ చేసుకుంటాము. వాస్తవానికి ఇంకో 1000 మె.వా కావాలని ఛత్తీస్‌ఘడ్‌ను కోరుతున్నాము. అయితే వాళ్లకు కూడా ఈ మధ్య కొన్ని కోల్ బ్లాక్స్ రద్దవడం వల్ల కొంత ఇబ్బంది వచ్చింది. అయితే 1000 మె.వా ఇవ్వడానికి మాత్రం ఇప్పటికే ఒప్పందం అయిపోయింది. మరో 1000 మె.వా కూడా మా రాష్ట్ర ప్రభుత్వం మీ దగ్గర కొనడానికి సిద్ధంగా ఉందనే ప్రతిపాదన కూడా ఛత్తీస్‌ఘడ్ దగ్గర పెట్టాము. త్వరలోనే వాళ్లు కూడా ఆ విషయం మీద క్లారిటీ ఇస్తామన్నారు. ఒకవేళ వారు ముందుకు వచ్చినట్లయితే మరో 1000 మె.వా కూడా ఛత్తీస్‌ఘడ్ దగ్గర కొనడము జరుగుతుంది. ఈ రకంగా ప్రభుత్వము 6000 మె.వా తెలంగాణా జనరేషన్ కార్పోరేషన్ ద్వారా, 4000 మె.వా NTPC ద్వారా, 2000 మె.వా long term power purchase ద్వారా, 500 మె.వా సోలార్ పవర్ Private entrepreneurs ద్వారా, 1000 మె.వా ఛత్తీస్‌ఘడ్ ద్వారా, 2000 మెగావాట్లు ఒక సంవత్సరానికి short term power purchase కింద, 1000 మె.వా సోలార్ విద్యుత్ కేంద్ర మరియు తెలంగాణా infrastructure corporation ద్వారా ఉమ్మడిగా సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు ఇది దీర్ఘ కాలిక ప్రక్రియ క్రింద ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కాబట్టి, ప్రభుత్వం దీని యొక్క ప్రాధాన్యతను గుర్తించింది కనుకనే మా ముఖ్యమంత్రి గారు day to day ఈ విద్యుత్ సమస్య రాష్ట్రంలో ఉండకుండా చూడడానికి వచ్చే మూడేళ్లలో తెలంగాణా రాష్ట్రాన్ని ఒక సర్‌ప్లస్ స్టేట్‌గా మార్చడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆ దిశగా ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు కోరిన విధంగా హైడల్ జనరేషన్‌లో కూడా ఉన్న ప్రతి చిన్న అవకాశాన్ని కూడా మేము explore చేస్తాము. కృష్ణా పరివాహక ప్రాంతములో అవకాశాలు దాదాపుగా exhaust అయ్యాయి. కృష్ణా పరివాహక ప్రాంతములో ఉన్నటువంటి దానిమీద గౌరవ సభ్యులు చెప్పిన విధంగా అవసరమైతే ఒక ఇంజనీర్లతో కూడిన Expert Committee ని constitute చేసి మన తెలంగాణా సరిహద్దులో గోదావరి ప్రవహించే మొత్తం మీద కూడా స్టడీ చేసి ఉన్న ప్రతి అవకాశాన్ని పరిశీలించి cost benefit ratio నూ దృష్టిలో పెట్టుకొని కూడా చూసుకోవలసి వస్తుంది. మరీ 10 రూపాయల యూనిట్, 12 రూపాయల యూనిట్ అయినప్పుడు మనము వెళ్లలేము. కాబట్టి cost benefit ratio ను స్టడీ చేసి అవకాశమున్న ప్రతిచోట కూడా జల విద్యుత్ ఉత్పాదనకు తెలంగాణా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఎందుకంటే సోలార్ పవర్‌గాని, హైడల్ పవర్ గాని, థర్మల్ పవర్‌గాని అన్ని అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవాలి. అన్ని అవకాశాలు పరిశీలించే దిశగా మా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, హరీష్‌రావు గారు సహజంగా మంచి వాక్చాతుర్యంతో, అసలు ఈ స్టేట్‌మెంట్ as it is ప్రజలు చూసేస్తే చాలా సంతోషంగా, సుఖ సంతోషాలతో ఉంటారు, అలానే ఉండాలి. భవిష్యత్ ప్రణాళిక బ్రహ్మాండంగా చెప్పారు. అది FRBM చట్టం క్రింద వస్తుందా దానిలో డిటైల్‌గా వెళితే వారికి ఏ రకంగా డబ్బు వస్తుంది? రూ.1.20లక్షల కోట్లు ఎక్కడినుంచి తెస్తారు. ఈ మూడు సంవత్సరాలు కామ్‌గా ఉండండి, ఇలానే ఇబ్బందులుంటాయనేది ఆల్‌రెడీ చెప్పకనే చెప్పారు. ఎన్నికల ముందు ఒకటి చెప్పారు. ఇప్పుడు మరొకటి చెబుతున్నారు.సరే. నేను దానిలోకి పోవడం లేదు. మేము కూడా సహకరిస్తాము. మన అందరికి మంచి జరగాలి. మీరనుకున్న ఈ సుదీర్ఘ ప్రణాళిక అంతా బాగా జరిగి, అన్ని రకాలుగా ఏదైనా విచిత్రమైన పరిస్థితి మనకు పైనుంచి ఆశీర్వాదాలు కలిగి అన్ని బాగుండాలని కోరుకుంటున్నాను. హరీష్‌రావు గారి వాక్చాతుర్యానికి ధన్యవాదములు.

కానీ నేను అడిగిన ప్రశ్నలో ఇప్పటి కొరతకు కారణం సూపర్‌వైజింగ్ ఫాల్ట్. ఇక్కడి కెటిపిఎస్ ఐదో దశలో కరెంట్ ఉత్పాదన ఆగిపోయింది. ఇక్కడ బాయిలర్ పేలిపోయింది. జూరాల ప్రాజెక్టులో వాల్ బ్రేక్‌డౌన్ అయిపోయింది. దీనికి ఎవరు కారణం? ఇంజనీర్లు కారణమా? అడ్మినిస్ట్రేషన్ కారణమా? దానిలో లోపాలేమిటనేది ఒకటి. సంబంధిత వ్యక్తుల మీద కఠిన చర్యలు తీసుకోండి. మానిటరింగ్ చేయండి. ఉన్న present system లో పవర్ పోకుండా విద్యుత్‌ను సేవ్‌చేసుకునే కార్యక్రమం ఏముందని అడిగిన పాయింట్‌కు రిప్లై రాలేదు. రెండవది, coal basis. ఇది పెద్ద రాకెట్ జరుగుతుంది. తేమ ఎక్కువగా ఉన్న బొగ్గును, ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న బొగ్గును అంటే కాలరిస్టిక్ వాల్యూస్, ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటేనే మంట ఎక్కువగా వస్తుంది. కోల్‌వాషరీస్. గత 15 సంవత్సరాలనుండి అదే ఏజెన్సీ. అధికారుల ప్రమేయంతో విదేశీ బొగ్గు పైన పెద్ద రాకెట్ జరుగుతుంది. దాని మీద దృష్టిపెట్టండి, విజిలెన్స్ పెట్టండి. లేకపోతే మన ప్లాంట్లకు సరఫరా అయ్యే బొగ్గులో కూడా నాణ్యత లోపించి

ప్లాంట్లు బ్రేక్‌డౌన్‌లవుతాయనేది నా ఉద్దేశ్యం. దీనికి రెండు పాయింట్లు మీద రిప్లై ఇవ్వాలి. దీర్ఘకాలిక ప్రణాళిక చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో అందరం కలిసి కొట్లాడుదాము. దీనికోసం అందరూ రావాల్సిందే. ఈ కరెంట్ కష్టాలు పోవాలని మేమూ కోరుకుంటున్నాము. అధికారంలో మీరున్నారు, మీకు బాధ్యత వుంది. తెలుగు దేశం, కాంగ్రెస్ కారణం అంటే ఇప్పటికే 5 నెలలు గడిచిపోయాయి, ఇబ్బందులున్నాయి. ఈ రకంగా మనందరం కలిసి దీని ways and means ఏరకమైన ఆప్షన్స్ ఉన్నాయి. ఆలోచించి ముందుకు పోదాము. అందరిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. అఖిలపక్షాన్ని పిలవండి. మీరు సుదీర్ఘ స్టేట్‌మెంటు ఇచ్చారు. బ్రహ్మాండంగా ఉంది. కానీ అది ఫలవంతం కావాలని నేను కోరుకుంటూనే దానికి సాధ్యాసాధ్యాలు కూడా పరిశీలించండి. ఇది అసాధ్యమైనటువంటి ప్రణాళిక అని Expertsకు కూడా తెలుసు. అయినప్పటికి, ఇది సాధ్యం కావాలని కోరుకుంటున్నాను. ఈ రెండు పాయింట్లకు దయచేసి సమాధానం ఇవ్వండి. మానిటరింగ్ లోపం, ఎక్స్‌పర్ట్స్ లోపం, ఇంజనీరు లేకపోవటం లోపం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి, ప్రొడక్షన్ ఇబ్బంది అవుతుందనేది నా పాయింటు. బొగ్గు నాణ్యత లోపించడం వల్ల అక్రమార్కులు కొంతమంది రాజకీయనాయకులతో కుమ్మక్కై జేబులు నింపుకుంటున్నారు. ఆ కుంభకోణం మీద కూడా ఎంక్వైరి వేయండని ఈ సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మేమంతా విద్యుత్తు మీద షార్ట్ డిస్కషన్ అవసరం లేదనుకుంటున్నాం. చట్ట ప్రకారం మనకు కొన్ని ప్రొవిజన్స్ ఉన్నాయి. ప్రత్యేకంగా విద్యుత్తుకు సంబంధించిన దానిలో బేసిక్‌గా ఇష్యూలన్నీ పరిష్కరించబడి మనం self-sufficient అయ్యేంతవరకు NTPC ద్వారా అదనంగా విద్యుత్తును ఇప్పించేందుగు కచ్చితంగా అవకాశాలుంటాయి కాబట్టి దానిపై ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అది ఒకటి. రెండవది, సింగరేణి కాలరీస్ బొగ్గు తెలంగాణ ప్రాంతంలో ఉన్న థర్మల్ పవర్ జనరేషన్ యూనిట్స్‌కు అవసరమైన బొగ్గు నాణ్యమైనది మనకు వచ్చే విధంగా మన అవసరాలు తీరిన తరువాత మాత్రమే ఇతర రాష్ట్రాలకు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్చించి వారి ద్వారా అనుమతి తీసుకుంటే బాగుంటుంది. మరొకటి, ఛత్తీస్‌ఘడ్‌లో 1000 మె.వా విద్యుత్తును కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. ఇప్పుడు మంత్రి గారు మాట్లాడుతూ, మరో 1000 మె.వా విద్యుత్తును వాళ్ల దగ్గర కొనే అవకాశం ఉందన్నారు. డిచ్‌పల్లి నుండి లైన్లు వచ్చే అవకాశం ఉందని అంటూ దానిని దాదాపు ఒకటిన్నర, రెండు సంవత్సరాలు పడుతుందని మంత్రి గారు చెప్పారు. తాత్కాలికంగానైనా ఎన్టీపిసీ దగ్గర సర్దుబాటు చేసుకొని పంటలను కాపాడుకోవడానికి తగిన ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇన్-ఛార్జ్ విద్యుత్తు శాఖ మంత్రి గారు చాలా detailedగా రాబోయే కాలంలో దాదాపు 12,000 మె.వా విద్యుత్తును ఎలా తీసుకువస్తారో, దానికి రూపొందించిన ప్రణాళికల గురించి చాలా విపులంగా చెప్పారు. దీనికి సంబంధించి రెండు, మూడు ప్రశ్నలను అడగదలచుకున్నానని మనవి చేస్తున్నాను.

విభజన చట్టంలో 4000 మె.వా విద్యుత్తును కరీంగనగర్ ఎన్టీపిసీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని శ్రీమతి సోనియాగాంధీ గారు కూడా చెప్పడం జరిగింది. తెలంగాణలో విద్యుత్తు కొరత ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని 5X800: 4000 మె.వా విద్యుత్తును కేటాయిస్తున్నామని చెప్పారు. అది చెప్పి దాదాపు ఐదారు మాసాలు పూర్తయిపోతుంది. NTPC ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయలేకపోతుంది. తెలంగాణ రైతాంగమంతా విద్యుత్తు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 20 నుండి 25 లక్షల పంపు సెట్లు ఉన్నాయి. సీమాంధ్రలో మనకన్నా ఎక్కువ జిల్లాలున్నా అక్కడ దాదాపు 13 లక్షల పంపు సెట్లు మాత్రమే ఉన్నాయి.

**10.40 ఉ.** నేను ఏమంటున్నానంటే – ఈ యన్‌టిపిసికి సంబంధించి ఇతర పార్టీల నాయకులు, మా హైకమాండ్ నాయకులు, యల్‌ఓపిల ద్వారా ముఖ్యమంత్రి గారు కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి, ఒక మీటింగు ఏర్పాటు చేసి, ప్రధాన మంత్రితో మొదలు పెడితే పవర్ మినిస్టర్ వరకు, పార్లమెంటులో మన ఎంపీల ద్వారా అన్ని పార్టీల ఎంపీలకు ఒక ఎజెండా ఇచ్చి ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తే మనం బయట పడతాం. కేంద్రం ఒప్పుకుంది కాబట్టి ఆ విషయాన్ని expedite చేస్తే మంచిది. మీరు ప్రయత్నం చేస్తున్నారు, కానీ ఇంకా స్పీడప్ చేయండి. మాపార్టీ సహకారం కూడా ఉంటుంది. ఏపిరీఆర్గనైజేషన్ బిల్లును మేమే తీసుకొచ్చాం. భూపాలపల్లి నుంచి 1x 600 మెగావాట్లు మార్చిలో రావలసి ఉంది, ఇప్పుడేమో సెప్టెంబర్, అక్టోబర్ అంటున్నారు. ఎందుకు డిలే అవుతోంది? అలాగే భూపాలపల్లిలో 1x800MW విషయాన్ని మీరు డిస్‌కషన్‌లో పెట్టలేదు. కొత్తగూడెంలో 1x800MW గురించి చెప్పారు. మీకు తెలుసు, కొత్తగూడెంలోని 1x500 MWకి సంబంధించి సింగరేణిలో బొగ్గు లేదంటే, ఆనాడు మేము

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి తీసుకొని మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి తెప్పించాం, దానికి ఫౌండేషన్ కూడా నేనే వేశాను. దాన్ని కూడా స్పీడప్ చేయండి. ఇవన్నీ గాకుండా నేను అడుగుతున్నది ఒకటేమంటే, మంత్రి హరీష్‌రావు గారు ఇన్ని ప్రాజెక్టుల గురించి చెప్పారు కానీ ఈ సంవత్సరం జెన్కోకి ఇచ్చింది కేవలం రూ.1000కోట్లు మాత్రమే. ఒక్కొక్క మెగావాట్‌కి రూ.5వేల కోట్లను కున్నా, 6వేల మెగావాట్ల ఉత్పత్తికి రూ.30వేల కోట్ల నుంచి రూ.35వేల కోట్లవుతుంది. దీంట్లో 20శాతం ఈక్విటీ పెట్టినా కనీసం రూ.6వేల కోట్లు పెట్టాలి. కానీ మీరు రూ.1000కోట్లే పెట్టారు. మీరు చెబుతున్న దానికి, ప్రాక్టికల్‌గా చేస్తున్న దానికి చాలా తేడా ఉంటోంది. దీనికి సంబంధించి క్లారిటీ ఇవ్వండి. ఎక్కడైనా సర్దుబాటు చేసి జెన్కోకి ఎక్కువ డబ్బులు కేటాయిస్తే అది స్పీడప్ అవుతుంది.

బిహెచ్‌ఇయల్‌కు సంబంధించి 6X270MW అన్నారు. 800 MW అన్నది new technology. 800MW కాకుండా ఏదో వాళ్ల దగ్గర రెడీగా ఉంది కాబట్టి బిహెచ్‌ఇయల్ నుంచి తీసుకుంటే ఎలా? ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. బిహెచ్‌ఇయల్‌కి వేరే రాష్ట్రాల ప్రైవేటు కంపెనీల నుంచి ఆర్డర్స్ వచ్చాయి, అయితే వాళ్ల బొగ్గు గనుల లైసెన్స్ రద్దయింది కాబట్టి ఆ లీజు ద్వారా మనకి పవర్ రెడీమేడ్‌గా దొరుకుతుందని అంటున్నారు. ఒక్కొక్క టర్బైన్ కెపాసిటీ 270మెగావాట్లు. ఇప్పటివరకు మనం 800మెగావాట్లకి వెళ్లాం. కృష్ణపట్నంలో 2x800MW ప్లాంటుని నేను, సోనియాగాంధీగారు, వైయస్ గారు ప్రారంభించాం. భూపాల్‌పల్లిలో 800మెగావాట్లు, కొత్తగూడెంలో 800మెగావాట్ల ప్లాంట్స్‌ను చేశాం. 270మెగావాట్లు తీసుకుని మళ్లీ ఎందుకు పాత టెక్నాలజీకి పోతున్నారు? ఒకసంవత్సరం లేట్ అయినా ఫర్వాలేదు, 800మెగావాట్ల కెపాసిటీకి పోతే తక్కువ ఖర్చుతో ఎక్కువ పవర్ జనరేషన్ జరుగుతుంది. దాన్ని మీరు పర్స్యూ చేయాలని కోరుతున్నాను. నేను ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రభాకర్ రావు కూడా పదవిలో ఉన్నారు. I know his capacity, ఆయన బాగా చేస్తారు, he is an honest officer, తెలంగాణాకి dedicate అయిన ఆఫీసర్. ఆయన ద్వారా చేయండి, 800మెగావాట్లకి వెళ్లాలని కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ప్రభాకర్ రావు గారి లాంటి ఆఫీసర్ మనకు ఉండడం చాలా సంతోషదాయకమైన విషయం . మిత్రులు సుధాకర్ రెడ్డి గారు చాలా మంచి ప్రశ్న వేశారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యగా ఉన్న విద్యుత్‌పై ఈ ప్రశ్న వేయడం చాలా మంచిది. అదే విధంగా గౌరవ మంత్రివర్యులు కూడా చాలా వివరంగా, సభ్యులు మళ్లీ సప్లిమెంటరీ క్వశ్చన్స్ వేయకుండా, సమాధానం ఇచ్చారు. ఛత్తీస్‌ఘడ్ నుంచి పవర్‌ని తీసుకునే విషయంలో సందేహాలున్నాయంటే వాటిని కూడా మంత్రి గారు నివృత్తి చేశారు. అయితే గౌరవ మంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను. సోలార్ ఎనర్జీపై ఇంట్రెస్ట్ తీసుకోవాలి. రెండు వేల మెగావాట్లను ప్రైవేటుపరంగా ఉత్పత్తి చేస్తామన్నారు. ఇంకా దాన్ని మూడు వేలు, నాలుగువేల మెగావాట్లకి పెంచినా ఫర్వాలేదు. ఎక్కువ పెట్టుబడి అవసరం లేకుండా సూర్యరశ్మి ద్వారా ఇది వస్తుంది. రైతులు వాడే మోటార్లకి ఈసోలార్ ఎనర్జీని అనుసంధానం చేస్తే 12గంటల పాటు విద్యుత్‌ను వాడుకోవచ్చు. గౌరవ వ్యవసాయ శాఖామంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిగారు దీన్ని ఇంప్లిమెంటు చేశారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Sri Syed Aminul Hasan Jafri): حیدرآباد میں severe power crisis ہے اور چار گھنٹے power cuts، اور summer میں اس سے زیادہ ہوتا ہے تو حیدرآباد کے لئے اب جو present demand ہے، وہ 1500-2000 میگاواٹ کا ہے۔ یہاں حیدرآباد جو جی ایچ ایم سی علاقہ میں سپلائی ہے، وہ 33 ملین یونٹس کی ہے۔ تو یہاں پر آپ کف آئی ٹی آر آرہا ہے، Pharma City, Science City, Sports City, Film City کئی آپ کے پراجیکٹس آپ جولانا چاہتے ہیں حیدرآباد کو، اور جو یہ گریٹر حیدرآباد مونسپل کارپوریشن سے ہٹ کے آپ کا جو ایچ ایم ڈی اے ایریا ہے، اس کے اندر بھی آئندہ دس پندرہ سال میں تین کروڑ سے زیادہ ہونے والا ہے، جس کے لئے چیف منسٹر صاحب ایک نیا ماسٹر پلان بنانے کیلئے کوشش کر رہے ہیں، تو حیدرآباد کے لئے Dedicated Power Plant پچیس تیس سال سے demand رہا ہے اور یہ شنکر پلی میں ایک پراجیکٹ لانے کے لئے 1,000 میگاواٹ کے لئے جو کوشش ہوئی تھی، اس میں یہ تھا کہ gas based power plant جولانا چاہ رہے ہیں، تو آپ یہ کرسکتے ہیں کہ اس کے fuel تبدیل کرسکتے ہیں، اس کو آپ تھرمل بناسکتے ہیں، تھرمل power plant کرتے ہوئے اس کو NTPC کے ذریعہ حیدرآباد کے لئے بھی 4,000 میگاواٹ کا Dedicated Power Plant فوری ضرورت ہے۔ دوسری چیز یہ ہے کہ آپ کو transmission line ہونا پڑے گا، اس کے ساتھ ساتھ یہ ہے کہ آپ کو حیدرآباد کے لئے presently 220 KV Sub Station کے لئے apply کررہے ہیں تو آپ upgrade کرکے 400 یا 440 یا 800 KV کے بھی Sub Station لگانے کی ضرورت ہے، وہ جو کیوں ہورہا ہے، آپ کے جو وہ capacity 220 کے Sub Station کو incoming supply frequently fail ہورہی ہے۔ تو آپ کو infrastructure upgrade کرنا ہے، transmission کے لئے تو آپ کررہے ہیں۔ Within the GHMC area, آپ فنڈنگ سے تو کررہے ہیں، وہ جو Sub Station کا 440 KV اور 800 KV provision نہیں ہے تو میں یہ چاہوں گا کہ حیدرآباد کے لئے جو Dedicated Power Plant کی ضرورت ہے، اس کے لئے حکومت کیا کررہی ہے؟ شکریہ۔

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ యం. రంగారెడ్డి తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

శ్రీ టి. హరీష్‌రావుః సార్, ఆల్‌రెడీ మాకు అక్కడి నుంచి క్వశ్చన్ వచ్చింది. మనకి 53.89 శాతం కరెంటు రావడం లేదనిఅన్నారు. దాని మీద గౌరవ ఛైర్మన్ అనుమతిస్తే ఒకరోజు చర్చ పెడదాం .

శ్రీ డి. శ్రీనివాస్ః కావాలంటే దాన్ని మీరు షార్ట్ డిస్కషన్ క్రింద కన్వర్ట్ చేయండి. క్వశ్చన్ అవర్‌ని 12గంటలు, లేదంటే 12.30గంటల నుంచి పెట్టుకుందాం . ముఖ్యమైన అంశం కాబట్టి దీనిపై అందరికీ ఇంట్రెస్ట్ ఉంది. This is a vital subject, ఇక్కడ ఆఫీసర్స్ కూడా ఉన్నారు. మంత్రిగారు well equipped గా ఉన్నారు, మొత్తం సమాచారమంతా చెబుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః సభ్యులు ప్రశ్న అడిగేటప్పుడు విషయానికే పరిమితమై మాట్లాడితే మంచిది. అందరూ స్పీచ్‌లు ఇస్తున్నారు. Supplementariesకి confine అయి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్ః స్పీచ్‌లు ఇవ్వడం మేము కొత్తగా నేర్చుకుంటున్నాం, ముందు మాకసలు తెలియదు. యువకులు, ఉత్సాహవంతులు, యాక్టివ్‌గా ఉన్న మంత్రిగారు ఎలక్ట్రిసిటీ గురించి మొత్తం చరిత్రంతా చెప్పారు. స్పీచ్‌లు ఎవరిస్తున్నారు? అయినా నేను తప్పు పట్టడం లేదు. He has given vital information. We are prepared to convert this issue into Short Discussion.

శ్రీ యం. రంగారెడ్డిః అధ్యక్షా, మంత్రి హరీష్‌రావు గారు అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే వ్యక్తి . ఆయన్ని అందరూ మెచ్చుకుంటున్నారు, శ్రీనివాస్ గారు కూడా మెచ్చుకుంటున్నారు. అయితే ఒక సింపుల్ క్వశ్చన్. 2200మెగావాట్లకి ఏడు గంటలు రైతులకు కరెంటు వస్తోంది. ఇప్పుడు మన దగ్గర ఏడెనిమిది వేల మెగావాట్లున్న మాట వాస్తవం. మరి ఇది ఎందుకు ఇవ్వలేకపోయారు, 400మంది రైతులు ఎందుకు చనిపోయారు? వచ్చే సంవత్సరమైనా ముందస్తు ప్లాన్ చేసి ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నారా? ఇది చెబితే చాలు.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు అడిగింది చెప్పాలంటే తప్పకుండా నాకు 45నిముషాల సమయం కావాలి. మీరు అనుమతిస్తే చెబుతాను. దాని ఫెయిల్యూర్‌కి ఎవరు కారకులు, గత ప్రభుత్వాలు ఎంతవరకు కారణం, ఎవరి పాపాల వల్ల ఇవి జరిగాయి, ఎందుకు ఇబ్బంది వచ్చిందో చెప్పాలంటే 45నిముషాల సమయం ఇవ్వండి, డీటెయిల్‌గా చెబుతా.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. రంగారెడ్డి గారు అడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పడానికి చాలా సమయం పడుతుందన్నారు. ఓ.కె., అయితే మంత్రి గారు ఎవరి పాపాల వల్ల .... అని అనవసర విషయాలు మాట్లాడారు. ఆ ఇష్యూ వచ్చినపుడు మేము కూడా మాట్లాడుతాం . ప్రవోక్ చేసే మాటలు మాట్లాడకండి మై డియర్ మంత్రిగారూ.

శ్రీ టి. హరీష్‌రావుః సార్, సుధాకర్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకి సమాధానం మాత్రమే చెప్పాను, నేను రాజకీయాలకు పోలేదు. ఎవరు ప్రవోక్ చేశారు సార్? 400మంది రైతులు ఎందుకు చచ్చిపోయారు, ఇంత కరెంటు ఉండీ ఎందుకు ఇవ్వలేకపోయారని రెచ్చగొడుతూ మాట్లాడింది రంగారెడ్డి గారు. కరెంటు రాకపోవడానికి కారణాలేమిటో చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను, 45నిముషాల సమయం కావాలన్నాను. నేను ప్రవోక్ చేయలేదు. పెద్దలు సుధాకర్ రెడ్డి గారు ఎన్ని ప్రశ్నలు అడిగినా రాజకీయాల జోలికి పోకుండా ఓపిగ్గా సమాధానాలు చెప్పడానికి మాత్రమే పరిమితమై మాట్లాడాను. కానీ ఈరోజు డీవియేట్ చేసింది రంగారెడ్డి గారు. దీనికి ముందు గౌరవ సభ్యులు శ్రీ షబ్బీర్ అలీ గారు, శ్రీ డి. శ్రీనివాస్ గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నేను లేచి నిలబడ్డాను. నేను సబ్జెక్టుకే పరిమితమై మాట్లాడాను. కాని వాళ్లే డీవియేట్ చేశారు. అసలు చంపిందెవరో, దానికి కారకులు ఎవరో చెప్పాలంటే 45 నిముషాల సమయం పడుతుంది, మీరు ఎలా చేస్తే చెబుతానని అన్నాను . నేను ప్రవోక్ చేయలేదు, గౌరవ ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

సార్, I am on my legs. నా సమాధానం పూర్తయిన తర్వాత మీరు వారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః (కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి) మంత్రిగారి సమాధానం పూర్తయిన తర్వాత మీకేమైనా డౌట్స్ ఉంటే అడగండి, దయచేసి కూర్చోండి.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, పెద్దలు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, బొగ్గు నాణ్యత విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి, దాని మీద దృష్టి సారించాలి, దాని వల్ల ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ తగ్గిపోతుంది, ఇటువంటి బొగ్గు వల్ల ఇబ్బంది కలుగుతోందని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే ..

(అంతరాయం)

పెద్దలు, అనుభవజ్ఞులు, అన్ని తెలిసిన వాళ్లయిన శ్రీ డి. శ్రీనివాస్ గారు ఈ రకంగా మాట్లాడడం బాధాకరం. సార్, మీరు సహకరించాలి. మీరు చాలా సీనియర్, మీరు గతంలో మంత్రిగా కూడా పని చేశారు. దయచేసి నన్ను సమాధానం చెప్పనీయాలి. ఇది మంచి

పద్ధతి కాదు. సుధాకర్ రెడ్డి గారూ, మీ ప్రశ్నకి నేను సమాధానం చెప్పాలా వద్దా? మీ నాయకుడు ఇలా అడ్డుపడితే ఎలా? మీ నాయకుణ్ణి కూర్చోమని చెప్పండి, నేను సమాధానం చెబుతాను. షబ్బీర్ అలీగారూ, మీరు అడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పాలా వద్దా?

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, మొదలు చాలా బ్రహ్మాండంగా జరిగింది. ప్రతిపక్ష సభ్యులు నిర్మాణాత్మకమైన ప్రశ్నలు అడిగితే మేము సంతోషంగా సమాధానాలు చెబుతామని మంత్రిగారు అన్నారు. మేము నిర్మాణాత్మకమైన ప్రశ్నలే అడుగుతాం. అయితే అందులో కొన్ని మీకు అనుకూలంగా, మరికొన్ని ప్రతికూలంగా ఉండవచ్చు. రంగారెడ్డి గారు అడిగిన దాంట్లో ఎలాంటి దురుద్దేశ్యం లేదు. ఆయన ప్రవోకేషన్ ఏమీ లేదు. ఇంత మంది చనిపోయారు కదా, దేని వల్ల జరిగింది, భవిష్యత్తులో ఇది జరగకుండా మీరేమైనా precautionary measures తీసుకుంటారా అని అడిగారు. దీంట్లో ప్రవోకేషన్ ఏముంది? ఆయన ఎవ్వరినీ blame చేయలేదు. ప్రభుత్వం తరుపున అవసరమైన provocation రాకుండా చూడండి.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, రంగారెడ్డి గారి మాటల్లో ప్రవోకేషన్ ఉందో లేదో చివర్లో చెబుతాను. ముందు సబ్జెక్టు మీద మాట్లాడుతాను. సుధాకర్ రెడ్డిగారు చాలా సంయమనంతో మాట్లాడారు, దానికి ముందు సమాధానం చెప్పాలి. పెద్దలు సుధాకర్ రెడ్డి గారు, షబ్బీర్ అలీ గారు, ప్రధాన ప్రతిపక్షనాయకు శ్రీ శ్రీనివాస్ గారూ, వెంకటేశ్వర్లు గారు వీరందరూ ఒకే అంశం మీద మాట్లాడారు, దానికి సమాధానం చెబుతాను. కానీ సబ్జెక్టును డీవియేట్ చేసి, రాజకీయం చేసి మాట్లాడితే, తప్పని పరిస్థితుల్లో ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా, మా పార్టీ తరుపున నేను అదే రీతిలో సమాధానం చెప్పవలసి ఉంటుంది. గౌరవ ప్రతిపక్షనాయకులు అర్థం చేసుకోవాలి. మీరు మాట్లాడుతున్నపుడు నేను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. I was just listening. మీరు చాలా valid questions raise చేశారు. నేను రాసుకున్నాను, వాటికి సమాధానం చెప్పడానికి I was prepared.

గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ – బొగ్గులో నాణ్యత లోపించడం వల్ల turbines fail అవుతున్నాయి, పియల్ యఫ్ పడిపోతోంది, imported coal విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని వారు చెప్పడం జరిగింది. వాస్తవంగా చెప్పాలంటే మన తెలంగాణా రాష్ట్రం ఇప్పటి వరకు imported coal వాడడం లేదు. మొత్తం సింగరేణి బొగ్గు మాత్రమే వాడుతున్నాం. Imported coal లో జరుగుతున్నది మా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. బొగ్గును ట్రెయిన్ వ్యాగన్స్, లారీలలో రవాణా చేసేటపుడు అందులో వేరేవి కలుపుతున్నారు. దాని వల్ల ఇబ్బంది కలుగుతోంది. గత కొంత కాలంగా ఇది జరుగుతోంది. ప్రభుత్వపరంగా దీని మీద విజిలెన్స్ పెట్టాం. స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసి నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. సింగరేణి ద్వారా మనకున్న లింకేజీ 10.86మెట్రిక్ టన్నులు. సింగరేణి మనకు సప్లై చేసింది 13.94 మెట్రిక్ టన్నులు. ఇంకా ఎక్కువ తీసుకుంటున్నాం. సింగరేణి సంస్థ – తెలంగాణ రాష్ట్రం మరియు కేంద్ర ప్రభుత్వం మధ్య ఉన్న సంస్థ. మన రాష్ట్ర అవసరాలు తీరిన తర్వాత, ఈ బొగ్గులో నాణ్యమైన బొగ్గును మన విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసిన తర్వాత మిగతా బొగ్గును అవసరమైన వారికి కేంద్ర ప్రభుత్వం ఎలాట్‌మెంటు చేస్తుంది. ఆ రకంగా పంపుతున్నాం, అయితే పంపే బొగ్గులో నాణ్యమైనది పంపే విధంగా, రాష్ట్ర అవసరాలకు ప్రయారిటీ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. స్పెసిఫిక్ ఇన్సిడెంట్ గురించి వారు చెప్పారు. నాకు రాసి పంపితే సంబంధిత సంస్థలకు దాన్ని పంపిస్తాను. రామగుండం ప్రాజెక్టు యన్‌టిపిసి కి సంబంధించింది. ఆ అంశంతో మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. మీరు రాసి పంపిస్తే దాన్ని యన్‌టిపిసికి, కేంద్ర ప్రభుత్వానికి forward చేస్తాం .

**11.00 ఉ.** అధ్యక్షా, పెద్దలు డి.శ్రీనివాస్ గారు, సింగరేణి గురించి అడిగారు చెప్పాను. అలాగే ఛత్తీస్‌ఘడ్‌కు సంబందించిన విద్యుత్‌ను అక్కడున్నటువంటి ఎన్.టి.పి.సి.కి ఇచ్చి ఇక్కడ ఉన్నటువంటి ఎన్.టి.పి.సి. ద్వారా మనం పొందవచ్చు కదా అని అడిగారు. అది టెక్నికల్‌గా సాధ్యం కాదు. దీని మీద ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్టడీ చేసింది. ఎందుకంటే, వాస్తవానికి విద్యుత్ కొరత ఎక్కువగా సౌత్ ఇండియాలోనే ఉంది. నార్త్ ఇండియాలో సర్‌ప్లస్ ఉంది. తమిళనాడులో, ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణాలో కొరత ఉంది మరియు కర్ణాటకలో కూడా కొంత కొరత ఉంది. మొత్తంగా సౌత్ ఇండియాలోనే ఎక్కువగా విద్యుత్ కొరత ఉంది. ఇప్పుడు ఎన్.టి.పి.సి. ఉత్పత్తి చేసిన విద్యుత్ సౌత్ ఇండియా రాష్ట్రాలకే సరఫరా అవుతుంది. నార్త్ ఇండియాకు పోయేదుంటే ఆ నార్త్ ఇండియాది అక్కడ మీట్ అయి, దీనిని పూర్తిగా మనం వినియోగించుకొనే అవకాశం ఉండేది. టెక్నికల్‌గా అది సాధ్యం కావడం లేదు. ఆ లైన్ లింకేజి అనేది లేదు గనుకనే ఈ ఇబ్బంది ఉన్నది. అది ఉండి ఉంటే మొదటి ప్రాధాన్యతగా దానిని తప్పకుండా తీసుకునే వాళ్లం.

గౌరవనీయులు షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, ఐదు మాసాలు అయింది ఎన్.టి.పి.సి. గురించి మీరు ఏమి చేశారు, లేటయిందని అంటున్నారు. వాస్తవానికి ఈ ప్రభుత్వం దానిని టాప్ ప్రయారిటీ క్రింద టేకప్ చేసింది. మామూలుగా అయితే ఆరు

మాసాల వరకు ఏమి జరగదు. కానీ ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లినప్పుడు నేను ముఖ్యమంత్రి గారిని అని భావించుకోకుండా ఎన్.టి.పి.సి. ఛైర్మన్ గారితో నాలుగు సార్లు సమావేశమయ్యారు. గౌరవ ప్రధానమంత్రిగారితో, గౌరవ విద్యుత్‌శాఖ మంత్రి గారైన పీయూష్‌గోయల్‌తో మాట్లాడారు. వాస్తవానికి మనం ఎన్.టి.పి.సి.కి కోల్ లింకేజి ఇవ్వవలసిన అవసరం లేదు. అది యాక్టులో మొత్తం కేంద్ర ప్రభుత్వమే చేయాలి. కానీ, మనకు తొందరగా కావాలి గనుక BPLకు ఉన్నటువంటి కోల్ లింకేజిని out of the way మనం NTPCకి ఇచ్చాం. కేంద్ర ప్రభుత్వ సంస్థ కదా, తొందరగా ప్రొడక్షన్ రావాలని చెప్పి, స్థలాన్ని ఇచ్చాం. అయితే NTPC. ఇప్పటికే 2x800= 1600MWలకు వారికి ఉన్నదానిలో చేయడానికి బోర్డు అప్రూవల్ చేసింది. పబ్లిక్ హియరింగ్ చేసి వెంటనే నెల, రెండు నెలల్లో మీకు ఇస్తామని, ఇది రాష్ట్రప్రభుత్వ సబ్జెక్ట్ కదా మీరు తొందరగా పంపండని, వెంటనే ప్లాంట్ మొదలు పెట్టండని వారితో సంప్రదించడం జరిగింది. అవసరమైన స్థలం, నీరు, పబ్లిక్ హియరింగ్ చేస్తామని minute to minute, day to day basis లో ఎన్.టి.పి.సి.తో co-ordinate చేసుకోవడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రతిపక్ష పార్టీలుగా మేము కూడా సహరిస్తామని, మా వాళ్లు కూడా కేంద్రంలో ఉన్నారని అన్నారు. అవసరమైనప్పుడు తప్పకుండా మీ సహకారం తీసుకుంటాం. అందరి సహకారంతోనే ప్రభుత్వం ముందుకుపోవాలనుకుంటుంది. మాకు ఎటువంటి బేషజాలు లేవు. ఇకపోతే భూపాలపల్లికి సంబంధించి అది ఎప్పుడో రావాలి, లేటయిందని అన్నారు. దానికి కారణం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనే TECM, PRO అనే కంపెనీకి ఇచ్చారు, BOT కాంట్రాక్టు. వారు పని చేయడం లేదు. కనీస చర్యలు తీసుకోవడానికి కూడా దాదాపు 6 మాసాల నుండి 9 మాసాల వరకు పెండింగ్‌లో పెట్టారు. పని చేయకపోతే వారిని terminate చేయడమో, action తీసుకోవడమో గత ప్రభుత్వం చేయకపోవడం వల్లనే కొంత ఇబ్బంది జరిగింది. కారణం ఏదైనా రాజకీయాల జోలికి పోదలచుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని రెవ్యూ చేశారు. జెన్‌కో ఛైర్మన్, ప్రభాకర్ రావు గారు వారిని day to day పిలిచి, వారితో మాట్లాడి ఎంత వీలైతే అంత చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మీరు వెయ్యి కోట్ల రూపాయలే పెట్టారు బడ్జెట్ అని వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కోకు వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వడం అనేది ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ఈరోజు గానీ ఇదే ప్రథమం. ఇది ప్రభుత్వానికి జెన్‌కో పట్ల ఉన్నటువంటి కమిట్‌మెంట్. గతంలో ప్రైవేటు PPA ల మీద, Private Gas purchases మీద దృష్టి పెట్టారు, కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రైవేటు వద్దని, ప్రభుత్వం ద్వారానే చేద్దామని, ప్రభుత్వ సంస్థలనే బలోపేదం చేద్దాం, జెన్‌కోను బలోపేతం చేద్దామనే ఉద్దేశ్యంతో ఉన్నారు.

అలానే సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రభాకర్ గారు మంచి అధికారి, వారు మాకు బాగా తెలుసని అన్నారు. నిజాయతీ గల అధికారి అనేటువంటి మాట చెప్పారు. అందుకనే వారు నిజాయితీ గల అధికారి గనుకనే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఉన్న పోస్టు ఇవ్వకుండా వారిని ప్రక్కకు పెట్టారు. మేము వచ్చిన తరువాత వారి ఎఫిసియెన్సీని, నిజాయితీని గుర్తించాము గనుక వారిని ఒక డైరెక్టరుగా, వారిని జెన్‌కో ఛైర్మన్‌గా తీసుకువచ్చాం. వారికి ట్రాన్స్‌కో బాధ్యతలు అప్పగించాం. గత ప్రభుత్వం యొక్క చివరి దశలో శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిగారు అతనికి ఉన్న పోస్టు కూడా రెనువల్ చేసి, మిగతా వారినందరిని డైరెక్టరుగా రెన్యువల్ చేసి, అతన్ని తెలంగాణ బిడ్డ అని ప్రక్కకు పెడితే ఈ ప్రభుత్వం వారి నిజాయితీని, వారి ఎఫిషియన్సీని, వారి మంచి తనాన్ని గుర్తించింది గనుక మా ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే వారిని జెన్‌కో ఛైర్మన్‌గా తెచ్చి వారి సేవల్ని వినియోగించుకుంటున్నామని గౌరవనీయులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా NTPC నుండి అదనపు విద్యుత్ తీసుకురావడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? అని సభ్యులు షబ్బీర్ అలీ గారు అడిగారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది, రైతులకు విద్యుత్‌ను ఇవ్వలేకపోతున్నామని అందుకని 500MW Power అదనంగా కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని పదే, పదే కోరడం జరిగింది. దానికి కేంద్ర ప్రభుత్వం వారు అదనంగా 100MW Power, Jajjer Plant NTPC నుండి ఇస్తున్నారు. ఈమధ్యలో నేను కూడా ఢిల్లీ వెళ్లినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన మేరకు మళ్లీ విద్యుత్ శాఖ మంత్రి గారిని కలిసి ఇంకో 500MW Power కావాలని కోరాం. అదనపు విద్యుత్‌ని NTPC. నుండి తేవడానికి ప్రభుత్వం తన ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలియజేస్తున్నాను.

సోలార్ విద్యుత్ మీద గౌరవనీయులు శ్రీ బి.వెంకటేశ్వర్లు గారు చెప్పినట్లుగా, సోలార్ విద్యుత్ ఎంత అంటే అంత పెంచడానికి అవకాశం లేదు. అలా పెంచితే గ్రిడ్ అనేది కొలాప్స్ అవుతుంది. గ్రిడ్ అనేది సెర్టెయిన్ లెవల్‌లో రన్ కావాల్సి ఉంటుంది. దానిమీద అధిక విద్యుత్ సరఫరా అయినా గ్రిడ్ కొలాప్స్ అవుతుంది. విద్యుత్ సరఫరా తగ్గినా కొలాప్స్ అవుతుంది. సోలార్ విద్యుత్ అనేది మనకు డే సమయంలోనే వస్తుంది. అలా అని మొత్తం సోలారే పెట్టామనుకోండి, ఎప్పుడైనా మబ్బులు వచ్చి, తుఫాను వచ్చి, వర్షం వచ్చి విద్యుత్ ఉత్పత్తి కానప్పుడు

గ్రిడ్ కొలాప్స్ అవుతుంది. ఒక పరిమితి ఉంటుంది. ఆ పరిమితి మేరకు వెళ్లాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేస్తుంది. పరిమితికి లోబడే దానిని చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1000MW, రాష్ట్రప్రభుత్వంలో 1000MW మొత్తంగా 2000MW విద్యుత్‌తో ముందుకు పోతున్నాం. ఆ తరువాత మళ్లీ రెవ్యూ చేసుకొని ఇంకా ఎవరైనా ముందుకు వచ్చినప్పుడు ఆ పరిమితికి లోబడి ఎంత అవకాశం ఉంటే అంత మేరకు సోలార్ విద్యుత్‌ను పెంచడానికి ప్రభుత్వం ఆలోచనలో ఉంది.

రైతుల పంపుసెట్లకు సంబంధించి కూడా గౌరవనీయులు శ్రీ బి.వెంకటేశ్వర్లు గారు చెప్పారు. దాని విషయంలో కూడా ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు వ్యవసాయశాఖమంత్రిగారు దానికి ఉండే సాధ్యాసాధ్యాలను అదే రకంగా రైతులకు డే టైమ్‌లో విద్యుత్‌ను ఎలా ఇవ్వవచ్చు దీనిలో ఎంత మేరకు సాధ్యాసాధ్యాలుంటాయి అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు 1500 పంపుసెట్లు మాత్రమే ఇచ్చింది. మన దగ్గరేమో లక్షలాది పంపుసెట్లు ఉన్నాయి. అందుకని దానిని ఎలా చేద్దామనే విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా హైదరాబాద్‌కు ఒక dedicated power plant కావాలనే విషయాన్ని సభ్యులు జాఫ్రీ గారు అన్నారు. అదేవిధంగా ఇంకోమాట కూడా చెప్పారు. శంకర్‌పల్లిలో గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంటు ఉందని. మరి గ్యాస్ లేదు కదా, దానిని థర్మల్ ప్లాంట్‌గా మారుస్తారా? అని అడగడం జరిగింది. Ministry of Environment and Forest Guidelines ప్రకారం పెద్ద పట్టణాలకు దగ్గరగా ఈ థర్మల్ స్టేషన్స్ పెట్టకూడదనే నియమాలున్నాయి. హిమాయత్‌సాగర్ గండిపేట కూడా దాని క్రింద ఉంటాయి. కాబట్టి కొంత pollution సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల దానిని థర్మల్‌స్టేషన్‌గా మార్చే అవకాశం లేదు. But at the same time మా ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో ఉన్నారు.

శ్రీ డి. శ్రీనివాస్ (మైకు లేకుండా) : ముఖ్యమంత్రి గారు మీకే గాని మాకు కాదా?

శ్రీ టి. హరీష్‌రావు : మీరు ఇక్కడ అంటిరి, బయటకు పోయి అనండి. కెసిఆర్ మా ముఖ్యమంత్రి అని.

శ్రీ డి. శ్రీనివాస్ (మైకు లేకుండా) : ముఖ్యమంత్రి గారు మాకు కూడా ఎందుకు కాదు.

శ్రీ టి. హరీష్‌రావు : సరే, నేను సవరించుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి గారు. ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలి అనే ఆలోచనలో ఉన్నారు. హైదరాబాద్‌లో ITIR Project వస్తుంది. హైదరాబాద్‌లో విద్యుత్ వినియోగం చాలా పెరుగుతోంది. జాఫ్రీ గారు చెప్పినట్లు విద్యుత్ వ్యవస్థను చాలా పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిమీద మేము ప్రత్యేకమైన దృష్టి పెడుతున్నాం. వారు చెప్పినట్లుగా 800KV Sub Stations గానీ, 400KV Sub stations గానీ, 220KV Sub stations గానీ రావాల్సినటువంటి అవసరం ఉంది. ఆల్‌రెడీ ఇప్పటికే రూ.900కోట్లతో ఈ 220KV and above sub stations గానీ, lines గానీ తేవడానికి ఒక ప్రాజెక్టు. అదేవిధంగా 220KV and below డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ పెట్టడానికి ఒక ప్రాజెక్టు. TSCPDCL ద్వారా మరో రూ.800కోట్ల రూపాయలతో, మొత్తంగా ఇప్పటికైతే దాదాపు రూ.1500 నుండి రూ.1700కోట్లతో హైదరాబాద్ పట్టణంలో ఈ విద్యుత్ వ్యవస్థను పటిష్టవంతం చేయడానికి కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడానికి ఇంకా ఏదైనా హైదరాబాద్‌లో విద్యుత్ వినియోగం మీద తీసుకోవడానికి అన్ని అవకాశాలు కూడా పరిశీలిస్తాం. ఎందుకంటే హైదరాబాద్‌లో విద్యుత్ గానీ, శాంతి భద్రతలు గానీ, మంచినీటి సరఫరా గానీ, రోడ్లు గానీ వీటన్నింటిమీద దృష్టి పెడుతున్నాం. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ కూడా హైదరాబాద్‌లో రాబోయే ఒకటి, రెండు సంవత్సరాల్లో విద్యుత్ కోతలు లేకుండా, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి ఇక్కడి ప్రజల డొమెస్టిక్ అవసరాలకు గానీ, పరిశ్రమలకు గానీ వారి అవసరాలు తీర్చడానికి ప్రత్యేకమైన దృష్టితో ప్రభుత్వం ముందుకుపోతోందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు రంగారెడ్డి గారికి ఒక్క విషయం క్లారిఫై చేయదలచుకున్నాను. ఎనిమిది, తొమ్మిది వేల మెగావాట్లు ఉన్నాయి, ఏమి చేస్తున్నారని అడిగారు? రంగారెడ్డి గారు సభను తప్పుదోవ పట్టించారు, వాస్తవాలు వక్రీకరించేందుకు ప్రయత్నం చేశారు. నేను రికార్డును రెక్టిఫై చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. 2,200 ఇస్తే రైతులకు ఏడు గంటలు ఇవ్వవచ్చు కదా, మన దగ్గర 7000MW, 8000MW విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అన్నారు. అది వాస్తవానికి లేదు. మన దగ్గర ఉత్పత్తి అవుతున్నటువంటి విద్యుత్తు వివరాలు ఏమంటే, Kothagudem Thermal Power Station-720MW, Kothagudem TCS Phase-V and VI-1000MW,Kakatiya-500MW, Ramagundem-62MW, Total Thermal – 2,282MW, Hydel-2081MW హైడల్

అంటే మీకు తెలియంది ఏముంది జూరాల 20 రోజులు నడిచింది. శ్రీశైలంలో కొద్దిగనే నడుస్తది, హైడల్ పేరుకే 2,281 ఉంటుంది. 2,281 మనకు యాడాదంతా రాదు. ఒకటి ఇరవై రోజులు నడుస్తది, ఒకటి పది రోజులు నడుస్తది, ఒకటి నలభై రోజులు నడుస్తది, ఒకటి యాభై రోజులు నడుస్తది. విద్యుతే లేదు ఇక్కడ, మీరన్న 7000MW ,8000MW విద్యుత్ కాదు కదా, మీరన్న దాంట్లో సగం కూడా లేదు ఈరోజు. మీకు తెలియాల్సింది ఏమంటే విద్యుత్ లేక మా ప్రభుత్వం వచ్చాక ఈ నాలుగున్నర నెలల కాలంలో మొత్తం ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పవర్ ఎక్సేంజ్, ప్రక్క రాష్ట్రాలు, NTPC, నాఫ్తా అన్నీ అవకాశాలు ఉపయోగించి ఈ రాష్ట్ర ప్రజల, రైతుల అవసరాలు తీర్చడానికి రూ.2,500కోట్లకు పైగా ఖర్చుపెట్టి విద్యుత్‌ను కొన్నాం. మీరన్నట్టు 8000MW విద్యుత్ ఉంటే మనం అమ్ముకునే పరిస్థితి ఉండేది, డబ్బులు తిరిగి మనకే వస్తుండేవి. అసలు విద్యుత్ లేదు ఇక్కడ. లేకపోవడం వల్ల రూ.2,500కోట్లు విద్యుత్‌ను కొనడానికే ఖర్చు పెట్టింది ఈ ప్రభుత్వం. అంటే విద్యుత్‌కు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో మీరు ఆలోచించండి. ఒక్కొక్క దశలో రూ.4,5 మరొక దశలో రూ.6,7 కు కూడా పోవాల్సి వచ్చింది. కానీ యావరేజిగా రూ.4.70/80 పైసలకు పడ్డది. Subject to 1, 2 p. correction. యావరేజిగా రూ.4.70/80 పైసలకు విద్యుత్‌ను కొని రైతాంగానికి ఆరు గంటల విద్యుత్‌ను ఇవ్వగలిగాము. హైదరాబాద్‌లో విద్యుత్ కోతలు పెట్టాం. అవసరమైనప్పుడు పారిశ్రామికవేత్తలకు విద్యుత్తుకు ఇబ్బంది అయినా రెండు రోజుల విద్యుత్ కొరత పెట్టి రైతాంగాన్ని కాపాడేటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేసింది. మీరన్నట్టు 8000 MW విద్యుత్ ఉండి ఉంటే ఈ ఇబ్బంది ఉండి ఉండేది కాదు. రాజకీయాల్లోకి వెళ్లకుండా సబ్జెక్టుకు పరిమితమై గౌరవ సభ్యులు అడిగిన దాన్ని రికార్డ్సుని రెక్టిఫై చేస్తూ, వారికి క్లారిఫై చేసే ప్రయత్నం చేశాను. సహకరించినందుకు అందరికీ ధన్యవాదాలు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : దుమ్ముగూడెం దగ్గర విద్యుత్ ప్లాంట్ లేదని మాకు మంత్రి గారు చెబుతున్నారు. ఎందుకంటే రికార్డులోకి పోయింది కాబట్టి, నేను వేసిన ప్రశ్నకి నేను మంత్రి గారిని ఇన్వైట్ చేస్తున్నాను ఇద్దరం కలిసి సందర్శిద్దాం. బెంగుళూరులో ఉండే వ్యక్తి దుమ్ముగూడెంకు వచ్చి విద్యుత్ ప్లాంట్ పెట్టాడు. దాని వివరాలు, దాని ఫంక్షనింగ్ అన్నీ మీకు చూపిస్తాను. మంత్రి గారు సమాచారం తీసుకొని ఎందుకంటే ఒక గౌరవ సభ్యుడు, గౌరవం ఉందో లేదో అది వేరు సంగతి. ఈ సభలో నేను మాట్లాడేటప్పుడు చాలా బాధ్యతాయుతంగా రికార్డు అవుతున్నటువంటి అంశం. గౌరవ మంత్రి వర్యులకు నేను మనవి చేసేదేమంటే straight-away నేను లేవనెత్తిన అంశాన్ని .........

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారికి చెప్పేటప్పుడే చాలా స్పష్టంగా చెప్పాను, నా దృష్టిలో లేదు. verify చేసుకుంటాము. నాకు తెలిసినంతవరకు నా దృష్టిలో లేదు. ఉండి ఉంటే ఇబ్బంది లేదు. బేసిక్‌గా మీరు అడిగిన ప్రశ్న ఏమిటి? మీరు అబద్ధం చెప్పారని, గానీ, నేను ఇంకేదో చెప్పలేదు. కానీ, అసలు ఏమిటంటే S.R. Power అని చెప్పేసి వారు రెండు యూనిట్లు 12MWతో పెట్టినారు. కానీ, It is not commissioned.

శ్రీ పొంగులేటి సుధాకర రావు (మైకు లేకుండా) : శ్రీ లక్ష్మీ సరస్వతీ పవర్ ప్లాంట్.........

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, అది ఇంతవరకు కమీషన్ కాలేదు. commission అయి ఉంటే ప్రభుత్వం దృష్టికి వచ్చి ఉండేది. అది commission కాలేదు. ఇంకా కూడా నిర్మాణంలో ఉన్నటువంటి పరిస్థితి ఉంది. బేసిక్‌గా మీరు చెప్పిన ఐడియా ఏమంటే, గోదావరి మీద ఇంకా ఎన్ని అవకాశాలుంటే అన్ని జల విద్యుత్ ఉత్పాదన ప్లాంట్లు పెట్టండి అన్నారు. ఖచ్చితంగా ప్రభుత్వం technical కమిటీ వేస్తుంది. మేము కూడా అన్ని అవకాశాలను కూడా ఉపయోగించుకుంటున్నాము. At the same time, cost benefit ratio ని దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి: అధ్యక్షా, ప్రభాకర్‌గారు మంచి అధికారి ఉపయోగించుకుంటున్నామని అంటున్నారు. అది నాకు కూడా తెలుసు. ఈరోజు స్వీడన్ అనే ప్రభుత్వంలో చెత్తతోని చైనాలో 7,500MW ప్రాజెక్టు World best technology తో ఆన్‌లైన్‌లో ప్రొడక్షన్‌లోకి వచ్చింది. మన హైదరాబాద్‌లో ఉండే చెత్తను మొత్తాన్ని గనుక manufacture చేస్తే, 15000MW వస్తుంది. కావాలంటే అధికారులు ఎవరున్నారో తెలియదు కానీ, స్వీడన్‌కి పంపండి technology చైనాలో పునశ్చరణకు వచ్చింది. దాన్ని వాడుకోడానికి ఏమైనా ఉన్నదా? దానికి investment, raw material problem లేదు. దీనిని ఏమైనా చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

మిస్టర్ ఛైర్మన్ : అది ఇంకో ఫాంలో వచ్చినప్పుడు చర్చిద్దాం.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ ప్రశ్నకు జవాబు చెప్పడంలో ఇంత చర్చించి 11.15ని.లు దాటి పోయింది. If the House agrees, depending on the mood of the House, the questions can be postponed to some other day.

మిస్టర్ ఛైర్మన్: నాకేమి అభ్యంతరం లేదు. ప్రశ్నలన్ని postpone అవుతున్నాయనే ఉద్దేశ్యంతోటి. అందుకని దయచేసి ఎవరు అయితే

ప్రశ్న వేశారో వారు మాత్రమే పరిమితం కావాలని మిమ్మల్ని రెక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, నేను ఏమి అన్నాను. Depending on the mood of the House, you can decide.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి ః అధ్యక్షా, 1980లో కూడా నేను ఈ హౌజ్‌లో ఉన్నాను. కానీ, సప్లిమెంటరీ ఇచ్చేటప్పుడు, స్పీచ్‌లే ఇస్తున్నారు. ఒక్కొక్క ప్రశ్నకి గంట ఇర్వై నిమిషాలు పోతే క్వశ్చన్ అవర్ ఎప్పుడు పూర్తి అవుతుంది. కాబట్టి దీనికి ఒక రూల్స్ కమిటీ వేసి specific గా అందరూ ఒక క్రమశిక్షణతో ఉండేట్లు చేయాల్సిన బాధ్యత మనపైన ఉన్నది. ఎందుకంటే ఇలా అయితే బిజినెస్ కాదు.

మిస్టర్ ఛైర్మన్ ః తప్పకుండా.

శ్రీ టి.భానుప్రసాద రావు ః అధ్యక్షా, దీనిని మనం చర్చగా మార్చుకోవాలని అంటే, ఇప్పటికే సభ్యులంతా ప్రశ్నకి సంబంధించి కానీవ్వండి, వేరే ఇతర సబ్జెక్టులు కానీవ్వండి మాట్లాడడం జరిగింది. ఇప్పుడు మంత్రి గారు కూడా లేరు. ఇప్పుడు మనం దానిని చర్చగా మార్చుకొని మంత్రిగారు లేనప్పుడు Short Discussionగా మార్చుకోవడం అనేఆనవాయితీ గతంలో కూడా ఎప్పుడూ ఈ సభలో లేదు. కాబట్టి దీన్ని Short Discussionగా మార్చుమని LOP గారు అడగడం అనేది ఏరకంగాను సరైంది కాదు. Short Discussion తరువాత చేపట్టండి.

శ్రీ డి. శ్రీనివాస్ ః నాకు వ్యక్తిగతంగా ఏమి లేదు. నేను ఏమన్నానంటే గంటన్నర అవుతుంది గనుక, మీరందరు ఒప్పుకుంటే పెట్టమన్నా. నా వ్యక్తిగతం దీనిలో ఏమున్నది.

**ఆదివాసి సంస్కృతి పరిరక్షణ**

11.20 ఉ.

ప్రశ్న నెం. 195 (34)

శ్రీ సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలో గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి ః

(ఆ) వారి సంస్కృతిని పరిరక్షించాలనే ఉద్దేశంతో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ః

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరుపున ఆర్థికశాఖామంత్రి (ఈటెల రాజేందర్)ః

(అ) గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించి, భద్రపర్చడానికి ఈ క్రింది గిరిజన మ్యూజియంలను ఏర్పాటు చేయడమయింది.

1. హైదాబాదులో నెహ్రూ శతాబ్ది గిరిజన మ్యూజియం

2. మహబూబ్‌నగర్ జిల్లాలో మన్ననూర్ వద్ద చెంచులక్ష్మీ మ్యూజియం

అంతేకాక, ఈ క్రింది ప్రదేశాలలో గిరిజన మ్యూజియంలను ఏర్పాటు చేసే అంశం ప్రాసెస్‌లో ఉంది ః

1. వరంగల్లు జిల్లా, మేడారంలో సమ్మక్క, సారక్క మ్యూజియం

2. ఆదిలాబాదు జిల్లా, జోడేఘాట్‌లో కొమరం భీం మ్యూజియం

3. ఖమ్మం జిల్లా, భద్రాచలంలో గిరిజన మ్యూజియం.

గిరిజనుల సంస్కృతిని పరిరక్షించడానికి ఈ క్రింది డాక్యుమెంటరీలను తీయడమయింది.

1. చెంచు
2. పోర్జా
3. తోటి
4. గదబ
5. సవర
6. కొండ
7. కొలమ్స్
8. కొండరెడ్డీలు
9. నక్కల
10. యానాదీలు
11. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజనుల కళలు, చేతి వృత్తులు
12. గిరిజన నృత్యాలు.

● గిరిజన సంస్కృతిని, వారి జీవన విధానాన్ని తెలియజెప్పే "గిరిజన సంస్కృతి" జర్నల్‌ను ప్రచురించడం.

● షెడ్యుల్ తెగలపై 15 పోల్డర్లను తీసుకురావడమయింది.

● సవర, కోయ, గోండి,కొలమి,లంబాడ,కొండ,కువి,ఆదివాసి - బరియా గిరిజన మాండలికాలలో 1,2 వ తగతి గిరిజన విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను, చార్ట్‌లను తయారు చేయడం.

● గిరిజన ప్రాంతాలు మొదలైనవాటిలో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్మికులు, డాక్టర్ల కోసం గిరిజన మాండలికాలలో బుక్‌లెట్లను తయారు చేయడం.

● గిరిజన సంతలు, ఉత్సవాలను నిర్వహించడానికి ఆర్థిక సహాయాన్ని పెంచడమవుతున్నది.

● టిఎస్‌పి క్రింద పింఛన్లను సమకూర్చడం ద్వారా గిరిజన కళాజాతాలను ప్రోత్సహించడమవుతున్నది.

(ఆ) అవునండీ.

(ఇ) వారి కార్యకలాపాలను అధ్యయనం చేయడానికి మధ్యప్రదేశ్, అమర్‌కంటక్‌లోని ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఒక అధికార్ల బృందం సందర్శించింది. ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం యొక్క ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కోసం ఈ క్రింది వసతులు అవసరమవుతాయని విశ్వవిద్యాలయ విసి తెలియజేశారు.

● గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కనీసం 300 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించడం.

● పక్కా రవాదారి / నడకదారిని ఉచిత వ్యయంతో రాష్ట్ర / జాతీయ రహదారితో అనుసంధానించడం.

● హైటెన్షన్ విద్యుత్ కనెక్టివిటీ

● సరిపడినంత త్రాగునీటిని సరఫరా చేయడం

● ఆదిలాబాదు, ఖమ్మం జిల్లా కలెక్టర్లు, వారి సంబంధిత జిల్లాలలోని ఐటిడిఎ కేంద్రాలలో ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం యొక్క ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కోసం తమ ప్రతిపాదనలను సమర్పించడం.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ మూడు ప్రదేశాలలో తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అధ్యక్షా, గౌరవసభ్యులకు విన్నవించే అంశం ఏమిటంటే, ఇది పెద్ద డీటైల్డ్ డిబేట్ చేయవలసిన అంశం. గౌరవసభ్యులు వారికి కొంత లాభం జరగాలని, దానిమీద కొంత దృష్టి ఫోకస్ చేయాలని, వాటికి నిధులు కేటాయించాలనే ఇంటెన్షన్‌తో చేసినట్లుగా నేను భావిస్తున్నాను. గిరిజన సంస్కృతిని, వారి జీవనవిధానాన్ని తెలియజెప్పే గిరిజన సంస్కృతి జనరల్‌ను ఇప్పటికే ప్రచురిస్తున్నాం. షెడ్యూల్డ్ తెగలపై 15 ఫోల్డర్లను ఇప్పటికే తీసుకురావడం జరిగింది. సవర, కోయ, గోండి, కొలమి, లంబాడ అనేక తెగలు ఏవైతే ఉన్నాయో, దాదాపు 15 రకాల తెగల వారి విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను, కొన్ని ఛాప్టర్లను తయారుచేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలు మొదలైన వాటిల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్మికులు, అక్కడ పనిచేస్తున్న డాక్టర్ల కోసం గిరిజన మాండలికంలో బులెటిన్లను కూడా తయారుచేయడం జరిగింది. ఇప్పటికి కూడా గిరిజన ప్రాంతాలలో షాపులనే పద్ధతులు లేకుండా, గిరిజన సంతలు ప్రతి వారం వారం అంగట్లో సరుకులు కొనుగోలు చేసే వాతావరణం ఉంది. ఇప్పటికే ఏవైతే కొనసాగుతున్నాయో, వాటిని మరింత పటిష్టంగా గొప్పగా నిర్వహించేలా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని మనవిచేస్తున్నాను. అలాగే, ఇప్పటికే గతంలో టిఎస్‌పి క్రింద డబ్బులు కేటాయించబడినప్పటికీ, వాటికి ప్రాపర్ మేనర్‌లో ఆయా తెగలకు ఖర్చుపెట్టిన సందర్భాలు లేవు. మొన్ననే చట్టరూపంలో ఈ రాష్ట్రం వాటిని అడాప్ట్ చేసుకున్న తరువాత తూ.చ. తప్పకుండా వారికోసం కేటాయించబడిన డబ్బులను విద్య కోసం, వారి అభివృద్ధికోసం కావచ్చు. అంతేకాకుండా, గిరిజనులకు రకరకాల సౌకర్యాలు కల్పించడం కోసం అనేక డబ్బులను ఖర్చుపెడుతున్నాం. జాతీయస్థాయిలో వీరికోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం జరిగింది. ఆ విశ్వవిద్యాలయం గిరిజనుల జీవితాన్ని ప్రభావితం చేయడంలోను, వారి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే విషయంలో అనేక రకాల చర్యలు చేపడుతోంది. దానిపేరు ఇందిరా గాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం. ఆ అధికారులతో మన రాష్ట్రానికి సంబంధించిన అధికారుల బృందం ఇప్పటికే అక్కడకు వెళ్ళొచ్చి, అక్కడ జరుగుతున్న కార్యక్రలను కూడా స్టడీ చేసి, ఈ తెలంగాణా రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నాము. అలాగే, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లా కలెక్టర్లు ఇప్పటికే, వారికి సంబంధించిన ప్రాంతాలలో ఐటిడిఎ ఆధ్వర్యంలో ఇలాంటి ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించిన బ్రాంచెస్‌ని వాటితో అనుసంధానం చేసి, ఇక్కడ కూడా ఆ కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణా ప్రభుత్వం భావిస్తోంది.

శ్రీ సభావత్ రాములు నాయక్ : అధ్యక్షా, ఆదివాసులు, గిరిజనుల యొక్క సంస్కృతిని కాపాడడానికి ప్రభుత్వం ఇంకా ముందుకు రావాలి. సమైక్య రాష్ట్రంలో గిరిజనులు ఆడపిల్లలను అమ్ముకునే దుస్థితికి దిగజారారు. ప్రపంచ బ్యాంకు ఛైర్మన్ వచ్చినా, బిల్‌క్లింటన్ వచ్చినా వీరికి మా నృత్యాలు అవసరం. కానీ, వీరికి ఆర్థికంగా ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు వివమ్మల్ని పట్టించుకోకపోవడం వలన ఈ ప్రశ్నను నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. గిరిజన సాంప్రదాయం మీద అనేకమంది సినిమా పరిశ్రమల వారు కేవలం నృత్యాలకే వాడుకుంటున్నారు. మంత్రిగారు చెప్పినట్లుగా కొన్ని ప్రాంతాలలో అంటే మహబూబ్‌నగర్, వరంగల్, సమ్మక్క, సారలక్క మొదలైన ప్రాంతాలలో మేము మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ తెలంగాణాలోని 10 జిల్లాలలో లంబాడా గిరిజనులు ఎక్కువమంది ఉన్నారు. వీరికి

మత గురువు సేవాలాల్ మహరాజ్ అని ఆయన పేరుతో ప్రభుత్వం ఒకమ్యూజియాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం.

సమైక్య రాష్ట్రంలో సినిమా సంస్కృతిలో మా వేషాలు, మా బట్టలు, మా సంస్కృతి అన్నీ చూపిస్తారు. ' ఓ లంబాడోళ్ళ పిల్లా ఎంత బాగున్నావు' అని పాటలు పాడతారు. ఓ మంగిలి అని టి.వి.లో చూపిస్తారు. ఈ సమైక్య రాష్ట్రంలో జరిగిన అవకతవకలు, వీరి సంస్కృతి మీద మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించిన మీకు మరియు జవాబు ఇచ్చిన మంత్రివర్యులకు గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఓ లంబాడోళ్ళ పిల్లా ఎంత బాగున్నావు – అని మమ్మల్ని కించపరచేవిధంగా చేస్తున్నారు. నేను మొన్న ఒక డైరెక్టరుని అడిగాను, మా గిరిజన ఆడపిల్లలు హీరోయిన్లుగా పనికిరారా, మీరు మా మీద పాటలు పాడతారు, మా సంస్కృతి, మా భాషను మీరు సినిమాలలో చూపించి, వారి సంస్కృతిని సొమ్ముచేసుకుని, ఆర్థికంగా డబ్బులు సంపాదిస్తారంటే, ఆ డైరెక్టరు ఏమన్నారంటే, మీ పిల్లలు చాలా అందంగా ఉంటారు. మీ ఆడపిల్లలను కనుక సినిమాలలో హీరోయిన్లుగా చేస్తే, సమైక్య రాష్ట్రంలో ఉన్న సుమారు 50,000 మేకప్‌మేన్‌లు ఇంటికి వెళ్ళిపోతారు. అందుకనే మీ పిల్లలను హీరోయిన్లు చేయమని అన్నారు. మళ్ళా నాకు అనుమానం వచ్చింది ఏమిటంటే, అమాయక గిరిజనుడిని, అంతా చదువుకోలేని వాడిని, అయినా సార్ మంచిది సార్, నల్ల పిల్లని ఇస్తాము, మీ మేకప్ మేన్‌కి పని ఉంటుంది, మా పిల్లలని హీరోయిన్లను చేయమని అంటే వారు మీ తెలంగాణా ఆడపిల్లలు హీరోయిన్లు అయితే, రాణి రుద్రమదేవి లేక ఝాన్సీ లక్ష్మీబాయి లెక్కన తయారవుతారు కాబట్టి, మేము హీరోయిన్లని చేయమని అన్నారు. మేము ఇంకొకరి దగ్గరకు వెళ్ళినా మా పిల్లలు మీ పిల్లలకు ముక్కు ఉండదు, మొహం ఉండదు, కళ్ళు లోపలకి పోతాయి, 9 సార్లు ఆపరేషన్లు చేస్తే మగధీర లెక్కన అవుతారని అన్నారు. మా అన్న శ్రీనివాసరావు నియోజక వర్గంలోని ఆ తండాలు, మా నారాయణ ఖేడ్ నియోజక వర్గానికి వస్తే, ప్రతి ఇంటి నుంచి ఒక గిరిజన పిల్లల మగధీరల లెక్కన ఉంటారని వారికి చెప్పడం జరిగింది. అందుకే, మంత్రివర్యులకు మీ ద్వారా కోరేదేమిటంటే, ఇప్పుడు మన ప్రభుత్వం వారికి సుమారు 12 శాతం మేరకు రిజర్వేషన్లు ఇస్తోంది. గిరిజనుల తాండాలను గ్రామ పంచాయతీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రిగారికి దక్కింది. అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు ఛైర్మన్, బిల్‌క్లింటన్లు వచ్చినా, వారికి ఋణాలు కావాలంటే, మా గిరిజన నృత్యాలు అవసరం. కోయ, గొండు, చెంచు అనేక 36 తెగల వారికి సంబంధించి గత 60 సంవత్సరముల నుంచి మేము ఏం అడుగుతున్నామంటే, మా సంస్కృతిని కాపాడమని, మా గూడాలకు నీళ్ళు, కరంటు ఇవ్వమని మాట్లాడుతున్నాం. గిరిజన గురువు సేవాలాల్‌మహరాజ్‌గారు ఈ రాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్ల ప్రకారం చూస్తే, సుమారు 60 లక్షల మంది ఉన్నారని అన్నారు. మొత్తం భారతదేశంలో బంజారాలు సుమారు 8 కోట్ల మంది ఉన్నారు. ఆ సేవాలాల్ మహరాజ్ జయంతిని కూడా ఈ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, మంత్రిగారు చెప్పిన జవాబుకు, ఈ ప్రభుత్వానికి, మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల**

ప్రశ్న నెం.225(35)

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, పౌర సరఫరాల మంత్రి (శ్రీ ఈటెల రాజేందర్)

(అ), (ఆ) సవివరమైన వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

**శాసన పరిషత్తు ప్రశ్న నెం. 225కి వివరణ**

ద్రవ్యోల్బణ ధోరణులు కనీస మద్దతు, డిమండ్, సరఫరాలపై నిత్యావసర సరుకుల ధరలు ఆధారపడి ఉంటాయి. ధరల ధోరణిలను నిర్ణయించడంలో వాతావరణ పరిస్థితులు కూడా ఒక కీలకపాత్రను పోషిస్తాయి. వినియోగస్థాయి సాధారణంగా ఉంటూ, డిమాండు, సరఫరా, ఉత్పత్తి, లభ్యత మధ్య అసమానతల వల్ల ధరలు పెరుగుతాయి. వరి, పప్పుధాన్యాలు, వంట నూనె గింజల మార్కెటు ధరలు కూడా బియ్యం, పప్పుధాన్యాలు, నూనెల బహిరంగమార్కెటు ధరలపై ఒక కీలకపాత్రను పోషిస్తాయి.

ద్రవ్యోల్బణం నుండి పేద, దుర్భర కుటుంబాలను పరిరక్షించడంలో ఒక విశ్వసనీయ బీమా యంత్రాంగంగా ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలను అందిస్తుంది. 17,163 చౌకధరల దుకాణాల ద్వారా దాదాపు 2.52 కోట్ల మంది జనాభాకు వర్తింప చేస్తూ దాదాపు 80.13 లక్షల దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు సేవను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఒక విజయవంతమైన ప్రజా పంపిణీ వ్యవస్థ కలదు.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా దిగువ పేర్కొన్న సరుకులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నది.

(1) బియ్యం అక్టోబరు నెలకి 1.14 లక్షల మెట్రిక్ టన్నులు

(11) కిరోసిన్ అక్టోబరు నెలకి 16.140 కిలో లీటర్లు

పైన పేర్కొన్న వాటితోపాటుగా, సరైన తూకం, మంచి నాణ్యతతో నిర్ణయించిన ధరకి ప్యాకెట్లు ఈ క్రింది సరుకులను కేటాయించడమవుతున్నది.

| | సరుకు | ప్యాకెటు తూకం | ప్రతి ప్యాకెటు రేటు |
|---|---|---|---|
| 1. | గోధుమలు | 1కిలో | రూ. 7.00 |
| 2. | గోధుమ పిండి | 1 కిలో | రూ. 16.50 |
| 3. | కందిపప్పు | 1కిలో | రూ. 50.00 |
| 4. | చక్కెర | అర కిలో | రూ. 30.00 |
| 6. | కారంపొడి | పావు కిలో | రూ. 20.00 |
| 7. | అయొడైజ్ట్ ఉప్పు | 1 కిలో | రూ. 5.00 |
| 8 | పసుపు | 100 గ్రాములు | రూ. 10.00 |
| | మొత్తం | 8 సరుకులు | రూ. 145.00 |

ప్రస్తుత ధరలలో, బిపిఎల్ కార్డుదారులు నెలకు దాదాపు రూ.107/– లేదా సంవత్సరానికి రూ. 1284/–లకి మొత్తాన్ని ఆదా చేయడానికి వీలవుతుంది.

8. అదనపు సరుకులను కార్డుదారుల నెలవారీ వినియోగం ప్రాతిపదికగా వార్షికంగా రూ 948 కోట్ల పైబడి వ్యయాన్ని అంచనా వేయడమయింది. అయినప్పటికీ, వాస్తవ వినియోగ సేకరణ వ్యయంపై ఆధారపడుతూ ఈ వ్యయంలో వ్యత్యాసం ఉండవచ్చు.

సబ్సిడీ ధరలపై నిత్యావసర సరుకుల సరఫరా ఒక ముఖ్యమైన కార్యక్రమం అనే విషయం ఒక నిర్వివాద వాస్తవం. కానీ, దిగుమతుల పై ఆధారపడడాన్ని తగ్గించడానికి, సముచిత ధరలకు సరుకులను లభ్యంగా ఉండేటట్లు చేయడానికి వ్యయం సామర్థ్యాన్ని కలిగి ఉండేందుకు రాబోయే రోజులలో అధిక ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడానికి చర్యలను చేపట్టడమవుతుంది.

పెరుగుతున్న దోరణిలో ధరలు ఉన్నప్పుడు, ప్రభుత్వం సత్వరమే స్పందించి, మార్కెటు ప్రమేయ కార్యకలాపాలు మున్నగు వాటివి చేయడంద్వారా భరించదగు ధరలలో తగినంత సరుకు అందుబాటులో ఉంచడానికి వీలుగా చర్యలను చేపట్టింది. అధిక స్థాయిలో ఉన్న ధరలను పర్యవేక్షించే అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం పరిస్థితిని నియమకాలికంగా సమీక్షిస్తూ ప్రత్యుపాయ చర్యలను చేపడుతుంది. మార్కెటింగ్ మరియు సహకార శాఖ, ముఖ్య కార్యదర్శితో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, పశు సంవర్ధక శాఖ, ముఖ్య కార్యదర్శి, నిఘా మరియు అమలు శాఖ , డైరెక్టరు జనరలు, వ్యవసాయ శాఖ కమీషనరు, మార్కెటింగ్ శాఖ కమీషనరు, సి. ఇ. ఓ. రైతు బజార్లు, ఉద్యానవన శాఖ కమీషనరు, మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టరు, ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టరు, రాష్ట్రపౌర సరఫర్రాల సంస్థ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు, ఆహార భద్రత కమీషనరు, పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య లిమిటెడు, మేనేజింగ్ డైరెక్టరు సభ్యులుగా ధరల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడమయింది. ఈ కమిటీ ప్రతి నెలా ధరల పరిస్థితిని సమీక్షిస్తూ, అవసరమైనప్పుడు మార్కెటు ప్రమేయ చర్యలను సూచిస్తున్నది. జిల్లా, మండల స్థాయి ధరల పర్యవేక్షణ కమిటీలు కూడా పనిచేస్తూ, ధరలను అదుపులో ఉంచడానికి సమర్థవంతమైన చర్యను చేపడుతున్నాయి. ప్రభుత్వ స్థాయిలో చేపట్టబోయే చర్యలను కూడా సూచిస్తున్నాయి.

ధరల పెరుగుదల కారణంగా రాష్ట్రంలోని వినియోగదారులు ప్రత్యేకంగా దారిద్ర్య రేఖకు దిగువన జీవించే వారిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు వీలుగా అవసరమైన చర్యల్నింటిని ప్రభుత్యం చేపట్టింది.

ఈ రోజు వాటికి, నిత్యావసర సరుకుల ప్రస్తుత ధరలను ఈ క్రింది పట్టిక సూచిస్తుంది.

| క్రమ సంఖ్య | నిత్యావసర వస్తువులు | రాష్ట్ర సగటు ధర (నూనెలు: లీటరు ఒక్కొంటికి, ఇతరములు కిలో ఒకటికి రూ. పైసలు |
|---|---|---|
| 1. | మంచి నాణ్యత గల బియ్యం (నూకలులేని) | 42.52 |
| 2. | నాణ్యత గల బియ్యం (సాధారణ నాణ్యత = 10 శాతం కంటే తక్కువ నూకలు ఉన్నవి) | 36.69 |
| 3. | మేలు రకం/సాధారణ బియ్యం | 25.04 |
| 4. | కందిపప్పు మొదటి రకం | 80.22 |
| 5. | కందిపప్పు రెండో రకం | 71.95 |
| 6. | మినపప్పు | 85.53 |
| 7. | పెసరపప్పు | 93.78 |
| 8. | శనగపప్పు | 43.35 |
| 9. | చింతపండు (మొదటి రకం) (గింజలు లేనిది) | 85.52 |
| 10. | చింతపండు (రెండో రకం) (గింజలు లేనిది) | 74.72 |
| 11. | మిరపకాయలు | 81.47 |
| 12. | ఉల్లిపాయలు రెండోరకం | 19.93 |

| | |
|---|---|
| 13. వేరుశనగ నూనె ( ఎన్ ఆర్) | 91.26 |
| 14. పొద్దు తిరుగుడు నూనె | 74.64 |
| 15. ఫామోలిన్ ఆయిల్ | 60.27 |
| 16. చక్కెర | 33.59 |

స్థానిక మార్కెట్, రైతు బజార్లలోని వివిధ రకాలు, నాణ్యతల ఆధారంగా గల, కూరగాయల ధరలను ఈ క్రింద పేర్కొనడమయింది.

| కూరగాయల పేరు | రైతుబజారులో ధర | స్థానిక మార్కెట్ ధర |
|---|---|---|
| 1. టమాట | 11 | 18 |
| 2. వంకాయ | 18 | 25 |
| 3. బెండ | 31 | 34 |
| 4. క్యాబేజి | 10 | 18 |
| 5. క్యారెట్ | 31 | 36 |
| 6. దొండ | 17 | 24 |
| 7. ఆలుగడ్డ | 32 | 36 |
| 8. ఉల్లిపాయలు | 23 | 25 |

నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉండడానికి పౌర సరఫరాల శాఖ ఈ క్రింది చర్యలు తీసుకొంటున్నది.

(i) వరి ధాన్యం, బియ్యం, పప్పులు, వంట నూనె గింజలు, వంట నూనెలు మరియు చక్కెర మిల్లర్లను మరియు వ్యాపారస్తులను సరుకుల పరిమితి మరియు లైసెన్సింగ్ విధానం క్రిందకు తీసుకురావడమయింది.

(ii) జప్తు, తదితర అంశాలు ఉండగా 1955, పి చట్టంలోకి 6–ఏ విభాగం క్రింద, నిర్ణయించిన సరకు పరిమితులకు విరుద్ధంగా ఉన్నట్టి అక్రమ నిల్వలను వెలికి తీసి, వాటిని జప్తు చేసుకొని, సముచిత ధరలకు రాష్ట్రం లోపల బహిరంగ మార్కెటులో వాటిని అందుబాటులో ఉంచడం మధ్యంత విక్రయంపై విడుదల చేయడానికి మిల్లులు, వర్తకుల ఆవరణలపై ముమ్మర తనిఖీలను జరపడమవుతున్నది.

(iii)అక్రమంగా నిల్వచేసిన సరకులను వెలికితీసి అత్యవసర సరకుల లోని బియ్యం మిల్లులు, వర్తకుల క్రమబద్ధ, ఆకస్మిక తనిఖీలను నిర్వహించడమవుతున్నది.

(iv)అక్రమంగా నిల్వ ఉంచిన సరుకులను వెలికి తీసి మిల్లర్లు, డీలర్లు, వ్యాపార ఆవరణలను నమోదు చేయడానికి క్రమబద్ధ అధీకృత అమలు అధికారులే కాకుండా, పౌర సరఫరాలు, రెవెన్యూ, వాణిజ్య పన్నులు, లీగల్ మెట్రాలజి, నిఘా మరియు అమలు అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేయడమయింది.

(v) పౌరసరఫరాల శాఖ శాఖీయ నిఘానం పటిష్ఠపరచడమయింది. 1955, అత్యవసర సరుకుల చట్టం నిబంధనల క్రింద అమలు అధికారులు, అక్రమంగా నిల్వ ఉంచిన సరుకులను వెలికితీసి, కేసులను నమోదు చేస్తారని కలెక్టర్లు హామీ ఇస్తున్నారు.

(vi) ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వ చేయడం, అక్రమ వ్యాపారం మున్నగువంటి వాటి గురించి సమాచారం అందించే సమాచార కర్తలకు ప్రోత్సాహక నగదు బహుమతిని ఇవ్వడానికి ఒక సమగ్ర బహుమతి పథకాన్ని ప్రవేశపెట్టడమయింది.

(vii) ధరల పెరుగుదలన అరికట్టడానికి, ధర, డిమాండు, లభ్యత, ప్రభుత్వం తీసుకునే ప్రమేయ చర్యలను సమీక్షించడానికి ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ధరల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడమయింది.

(viii) ఫిర్యాదులను స్వీకరించి సమస్యను దర్యాప్తు చేసి, వాటి పరిష్కారం కోసం ఆన్‌లైన్‌లో వాటిని కలెక్టరులను పంపించేందు పౌర సరఫరాల కమీషనరేటులో టోల్ ఫ్రీ టెలిఫోన్ నెం. 1967ను కల్పించడమయింది.

(ix) మార్కెటు ధర కన్నా తక్కువగా అమ్మడానికి వర్తకులను అంగీకరింప చేయడమే కాకుండా అవసరమైనపుడు, సబ్సిడీ ధరలో రైతు బజార్ల ద్వారా మార్కెటింగుశాఖ ఉల్లిగడ్డలను కూడా సరఫరా చేస్తున్నది.

(x) సోనా మసూరి, సాంబామసూరి, విజయమసూరి, తెల్లమసూరి, గిద్దమసూరి, జీలకర్ర సన్నాలు, బిపిటి, మొలగొలుకులు వంటి ప్రాధాన్యత గల మేలు రకపు బియ్యం రకాలను సముచిత ధరలలో వినియోగదారులకు లభ్యంగా ఉంచేందుకు వీలుగా, కేజీకి అమ్మేందుకు రైసు మిల్లర్లను అంగీకరింపచేయడమయింది. ఇప్పటివరకు 29–10–2014 తేదీనాటికి రైతు బజార్లు, కలెక్టర్లు ప్రారంభించిన ప్రత్యేక కౌంటర్లు, రైసుమిల్లు పాయింట్లు వంటి 337 కౌంటర్ల ద్వారా 22,538.39 క్వింటాళ్ళ పరిమాణంగల మేలురకపు ప్రాధాన్యత రకాలను రైసుమిల్లర్ల ద్వారా అమ్మడమయినది.

(xi) రాష్ట్రం లోపల ప్రాధాన్యత రకాలైన మేలురకపు బియ్యాన్ని లభ్యంగా ఉంచేందుకు వీలుగా, వాటిని రాష్ట్రంలోపల అమ్మాలని సూచించడమయింది.

(xii) కలెక్టర్లు జారీ చేసే అనుమతుల ద్వారా రాష్ట్రం లోపల, వెలుపల పన్నులేని బియ్యం రవాణాను కూడా అనుమతించడమయింది.

(xiii) ధాన్యం, వరి అనధికార రవాణాను ఖచ్చితంగా తనిఖీ చేయడమవుతున్నది.

2013-14 ఖరీఫ్ మార్కెటింగ్ కాలం నుండి రాష్ట్రంలోని 6 జిల్లాలు అంటే, కరీంనగర్, వరంగల్, నల్గొండ, గుంటూరు, మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాదులలో వికేంద్రీకృత బియ్యం సేకరణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ఈ జిల్లాలలో బియ్యాన్ని సేకరిస్తూ, మన బియ్యం అంశం క్రింద కార్డుదారులకు అదే బియ్యాన్ని విడుదల చేస్తున్నది అంటే జిల్లాలో సేకరించిన బియ్యాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అదే జిల్లాలోని కార్డుదారులకు విడుదల చేయడమవుతుంది.

బహిరంగ మార్కెటులో కూరగాయల ధరలు పెరిగినపుడు, మార్కెటు ధరను కల్గి ఉండటానికి, రైతు బజార్ల ద్వారా నిర్దిష్టధరపై ఒక ప్యాకెటులో వివిధ తూకాలతో కొన్ని కూరగాయలు, ఉల్లిగడ్డల అమ్మకాన్ని మార్కెటింగ్ శాఖ నిర్వహిస్తున్నది. బహిరంగ మార్కెటు ధరలపై ఆధారపడ్తూ, అవసరమైతే, మంత్రుల బృందంలో ఒక ఈ అంశంపై చర్చించిన తర్వాత ఎప్పటికప్పుడు మార్కెటింగ్ శాఖ నిర్ణయించినట్లుగా, వ్యయ ధరపై లేదా సబ్సిడీ ధరపై రైతు బజార్ల ద్వారా కూరగాయలవారీగా వాటిని సరఫరా చేయడానికి కూడా మార్కెటింగ్ శాఖ చర్యను చేపడుతున్నది.

2014 సంవత్సరంలో (జూన్ నుండి సెప్టెంబరు వరకు) డీలర్లపై తనిఖీలను నిర్వహించి, సరుకును అక్రమంగా దాచి ఉంచడం, సరుకు వ్యత్యాసం, సంబంధిత లైసెన్సు ఉత్తర్వుల నిబంధనలు, లైసెన్సు షరతులను పాటించకపోవడం పై కేసులను నమోదు చేసి, 465.613 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 1263.909 మెట్రిక్ టన్నుల ధాన్యన్ని 616.262 మెట్రిక్ టన్నులు పప్పు ధాన్యాలను, ఇతర నిత్యావసర సరుకులను స్వాధీనం చేసుకోవడమయింది. మొత్తం రూ. 4.62 కోట్ల విలువగల సరుకులను స్వాధీనం చేసుకోవమయింది.

సంక్షిప్తంగా, నిత్యవసర సరుకుల ధరలు నియంత్రణలో ఉండేలా, పేదవారికి ఎటువంటి ఇబ్బంది కలుగచేయకుండా ఉండేందుకు వీలుగా ప్రభుత్వం అవసరమైన చర్యలన్నింటిని చేపడుతున్నది. ప్రజలకు నిత్యావసర సరుకులను సముచిత ధరలకు అందుబాటులో ఉంచేందుకు వీలుగా ఈ చర్యలను కొనసాగించడ మవుతుంది.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ఎలాబరేట్‌గా ఉంటుంది. పూర్తి సమాచారాన్ని గౌరవ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈరోజు తెలంగాణా రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా పండించే వారికి ధరను అందించడంలో, వినియోగదారులకు సరసమైన ధరలకు అందించడంలో ఈ బాధ్యతను చేపడుతుంది. వీటిని నియంత్రించే విషయంలో రాష్ట్రంలో సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంట్ నోడల్ ఏజన్సీగా పనిచేస్తుంది. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత గతంలోలాగానే ఛీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో మార్కెటింగ్ సెక్రటరీ గారు గానీ, సివిల్ సప్లయ్స్ కమీషనర్ గారు గానీ ఇలా రకరకాల డిపార్టుమెంట్లు కో-ఆర్డినేషన్ చేసుకుని, ప్రతి నెలా సిఎస్‌గారి ఆధ్వర్యంలో ధరలకు సంబంధించి అధికారులందరూ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఎప్పుడైనా, ఏదైనా సరుకు మార్కెట్లో అందుబాటులో లేకుండా ధరలు పెరిగిన సందర్భంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని, అటువంటి సరుకును తెప్పించి, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించే కార్యక్రమం మన రాష్ట్రంలో కొనసాగుతుంది. ఈరోజు ఇక్కడ బియ్యం, పప్పులు, షుగర్, కిరోసిన్ ఇలా 9 వస్తువులను బియ్యంతో సహా కలిపి మన రాష్ట్రంలో గొప్పగా ప్రభుత్వ పంపిణీ ద్వారా అందిస్తున్న విషయం గౌరవ సభ్యులకు అందరికీ తెలిసిందే. ఈ తెలంగాణా రాష్ట్రంలో దాదాపుగా 17,000 పై చిలుకు చౌకధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సరుకులను అందిస్తున్నాం. ఈ రాష్ట్రంలో పండించిన పంటలకు గిట్టుబాటుధర ఇచ్చే విషయంలో కూడా గతంలో లాగా కాకుండా మొట్టమొదటిసారిగా ఎంఎస్‌పి రేటుని అమలుచేయాలంటే, అవసరమైతే మార్కెట్‌లో ఇంటర్‌విన్ కావాలని చెప్పి, రూ.400కోట్లను మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కోసం పెట్టిన విషయం సభ్యులందరికీ తెలుసు. నిత్యావసర వస్తువులను అవసరమైతే కొనిపెట్టి, షార్టేజి ఏర్పడినప్పుడు అందించేందుకోసం కొంత డబ్బును కేటాయించాలని చెప్పి చాలాసార్లు డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ ఆ చర్యలు చేపట్టలేదు. తెలంగాణా రాష్ట్రంలో ఎలా అయితే ఎంఎస్‌పిని అమలుచేయడానికి రూ.400 కోట్లు పెట్టామో, ధరలను నియంత్రించి, పెరగకుండా ఉండే విషయంలో అనుకున్నామో, వాటిని తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికిప్పుడయితే, నిత్యావసర వస్తువుల ధరలు గతంలోలాగానే ఉన్నాయి. రెండు, మూడు పప్పు దినుసుల విషయంలో మాత్రం కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు కొంచెంగా పెరిగిన ఉదంతాలు ఉన్నాయి. బియ్యం ధర కూడా గతంలో ఎలా ఉందో, ఇప్పుడూ అలాగే ఉంది. కూరగాయల విషయంలో డిమాండ్, సప్లయ్ ఆధారంగా ఆ రేట్లు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. అవి కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఈరోజు కొంత కరువు వచ్చిన సందర్భంలో

రాబోయే రోజులలో పప్పుదినుసులకు కొంత షార్టేజి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, వాటి విషయంలో తప్పకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ :అధ్యక్షా, గత 10 సంవత్సరముల కన్నా ముందు కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ఇతరపప్పులు కిలో రూ.25/వ్యా- ఉండేవి. నూనె రూ.38/వ్యా-కి కిలో ఉండేది. గత ప్రభుత్వాల అలసత్వం వల్ల దాదాపుగా అవి రూ.100లకు చేరుకున్నాయి. ప్రస్తుతం మన ప్రభుత్వం వచ్చింది కాబట్టి, నేను సూచించేది ఏమిటంటే, ఇంకా చౌకధరల దుకాణాల సంఖ్యను పెంచే ఆలోచన ఏమైనా ఈ ప్రభుత్వం చేస్తోందా? ఎందుకంటే, పల్లెలు, పట్టణాలలో పేద ప్రజానీకం విద్యుత్ సమస్య మీద ఎంతైతే మాట్లాడుతున్నామో, నిత్యావసర సరుకుల ధరలు కూడా గత 10 సంవత్సరముల కాలంలో పెరిగిన ధరలు, మధ్య దళారులను పోషిస్తున్న సందర్భంలో పప్పు దినుసులు, నూనె, ఉప్పు నుంచి పప్పు దాకా సుమారు13 వస్తువులుంటే తప్ప మన మహిళా సోదరీమణులు మనకు భోజనం పెట్టరు. ఈ 13 వస్తువుల పైన ధరల నియంత్రణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందా? ఈ ప్రభుత్వం ఇంకా పల్లెలలో చౌకధరల దుకాణాలను ఇంకా పెంచడానికి ఏమైనా చర్యలు తీసుకుంటుందా? డీలర్ల విషయంలో గత ప్రభుత్వాలు ఇష్టం ఉన్న రీతిలో ప్రవర్తించాయి. ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బి.సి.లు, మైనారిటీలకు గానీ, జీ.వో. నెం. 35 ప్రకారంగా రిజర్వేషన్ పాటించవలసిన అవసరం ఉంది. కానీ, ఇష్టం వచ్చినట్లు అపాయింట్‌మెంట్ ఇచ్చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది. తెలంగాణా తొలి రాష్ట్రం వచ్చిన సందర్భంలో ఈ వర్గాలకు క్రొత్త చౌకధరల దుకాణాలు ప్రారంభించినప్పుడు ఈ రిజర్వేషన్ పాటించడానికి తగిన చర్యలు తీసుకుంటారా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. గ్యాస్ కనెక్షన్ లేనటువంటి పేదవర్గాల వారు ఎవరైతే ఉన్నారో, వారు కిరోసిన్‌తో వంట చేసుకుంటున్నారు. నాకున్న సమాచారం ప్రకారం గ్రామాలలో అయితే, కిరోసిన్‌ను రెండు లీటర్లు, పట్టణాలలో, మున్సిపల్ కార్పొరేషన్లలో సుమారు ఎనిమిది లీటర్ల వరకు ఇస్తున్నారు. వీటిని కూడా పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉంటే ఆ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. గతంలో రైతుబజార్లు ఓపెన్ చేశారు. ఇప్పుడు కూడా ప్రధానమైన పట్టణాలలో రైతుబజార్లు ఓపెన్ చేసి, వాటి ద్వారా చౌకధరల దుకాణాలు ఒక వైపు, మరొక వైపు రైతుబజార్లను కూడా గ్రామ పంచాయతీలలో ఓపెన్ చేయడం వలన కొంతవరకైనా ధరలను నియంత్రించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకుంటే వాటివివరాలను కూడా తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**11.40 ఉ.** శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లుగా తప్పకుండా రేషన్ దుకాణాలు ఏవైతే ఉన్నాయో, ఇప్పటికే రాష్ట్రంలో 17,163 దుకాణాలున్నాయి. మొన్ననే కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక కొత్త ఆలోచనలు కూడా చేయడం జరిగింది. వాటిలో 500 కార్డులలోపు ఉండే గ్రామాలు, 500 నుంచి 800 కార్డులుండే గ్రామాలు, 800 నుంచి 1000 కార్డులున్న పట్టణాలు, 1000 నుంచి 1200 కార్డులున్న కార్పోరేషన్లు ఈ విధంగా విభజించాలని, ఒకరికి 2 వేలు లేదా 3 వేల కార్డులుండడం, మరొకరికి తక్కువ ఉండడం, ఈ irrationality ఏదైతే ఉన్నదో దానిని rationalize చేయాలనే ప్రతిపాదన చేసుకుంటాము. రెండవ అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే, వాటిని rationalize చేసిన తరువాత మరీ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, మండల హెడ్‌క్వార్టర్స్‌లో కొత్తగా షాపుల డిమాండు ఏర్పడే ఆస్కారం ఉంటుంది కాబట్టి తప్పకుండా కొత్తవాళ్లకు ఇచ్చే ఆలోచన చేస్తాము. మూడవ అంశం ఏమిటంటే, నాకు తెలిసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ గ్రామీణ ప్రాంతాల్లో ఇంతవరకూ అమలుకాలేదు. గౌరవసభ్యులు కోరుతున్నారు కాబట్టి గిరిజన గ్రామాలుంటాయి, ఎట్లయితే గ్రామపంచాయితీలను మనం రిజర్వేషన్లు చేసుకుంటున్నామో అదే పద్ధతిలో పాత వాటిని చేయడం సాధ్యపడకపోవచ్చు కానీ కొత్తగా చేసేవాటికోసం ఇప్పటివరకూ బి.సి.లు ఎంతమంది ఉన్నారు, ఓ.సి.లు ఎంతమంది ఉన్నారు, ఎస్.సి.లు ఎంతమంది ఉన్నారు చూసుకుని ఉన్నవాటిలో ఎస్.సి.లకు ఎన్ని రావాలి, ఎస్.టి.లకు ఎన్ని రావాలి లాంటివి ప్రతిపాదన చేసుకుని రాబోయేకాలంలో అలాంటి ఆలోచనను తప్పకుండా చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని నేను మనవిచేస్తున్నాను.

నేడు కూరగాయల విషయంలో వారు ఒక సలహానిచ్చారు. ఇప్పటికే రంగారెడ్డి, మెదక్ వంటి జిల్లాలలో కూరగాయలను ప్రభుత్వమే కొనుక్కొని బోయిన్‌పల్లి మరియు ఇతర మార్కెట్లలో పెట్టుకొని అమ్మే ప్రయత్నం చేస్తుంది ఆధ్యక్షా. అంతేగాక, ఈ కూరగాయల విషయంలో 15 నుంచి 20 శాతం మాత్రమే మన ప్రాంతంలో పండుతున్నాయి. దాదాపు 85 శాతం కూరగాయల ఉత్పత్తి అంతా కూడా ఇతర రాష్ట్రాలనుంచి వస్తుంది కాబట్టి, ఈరోజు హార్టికల్చర్‌ను ప్రోత్సహించి గ్రీన్‌హౌస్ పథకం క్రింద వెయ్యి ఎకరాల సబ్సిడి ఇచ్చి, దాదాపుగా రూ. 250 కోట్లను సబ్సిడీ రూపంలో రైతాంగానికి అందించి ఇక్కడనే మన కాళ్లమీద మనం బ్రతికే పద్ధతిలో మన ఉత్పత్తులు మనం చేసే విధంగా వాటి ఉత్పత్తి కోసం కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

దాదాపు వెయ్యి ఎకరాలలో అలాంటి వ్యవసాయానికి కూడా శ్రీకారం చుట్టబోతోంది. ఇప్పటికే పట్టణాలలో మరియు కొన్ని ముఖ్యమైన నగరాలలో అమ్మకం కేంద్రాలు ఉన్నవిషయం మీకు తెలుసు. వాటిని మరింత విస్తృతపరిచే విషయంలో, రైతాంగానికి మరింత సౌకర్యం కలిగించే విషయంలో, అదే విధంగా కొనుగోలుదారులకు కూడా సౌకర్యం కలిగించే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే కాలంలో ఈవ్యవస్థను మరింత మెరుగుపరిచే విషయంలో, ప్రజలకు గొప్పగా సేవలందించే విషయంలో అనుసంధానం చేయడానికి మా సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు తప్పకుండా ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, కిరోసిన్ గురించి మీకు తెలుసు. గ్యాస్ కనెక్షన్లు ఎట్లెట్లా పెరుగుతాయో అట్లానే కిరోసిన్‌ను విత్‌డ్రా చేసుకుంటారు. నూటికి 50 శాతం మహిళలే ఉంటారు కాబట్టి, వంటగదిలో ఎన్ని ఇబ్బందులున్నాయో వారికి తెలుసు కాబట్టి వారికి మరింత సౌకర్యం కలిగించాలని గతంలో 19 లక్షల గ్యాస్ కనెక్షన్లకు పైగా ఉన్నాయి. వీటిని పెద్ద ఎత్తున ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఒకవేళ అది కనుక జరిగితే మరింత కిరోసిన్ కోటా తగ్గిపోయే ఆస్కారముంటుంది. కాబట్టి కేంద్రం ఎప్పుడూ కూడా కిరోసిన్ కోటా అనేది గ్యాస్ కనెక్షన్ల మీదనే ఆధారపడి ఉంటుంది కాబట్టి, కిరోసిన్ మీద వండుకోవడం శ్రేయస్కరం కాదు కాబట్టి దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు లక్షలాదిగా ఇచ్చే ఆలోచన ఉంది. ఆ ప్రశ్న కూడా ఇప్పుడు రాబోతుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ వి.గంగాధర్ గౌడ్: అధ్యక్షా, ఉల్లిపాయల మీద రైతులకు రూ.8 లు కూడా గిట్టుబాటు ధర రావడం లేదు. కానీ, దళారులు మాత్రం బ్లాక్‌మార్కెట్‌లో నిల్వ చేసుకుని ధర పెరిగినపుడు బయటకు తీసుకువచ్చి మార్కెట్‌లో రూ. 25 లు, రూ. 30 లు, రూ.40 లు, గత సంవత్సరం అయితే రూ. 80లకు కూడా ఒక కిలో ఉల్లిపాయలను అమ్మినటువంటి పరిస్థితి ఉంది. ఉల్లిగడ్డ ప్రధానమైన అంశం. నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. మార్కెట్ కమిటీలలో గోదాములను నిర్మాణం చేసి ఆ ఉల్లిగడ్డను నిల్వచేసే కార్యక్రమం గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా అని నేను మంత్రిగారిని తమరిద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకరరావు: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో దాదాపు 17,000 fair price shops ఉన్నాయని చెప్పారు. అవి మాత్రమే కాక ఇంకా అదనంగా వాటిని పెంచడానికి ఆలోచన చేస్తున్నామని అంటున్నారు. ఉన్నవాటిని మనం కాపాడుకుంటే చాలు. ఉన్న fair price shops కు వచ్చే కమీషన్‌ను మనం చూస్తే, దానితో వారు బ్రతకడానికి కష్టమయ్యే పరిస్థితి ఉంది. ఉదయం నుంచి రాత్రివరకూ రేషన్ షాపులు తెరచి ఉంచి ప్రజలకు మేమెంతో సేవ చేస్తున్నాము కానీ మాకు రావలసిన కమీషన్ రావడం లేదని వారు ఎప్పటినుంచో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరొక అంశం, కిరోసిన్ కోటా గురించి పెద్దలు సభలో మాట్లాడుతూ ఉన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ ఇచ్చినపుడల్లా మనకు కిరోసిన్ కోటా తగ్గిపోతూ ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో దీపం పథకం అని సంతోషంగా వారు తీసుకుంటున్నారు కానీ గ్యాస్ రీఫిల్లింగ్ కోసం డీలర్ వద్దకు పోవాలంటే సుమారు 50 కిలోమీటర్లు, 60 కిలోమీటర్లు పోవడానికి వారికి వీలు కాదు కాబట్టి వారికి కమ్యూనికేషన్ లేదు కాబట్టి వారికి వచ్చే కోటా కూడా కట్ అయిపోతోంది. గ్యాస్ రావడం లేదు. కాబట్టి దీనికి, దానికి లింక్ ఎందుకు పెడతారు? దయచేసి ఒక యూనిఫార్మ్‌గా కిరోసిన్ కోటా చేయండి. ఈరోజు రూరల్ ఏరియాలో 2 లీటర్లు, అర్బన్ ఏరియాలో 4 లీటర్లు ఇస్తామని అంటున్నారు. ఈ disparity ఎందుకు? రాష్ట్రమంతా కూడా ఒకే రేటు ఉంది. అందరికీ ఒకే కోటా ఇవ్వండి. అర్బన్‌కు ఎక్కువ, రూరల్‌కు తక్కువ, గ్యాస్ ఉన్నవారికి తక్కువ కాకుండా దీనికోసం మీరు ఏదైనా ఆలోచన చేస్తున్నారా? గత ప్రభుత్వం అదనంగా 10 వేల లీటర్ల కావాలని పెట్రోలియం శాఖా మంత్రికి లెటర్ రాయడం జరిగింది. దానిపై ప్రభుత్వం ఏమి చేస్తుందో మంత్రిగారు వివరించాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో కూరగాయలను పండించే అవకాశం తక్కువగా ఉందని ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. దానిని ప్రోత్సహించడానికి గ్రీన్‌హౌస్‌కు ఎక్కువగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామనే మాట చెప్పడం జరిగింది. మా మంత్రిగారిది కూడా కరీంనగర్ జిల్లా. కరీంనగర్ నుంచి హైదరాబాదు వస్తుంటే ప్రజ్ఞాపూర్ దాటిన తర్వాత అక్కడ వేలాదిమంది కాయగూరలు అమ్ముకునేవారున్నారు. గతంలో ఒకసారి వారు రోడ్డుమీద ఉండడం వల్ల పెద్ద ప్రమాదం జరిగి సుమారు 6 మంది చనిపోవడం జరిగింది. కాబట్టి కూరగాయలు పండించి అమ్ముకునే అవకాశం లేనటువంటి పరిస్థితి ఉంది. అక్కడ కూరగాయలు అమ్ముకునే వారి పరిస్థితి గురించి వారు కూడా రోజూ చూస్తూనే ఉంటారు. కాబట్టి వారికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన సదుపాయం ఏర్పాటుచేసేటటువంటి అవకాశం ఉన్నదా? ఎన్ని ఇబ్బందులున్నా కూరగాయలు పండించి వాటి మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల నేడు వ్యవసాయదారులంతా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి వారికి సరైనటువంటి మార్కెటింగ్ సదుపాయం మెరుగుపరిచే

విధంగా ఏదైనా సదుపాయం చేస్తారా అనే విషయం గురించి మంత్రిగారిని నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, జూన్ మాసంలో ఉల్లిపాయల కొరత వచ్చింది. దాదాపు రూ. 30 లు నుంచి రూ. 50 లు ధర పలుకుతున్న సందర్భంలో ప్రభుత్వం intervene అయి 1708 క్వింటాళ్ల ఉల్లిపాయలను దిగుమతి చేసుకుని తెలంగాణ ప్రాంతంలో రూ. 14 ల నుంచి రూ. 22 లకు అందించడం జరిగింది. నేడు కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో "మన కూరగాయలు" అనే పథకాన్ని కూడా మేము ప్రవేశపెట్టబోతున్నాము. దానిద్వారా ఇక్కడుండే ఉత్పత్తిదారులు ఎవరైతే ఉన్నారో వారే నేరుగా అమ్ముకునే విధానానికి ప్రభుత్వం ప్రోత్సహించాలని కూడా నిర్ణయించింది. అదేవిధంగా, మా సుధాకర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కరీంనగర్ నుంచి వస్తుంటే గజ్వేల్ దాటకముందు రోడ్లమీదనే కూరగాయలు అమ్ముకునే పద్ధతి ప్రారంభమవుతుంది. ఇప్పటికే ఒంటిమామిడిలో పెద్ద మార్కెట్ ఉంది. అంతకుముందు అది రోడ్డుమీదనే ఉండేది. అది కొంచెం లోపలకు పోయింది. తప్పకుండా, ఎక్కువ కూరగాయలు ములుగు ప్రాంతంనుంచి వస్తాయి కాబట్టి అలాంటివారికోసం కూడా ఇలాంటి ఇబ్బందిరాకుండా ప్రభుత్వ ఆలోచించి తగు చర్య తీసుకుటుందని నేను మనవిచేస్తున్నాను.

కిరోసిన్ విషయానికి వస్తే, కిరోసిన్ అనేది మనం రాయడమే. ఇప్పటికే మీరు చూస్తున్నారు, కేంద్రం రకరకాల కారణాలను చూపి వారిచ్చే సబ్సిడీలను తగ్గించుకుంటూ వస్తున్నారు. పామోలిన్ ఆయిల్ విషయంలో ఇంతకుముందు ఉన్న సబ్సిడీని మొత్తం తీసేసింది. కిరోసిన్ విషయంలో కూడా గ్యాస్ కనెక్షన్లు మేము ఇన్ని ఇచ్చియున్నాము కాబట్టి కిరోసిన్ కోటా ఆటోమేటిక్‌గా తగ్గిపోతుందని అంటూ ఉంది. భవిష్యత్తులో మనం ఎక్కువ ఇచ్చుకునే ఆస్కారం ఉంది కాబట్టి కిరోసిన్ కోటా కేంద్రం ఇస్తుందన్న విశ్వాసం లేదు. అయినా, తప్పకుండా మన రాష్ట్రప్రభుత్వపరంగా కేంద్రానికి ఉత్తరాలు రాసి, ఎక్కువ కోటా రాబట్టుకునే ప్రయత్నం చేస్తాము. గ్రామీణ ప్రాంతాలలో పిడకలో, కట్టెలో దొరికే ఆస్కారముంది. పట్టణ ప్రాంతాల్లో అవి దొరికే ఆస్కారం లేదు కాబట్టి పట్టణ ప్రాంతాల్లోనే పేదరికం ఎక్కువగా ఉండే ఆస్కారముంది. నేడు దీపాలు వెలిగించుకునే పరిస్థితి చాలా తక్కువగా ఉంది. అలాగే ఎక్కడైతే లైట్లు లేని గిరిజన ప్రాంతాలున్నాయో వాటిగురించి తప్పకుండా ఆలోచన చేస్తాము.

మిస్టర్ చైర్మెన్: ప్రశ్న నెం. 86 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమైనది.

## శ్రీ జోగులాంబ ఆలయ అభివృద్ధి

ప్రశ్న నెం 287 (37)

శ్రీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్‌లోని శ్రీజోగులాంబదేవి దేవాలయాన్ని పభుత్వం పర్యాటక దేవాలయ కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికల వివరాలు ఏమిటి?

గౌరవనీయ ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ గారు (గౌరవనీయ ముఖ్యమంత్రి గారి తరఫున)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఈ దేశంలో మొత్తం 18 శక్తిపీఠాలు ఉన్నాయి. వాటిలో తెలంగాణలో ఉన్న ఏకైక శక్తి పీఠం అలంపూర్‌లోని శ్రీ జోగులాంబ ఆలయం. ఈ దేవాలయం దాదాపు 9.09 ఎకరాలలో ఏడవ శతాబ్దంలో ర్మించబడింది. ఈ దేవాలయం భారత పురావస్తుశాఖ మరియు తెలంగాణ పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఉంది. ఈ కార్యక్రమాలన్నీ కూడా వారి ఆధ్వర్యంలోనే చేపడతారు. ఈ మధ్యకాలంలో జోగులాంబ గుడి పునర్నిర్మాణం చేసిన సందర్భంలో భారత ప్రభుత్వం వారి అనుమతితోనే చేపట్టడం జరిగింది. ఈరోజు స్థానికంగా మళ్లీ కొన్ని మరమ్మతులు చేయాలని, మరికొన్ని సదుపాయాలు కల్పించాలని భావించడం జరుగుతోంది కాబట్టి ప్రసాదవిక్రయ కేంద్రాల కోసం రూ.4 లక్షలు, క్యూ లైన్ల నిర్మాణం కోసం రూ. 2.60 లక్షలు, ఇనుపకంచె కోసం రూ. 2 లక్షలు, యోగశాల కోసం రూ.6 లక్షలు, భక్తుల వసతి సౌకర్యం కోసం రూ.4.70 లక్షలు, యోగనరసింహస్వామి దేవాలయంకోసం రూ. 1.60 లక్షలు, దాదాపు రూ. 20.90 లక్షలతో దేవాలయంలో కొన్ని modifications చేయాలని భావించడం జరిగింది. గతంలో ఏ విధంగా అయితే వారి అనుమతి తీసుకుని కార్యక్రమాలు చేపట్టినామో ఈసారి కూడా వారి అనుమతితో ఈ కార్యక్రమాలు అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వుంది. ఈ దేవాలయంలో గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన ఆదాయ వ్యయాల వివరాలు చూస్తే, రూ. 5,01,24,692 ల ఆదాయం కాగా, రూ. 4,80,57,045 లు

వ్యయం అయింది. కాబట్టి, ఈ దేవాలయం మిగులుతో నడుస్తోంది. అన్నింటికంటే ముఖ్యమైన అంశం, ఈ దేవాలయం కృష్ణానది ఒడ్డున మన రాష్ట్ర బార్డర్‌లో ఉంటుంది. ఇక్కడ గొప్పగా పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశముంది. గత ప్రభుత్వాలు ఈ దేవాలయ గొప్పతనాన్ని గుర్తించడంలో, దానిని అభివృద్ధి పరచడంలో నిర్లక్ష్యం ప్రదర్శించాయి కాబట్టి ఈ దేవాలయాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దాలని మరియు టూరిజం స్పాట్‌గా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తప్పకుండా సభ్యులు కోరినట్లు జోగులాంబ దేవాలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి: దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అష్టాదశ శక్తిపీఠాలలో మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక ఆలయం శ్రీ జోగులాంబ దేవి ఆలయం. అది ఎంతో పురాతనమైనది, ప్రాముఖ్యమైనది శక్తివంతమైనది. ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ఆలయానికి సంబందించిన భూములను కాపాడి, శాశ్వతమైన ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మొన్ననే పురావస్తుశాఖవారి తవ్వకాలలో దొరికిన పవిత్రమైన విగ్రహాలను కాపాడి, ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తూ అలాగే ఇది తుంగభద్రానది ఒడ్డునుఒక ఆహ్లాదకర వాతావరణంలో ఉన్నది దీనిని పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దాలి పాపికొండలని మించేవిధంగా బోటింగ్‌వసతి కల్పించాలి యాత్రికులను ఆకర్షించేవిధంగా ఈప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిచేయాలని మీద్వారాప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ జోగులాంబ దేవాలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధిచెందింది ఆలయప్రాంగణం అంతా పురావస్తుశాఖ ఆధీనంలోవుంది. కానీ ఆలయాపక్కన టూరిజంస్పాట్‌గా అభివృద్ధిచేసుకునే అవకాశం వుంది తుంగభద్రా నది ఒడ్డునవుందికాబట్టి భక్తులే కాకుండా, పర్యాటకులుకూడా ఎక్కువగా వస్తుంటారు. అక్కడవారికి ఉండడానికి గాని, నిలబడడానికిగాని, భోజనానికిగాని ఎలాంటి వసతులు లేకపోవడంవలన వారు వెంటనే తిరిగిపోతుంటారు అధ్యక్షా. అక్కడ ప్రస్తుతం వున్న అతిథి గృహానికి మంచి వసతి కల్పించాలని అలాగే అక్కడ స్టాఫ్‌ని పెంచాలని, మంచి బోజనవసతి కూడా కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి. ఈ జోగులాంబ దేవాలయం కర్నూలు పట్టణానికి దగ్గరగా వుంది అధ్యక్షా. తుంగభద్రానది ప్రవహిస్తుఉంటుంది కాబట్టి ఇక్కడ బోటుషికారు ఏర్పాటుచేయవలసిన అవసరం వుంది ఈ పుణ్యక్షేత్రానికి భారతదేశంమొత్తంనుంచి పర్యాటకులు వస్తుంటారు. కానీ ఆ యాత్రికులకు సరైన సౌకర్యాలు లేవు అయినప్పటికి, కోట్లరూపాయల ఆదాయంవుంది కాబట్టి నేను కోరేది ఒకటే అధ్యక్షా పర్యాటకకేంద్రంగా మార్చే ప్రతిపాదనఉన్నదా అంటే లేదు అన్నారు అధ్యక్షా. ఇది సరిఅయిన జవాబు మాత్రం కాదుఅధ్యక్షా. ఇట్లా ఇవ్వకండి పర్యాటక కేంద్రంగా అక్కడ సరైన సదుపాయాలు లెవు. కాబట్టి ఆ సదుపాయాలు సక్రమంగా చేసేటట్లుగా యాత్రికులు అందరూ అక్కడకు వచ్చేటట్లుగా, జోగులాంబ దేవాలయం ప్రశస్తమయినది కాబట్టి ఆ రకంగా పర్యాటకకేంద్రంగా మార్చినటయితే, ఈరోజు తిరుపతి క్షేత్రానికి ప్రజలు వెళుతున్నట్లుగా, జోగులాంబ దేవాలయానికి కూడా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ రకంగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, సభ్యులు కోరినట్లుగా ఆ రకమైన చర్యలు ,చేపట్టడం జరుగుతుంది గతంలోమేము ఆ జిల్లాలో జోగులాంబ గుడిలో పూజలు నిర్వహించి, కెసిఆర్‌గారి నాయకత్వంలో ఆర్‌డిఎస్ ప్రాంతంలో కాలవగుక, పొలాలకి నీరురావడంలేదని వందల కిలోమీటర్లు పాదయాత్రచేసి, మరియు తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఉద్యమం చేసినప్పుడు, మమ్మల్ని మహబూబ్‌నగర్‌లో అరెస్టు చేసి, ఆ దేవాలయ ప్రాంతం దగ్గరలో నిర్బందించి, కోర్టులో హాజరుపరిచారు గౌరవసభ్యులు చెప్పినట్లు ఆ ప్రాంతాన్ని కొండగట్టులాగా అభివృద్ధి చేసి, మంచి పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దుతాము. ఇక్కడ మంచి ఆదాయం కూడా ఉంది దేవాలయానికి 425 ఎకరాల భూమి వుంది అక్కడ పనిచేసేవారికి ఇనాం కింద 54 ఎకరాల భూమికూడా వుంది కానీ స్టాఫ్ కొరత వుంది. తప్పకుండా ఆ పాత సంప్రదాయానికి చరమగీతంపాడి, కొత్త సంప్రదాయాన్ని ఏర్పాటు చేస్తాం అధ్యక్షా.

**12.00 మ.**

## దీపం పథకం

ప్రశ్న నెం. 70 (40)

సర్వశ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, బి.వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని దీపం పథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ పథకం వలన లబ్ధిపొందుతున్న కుటుంబాల సంఖ్య ఎంత?

ఇ) ఇప్పటివరకు వర్తింపు చేయని కుటుంబాలకు క్రొత్త కనెక్షన్లను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయులైన ఆర్థిక & ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్)

అ) అవునండీ.

ఆ) 19,84,921

ఇ) క్రొత్త దీపం కనెక్షన్ల మంజూరు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, దీపం కనెక్షన్లు 19,84,921గా రికార్డులలో ఉన్నప్పటికీ చాలామంది పేదలు రకరకాల కారణాల వల్ల ఉపయోగించుకోలేని మాట వాస్తవం. గ్రామీణ ప్రాంతాల్లో వెనకటిలాగా కంచెలు, గుట్టలు లేవు. దానితో సాంప్రదాయకమైన కట్టెలన్నీ కూడా కనుమరుగైపోతున్నాయి. అక్కడ వంట వండుకోవాలంటే ఎంతో కష్టమైపోతోంది. మహిళలు సమాజంలో సగభాగం అనే గొప్పలు చెప్తున్నప్పటికీ వాళ్ళగురించి ఆలోచించడంలో ఏనాడూ కూడా బాధ్యతాయుతంగా ప్రభుత్వాలు వ్యవహరించడంలేదు. 19,84,921 కనెక్షన్‌లకు తోడుగా, ఈ ఐదు సంవత్సరాల కాలంలో సరిపోయే పద్ధతిలో తెలంగాణలోని పది జిల్లాలలోని 199 నియోజకవర్గాలలో గ్యాసు కనెక్షన్‌లు ఇవ్వడానికి మేము నిర్ణయించుకున్నాము. నేను సివిల్ సప్లైస్ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న సంతోషంలో మహిళలకు కూడా ఒక గిఫ్ట్ ఇచ్చి వాళ్ళను సంతోషపెట్టాలనే ఉద్దేశంతో గతంలో లేకపోయినా, ఆర్థిక సంవత్సరం ఇంకా నాలుగు నెలలో ఉన్నప్పటికీ, మా గౌరవ ముఖ్యమంత్రిగారిని కన్విన్స్ చేసి మొట్టమొదటిసారిగా రూ.100 కోట్లను దీనికోసం పెట్టాము. ఒక్కొక్క గ్యాస్ కనెక్షన్ కాస్ట్ రూ.1600. గ్యాస్ సిలెండర్, రెగ్యులేటర్ మనమే ఇస్తాము. అలాగే లబ్ధిదారులు వారికి నచ్చిన ఐ.యస్.ఐ మార్క్ ఉన్న గ్యాస్ స్టవ్‌ను కొనుక్కునే ఆస్కారం ఉంటుంది. పది లక్షల కనెక్షన్‌లు ఇవ్వాలనుకుంటే రూ.1060 కోట్లు ఖర్చయ్యే ఆస్కారముంది. అన్ని కనెక్షన్‌లిస్తే కొంత సాచ్యురేషన్ వచ్చే ఆస్కారముంటుంది. అయినా వచ్చే సంవత్సరమే పదిలక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ప్రస్తుతమున్న 19,84,921 కనెక్షన్‌లకు అదనంగా పేద ప్రజానీకం కోరిక మేరకు వచ్చే సంవత్సరంలో పది లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని గౌరవ మంత్రివర్యులు చాలా వివరంగా చెప్పడం చాలా సంతోషదాయకమైన విషయం. వారికి నేను ఈ సభాముఖంగా అభినందనలు, కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నాను. ఒక మంచి సదుద్దేశంతో ప్రవేశపెట్టినటువంటిది ఈ పథకం. కట్టెలపొయ్యిమీద వంట చేయడం వల్ల పేదవాళ్ళ ఆరోగ్యం దెబ్బతింటోంది. కాబట్టి మండల హెడ్‌క్వార్టర్‌లో కానీ, పెద్ద పెద్ద గ్రామాలలో చిన్న చిన్న డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలను ఏర్పాటుచేస్తే లబ్ధిదారులకు అనుకూలంగా ఉండడమేగాక పేదవర్గాలు లబ్ధిపొందడానికి దోహదమవుతుంది. కనుక ఆ ఏర్పాటు చేయాల్సిందిగా నేను గౌరవ మంత్రిగారికి తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వంలో కూడా పౌరసరఫరాల శాఖామంత్రి కరీంనగర్ జిల్లాకు చెందినవారే. కరీంనగర్ జిల్లా కోహెడ మండలం, పోరెడ్డి పల్లి గ్రామంలో పది దళిత కుటుంబాలున్నాయి. ఆ దళిత కుటుంబాలకు దీపం పథకం కింద గ్యాసు కనెక్షన్ మంజూరు చేయమని మేము గత ప్రభుత్వంలో కూడా పౌరసరఫరాలశాఖా మంత్రిగారికి విజ్ఞాపన ప్రతాలిచ్చాము. అయితే ఇప్పటివరకూ మంజూరు అయినట్టుగా కానీ, రిజెక్టు అయినట్టుగా కానీ ఎటువంటి సమాచారంలేదు. కనీసం ఇప్పటికైనా దళితులకు, గిరిజనులకు ఈ దీపం పథకం కింద ఏమైనా రిజర్వేషన్లు ఉంటాయా? లేక ఎవరు పైరవీ చేసుకుంటే వారికే ఇస్తారా? అనే విషయాన్ని, అలాగే గ్యాస్ కనెక్షన్ తప్పకుండా ఇస్తున్నామనే ఒక మాటను మా తెలంగాణ మార్కు కలిగిన పౌర సరఫరాల శాఖామంత్రిగారు చెప్తారని ఆశిస్తున్నాను. దళితులు, గిరిజన కుటుంబాలు ఎంతమందైతే దరఖాస్తు చేశారో వారికి ప్రాధాన్యతా క్రమంలో మంజూరు చేసే అవకాశముందా లేదా స్పష్టపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లు మంచి ప్రశ్న లేవనెత్తిండు. కనెక్షన్‌లు ఇవ్వడంతోటే సరిపెట్టవద్దు. గ్రామీణ ప్రాంతంలో సరఫరా సక్రమంగా లేదనేది వాస్తవం. మొన్ననే ఆయిల్ కంపెనీలకు సంబంధించిన వాళ్ళనంతా పిలిపించుకుని రెండు, మూడుసార్లు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించాము. ఎక్కడెక్కడైతే వాళ్ళ మోతాదుకు మించిన కనెక్షన్‌లు ఉన్నాయో, అలాంటి వాటిని తప్పకుండా తగ్గించమనీ, ఒక గ్యాస్ ఏజెన్సీకి నెలలో ఎంతమందికి సప్లై చేయగలిగే సత్తా ఉంటుందో అంతే చేద్దామని చెప్పడం జరిగింది. ఒక్కటే గ్యాస్ ఏజెన్సీ ఉండి, కొన్ని వేల కనెక్షన్లుండడం వల్ల ఒక్కొక్క మండలంలో మోయలేనంత భారముండి సరఫరా చేయలేకపోతున్నాము. కాబట్టి తప్పకుండా గ్రామీణ ప్రాంతాల్లో కానీ, మండల ప్రాంతాల్లో కానీ, ఇక్కడ కానీ వాటిని రేషనలైజ్ చేయాలని నిర్ణయించాము. ఇప్పుడున్న గ్యాస్ ఏజెన్సీలు, వాళ్ళు ఇవ్వగలిగిన కనెక్షన్‌లు నిర్ధారించుకుని, అవసరమైతే కొత్త ఏజెన్సీలను ఇచ్చుకుని, లబ్ధిదారులందరికీ సులభంగా గ్యాస్ కనెక్షన్లు

అందేటట్లుగా ప్రయత్నం చేయాలనే నిర్ణయాన్ని ఇప్పటికే తీసుకున్నాము. ఆ దిశగా చర్యలు చేపడుతున్నాము.

రెండవ అంశమేమంటే ఇవాళ ఏ పార్టీవారో, ఏ నాయకుడో కోరకముందే తెలంగాణ ప్రభుత్వానికి ఆడబిడ్డలయొక్క ఆక్రందన తెలుసుకాబట్టే బాధ్యతతోటి ఒకే సంవత్సరం పది లక్షల కన్షెక్షన్‌లు ఇస్తున్నామంటే ఇదొక హిస్టరీ, ఇదొక రికార్డు. గతంలోని 19 లక్షలతోపాటు, ఇప్పుడిచ్చే 10 లక్షలు కలిపితే ఆల్మోస్ట్ 30 లక్షలవరకు అవుతుంది. గతంలో సెలక్షన్ తప్పుగా జరిగిన మాట వాస్తవమే. అందుకే గ్యాస్ కన్షెక్షన్ ఇప్పటికీ లేకుండా ఉన్న వాళ్ళకే ఈ దీపం పథకం వర్తించేలా నిబంధన పెడుతున్నాము. అలాగే పార్టీ, కార్యకర్తలు, నాయకులని కాకుండా ఖచ్చితంగా పేదవాళ్ళకే ప్రాధన్యత ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నాము. దానిని తు.చ తప్పకుండా మేము అమలు చేస్తాము. అయినా అమలుచేయించే బాధ్యత కూడా మనందరిమీదా ఉందని మనవి చేస్తున్నాను.

మా సుధాకరన్నకు పది కన్షెక్షన్‌లు కాదు. తన ఊరికి ఎన్ని కన్షెక్షన్‌లు కావాలో అన్ని కన్షెక్షన్‌లు తప్పకుండా ఇస్తాం. మా కమీషనర్‌గారు కూడా ఇక్కడున్నారు. మళ్ళీ మీకు స్టాటిస్టిక్స్ ప్రొడ్యూస్ చేస్తాను. 10 లక్షల కన్షెక్షన్‌లు కనుక ఇస్తే సాచ్యురేషన్ వచ్చే ఆస్కారం ఉందని అనుకుంటున్నారు. సాచ్యురేషన్ రాకపోతే సాచ్యురేషన్ చేయడమే తెలంగాణ ప్రభుత్వ ఎజెండాగా ఉంటుంది. దానికోసం ఆలోచన చేయకండి. ఎప్పుడైనా సివిల్ సప్లైస్ డిపార్టుమెంట్ కనుక ఈ నిర్ణయం తీసుకుని అమలుచేయాలంటే ఫైనాన్స్ డిపార్టుమెంట్ అంగీకరించకపోయేది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ కూడా మా దగ్గరే ఉంది. రెండూ లింకప్ అయి ఉన్నాయి. ప్రతి కుటుంబానికి అవసరమైన గ్యాస్ కన్షెక్షన్ విషయంలో మా ముఖ్యమంత్రిగారు కూడా పాజిటివ్‌గా ఉన్నారు కాబట్టి తు.చ తప్పకుండా సాచ్యురేషన్ మోడ్‌లో అమలుచేసి తీరుతాం.

### జి.హెచ్.ఎమ్.సి పరిధిలో కల్లు దుకాణాలు

ప్రశ్న నెం.140 (31)

సర్వశ్రీ ధర్మపురి శ్రీనివాస్, ఎం.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.రంగారెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) జిహెచ్ఎంసి పరిధులలో కల్లు దుకాణాలను తిరిగి ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, జంట నగరాల చుట్టుప్రక్కల తాటిచెట్లు లేనందువల్ల కల్లును ఏ విధంగా సేకరించడ మవుతుంది?

ఇ) నకిలీ కల్లు విక్రయాన్ని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి; పాఠశాలలు, నైవాసిక ప్రాంతాలు, దేవాలయాలు మున్నగువాటి సమీపంలో కల్లు దుకాణాలను ప్రారంభించడానికి సంబంధించిన నియమావళి ఏమిటి?

గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ టి.పద్మారావు)

అ) అవునండీ.

ఆ) తెలంగాణ రాష్ట్రంలో లభ్యంగా ఉన్నట్టి రేషన్ అంటే ; చెట్లు (ఖర్జూరం/తాటి)ను

ప్రతిపాదిస్తూ కల్లు దుకాణాలను ఏర్పాటు చేయడమవుతుంది.

ఇ) 2007, ఆంధ్రప్రదేశ్ కల్లు నియమావళిలోని 16 & 27 నియమం ప్రకారం లైసెన్సుదారుడు కల్తీలేని కల్లును విక్రయించాలి. క్రమబద్ధంగా తనిఖీలు నిర్వహించి, కల్తీ కేసులను కనుగొనడ మవుతున్నది. 1968, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టంలోని 37 & 37 (ఎ) విభాగం క్రింద లైసెన్సుదారులు/నేరస్తులపై దండనా చర్యను చేపట్టడమే కాకుండా లైసెన్సులను రద్దు చేయడమవుతున్నది.

2007, ఆంధ్రప్రదేశ్, ఆబ్కారీ (కల్లును అమ్మడానికి లైసెన్సు మంజూరు, లైసెన్సు స్థితి, ఆబ్కారీ చెట్లనుండి కల్లు తీయడం) నియమావళిలోని 8వ నియామకం ప్రకారం, లైసెనుగల కల్లు దుకాణాలు, ప్రార్థనా స్థలాలు, విద్యా సంస్థలు, కార్మిక కాలనీలు మున్నగు ప్రదేశాల నుండి కనీసం 100 మీటర్ల దూరంలో ఉండాలి.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ః అధ్యక్షా, నాకు అవకాశమివ్వండి. ఒక్క ప్రశ్న ముందుగా అడుగుతాను. దానికి వచ్చిన జవాబును బట్టి ఇతర అనుబంధ ప్రశ్నలు వేస్తాను. ఏ ఉద్దేశంతో హైదరాబాద్ నగరంలో కల్లు దుకాణాలు ప్రారంభం చేయాలని నిర్ణయం తీసుకున్నారు? ఆ ఉద్దేశాన్ని చెప్తే దానిని బట్టి నేను వేరే ప్రశ్నలు అడుగుతాను.

శ్రీ టి.పద్మారావు ః అధ్యక్షా, గత ప్రభుత్వం ఏ ఉద్దేశం పెట్టుకుని కల్లు దుకాణాలు రద్దు చేసిందో మాకైతే తెలియదు కానీ, ఈ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50,000 మంది కుల వృత్తి దారులైన గౌడజాతి జీవించే విధంగా మా ప్రభుత్వం పసే గీత కార్మికులకు, గౌడజాతికి మేలు చేసే విధంగా మూసివేయబడ్డ సొసైటీలను తిరిగి ప్రారంభించడం జరుగుతుందని మా పార్టీ అధ్యక్షుడు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చెప్పడం జరిగింది. అదృష్టంకొద్దీ మా టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చింది. కనుక హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో మూసివేయబడ్డ 103 కల్లు దుకాణాలను తిరిగి ప్రారంభించడం జరుగుతుందని కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలియ చేస్తున్నాను.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : అధ్యక్షా, ఇదివరకు ఎందుకు మూసివేయబడ్డాయో నేను దాంట్లోకి పోదలచుకోలేదు. పోతే మళ్లా అది ఇంకో తీరవుతుంది.

(అంతరాయం)

డైరెక్షన్స్ మీరు నాకు ఇవ్వాల్సింది కాదు. మేము అడగాలి. జవాబు ఏమి ఇవ్వాలనేది మీరు చూడండి. అయితే ఏ కారణాలవల్ల మూయబడ్డాయో అవి మంత్రిగారికి తెలుసు. ఈ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ఇప్పుడు ఇస్తున్నారు. దానికి మేము వ్యతిరేకంకాదు. గీత కార్మికులను ప్రోత్సహించడం, వారికి కావలసిన సహకారాన్నందించడానికి నేను ఎన్ని విధాలుగా గీత కార్మకులకొరకు కొట్లాడినానో పద్మారావుగారికి బాగా తెలుసు. మిమ్మల్ని ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. ఈయొక్క నిర్ణయం వల్ల గీత కార్మికులు ఖచ్చితంగా లబ్ధిపొందుతారా? లేకపోతే పెద్ద కాంట్రాక్టర్లు బినామీ పేరుమీద షాప్స్ తీసుకుని వాళ్ళ కంట్రోల్‌లో పెట్టుకుని వారి లబ్ధి కొరకు జరుగుతున్నదా అనేది తెలియజేయండి. నేను కాంప్లికేటెడ్ అంశాలకు పోదలచుకోలేదు. జిల్లాలలో కూడా ఈ రకంగానే జరుగుతున్న దృష్ట్యా నిజమైన గీత కార్మికులకు లబ్ధి చేకూరేలాగా ఈయొక్క కార్యక్రమాన్ని నడిపిస్తామనే హామీ ప్రభుత్వం నుండి ఖచ్చితంగా రావాలి. ఇదెవరో ముగ్గురు, నలుగురు పెద్దమనుష్యుల చేతులలోకి పోతే మటుకు గీత కార్మికులకు అన్యాయం జరుగుతుంది. గీతకార్మికులకు ఇంకా అనుకూలమైన, అవసరమైన కార్యక్రమాలను చేపట్టినా మేము అభినందిస్తాము కానీ, అవి అన్నీ ఖచ్చితంగా వారికే చెందాలి. ఆ రకంగా మీరు హామీ ఇయ్యగలుగుతారా?

శ్రీ టి.పద్మారావు : గౌరవ ప్రతిపక్షనాయకులు అపారమైన అనుభవముండి ఈ మాటలు చెప్తున్నారు. మీరు చెప్పింది వాస్తవమే. గతంలో చాలామంది బడా కాంట్రాక్టర్లు ఆ విధంగా చేసేవారు. ఈ సభలో వారి పేర్లు వద్దు అధ్యక్షా. కొన్ని పదుల సంఖ్యలో సొసైటీ దుకాణాలు తీసుకుని, వాళ్ళే కల్లు సొసైటీలు నడపడం ఖచ్చితంగా జరిగింది. ప్రస్తుతం ఆ జాతికి చెందిన సంబంధిత మంత్రిగా నాకు కూడా దీంట్లో చాలా విషయాలు బాగా తెలుసు. ఈ ప్రభుత్వంలో మాత్రం నేను ఆబ్కారీ శాఖ మంత్రిగా కల్లు దుకాణల గురించి నిర్ణయం తీసుకున్న తరువాత సుమారు 200 నుండి 250 మంది యువకులు తమకు కూడా హైదరాబాద్‌లో ఉన్న 103 కల్లు సొసైటీలకు సంబంధించిన ఈ వ్యాపారంలో భాగస్వామ్యం కల్పించాలని రెప్రజెంటేషన్స్‌ను ఇవ్వడం జరిగింది. ఖచ్చితంగా గౌరవ సభ్యుల సూచనలను అమలుచేస్తామనీ, పాటిస్తామనీ తెలియజేస్తున్నాను. ఏ గీత కార్మికుల సొసైటీ ఉందో వారికే ఈ షాప్స్ అలాట్ చేస్తాము. ప్రభుత్వం ఇస్తామని చెప్పిన తరువాత కూడా ప్రస్తుతానికి మాత్రం 103 సొసైటీలన్నింటిలోనూ స్థలాలు లేనందువల్ల కేవలం 47 సొసైటీలవాళ్ళే లైసెన్సు తీసుకోవడం జరిగింది. శీనన్నగారూ, ఈ అనుభవం నాకు కూడా బాగుంది. నేను కూడా పేద కుటుంబంలోనుంచే వచ్చినవాడ్ని. ఈ కాంట్రాక్టర్ల చేతులలోకి ఎట్టి పరిస్థితులలోనూ ఈ సొసైటీలను పడనియ్యం. 10, 12 షాప్స్ ఏదైనా వ్యక్తి తీసుకోవడం జరిగితే దానిని ఖచ్చితంగా ప్రతిఘటించాలనీ, ఆ హక్కును, ఆ షాప్స్‌ను లోకల్ సొసైటీలకే కేటాయించాలని ముఖ్యమంత్రిగారు కూడా సూచనలిచ్చారు. ఖచ్చితంగా ఆ సూచనను పాటిస్తాం. సొసైటీలకే ఈ షాప్స్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : నాకు మంత్రిగారిమీద అయితే నమ్మకమున్నది. ఇది వాస్తవంగా ఆ రకంగా నడిస్తే చాలా సంతోషం. అర్హులైన బీదవారికి న్యాయం జరగడం సముచితం. అదే సమయంలో కొన్ని షాపులకు సైట్లు లేనందువలన సమస్య ఉందని మాట్లాడుతున్నారు. అటువంటి షాపు ఓనర్ గీత కార్మికులని మంత్రిగారు విన్నవిస్తున్నారు కనుక రెవెన్యూ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి ప్రభుత్వ స్థలాలు, మున్సిపాలిటీ, రెవెన్యూ ఇలా ఎక్కడైనా కానీ వాళ్ళకి కావలసిన స్థలం ఎక్కువేమీ ఉండదు కానీ దానినేమైనా అలాట్ చేసే ప్రయత్నమేదైనా చేస్తారా?

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్‌గౌడ్ : అధ్యక్షా, మీద్వారా నేను కోరుతున్నాను. గౌరవనీయులు డి.శ్రీనివాస్‌గారు గీత కార్మికులను కానీ, గౌడ సోదరులను కానీ ఎంతో ఎంకరేజ్ చేసే వ్యక్తి. దానిలో ఎటువంటి అనుమానం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి సప్లిమెంటరీకే పరిమితివ్వండి. సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోండి. మిగతావాళ్ళకి కూడా మాట్లాడడానికి అవకాశం రావాలి.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్‌గౌడ్ : 50 కిలోమీటర్లలోపు ఈతచెట్లు, తాటిచెట్లు లేకపోతే ఈ కల్లు దుకాణాలను తీసెయ్యాలనే ఆలోచన గత ప్రభుత్వం చేసింది.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : వారుచెప్పే దాంట్లో పొరపాటుందండి. గత ప్రభుత్వం అంటే ఏ ప్రభుత్వం వారు చేశారో తెలియజేయండి. నిజానికి రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందే పదేళ్ళ కిందటే ఆ రూల్ ఉంది. నేను ఆ కాంట్రవర్సీ అవాయిడ్ చేయాలనీ, గీత కార్మికులకు న్యాయం చేయాలనే భావనతోనే నేను దాంట్లోకి పోలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి కాంట్రవర్సీకి పోకుండా, గీత కార్మికులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో ఆ సూచన చేయండి.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ ః అధ్యక్షా, వారు అపార్థం చేసుకుంటున్నారు. జీ.ఓ.నెం.767లో ఏమిచ్చారంటే 50 కి.మీలలోపు చెట్లుంటేనే సొసైటీ నడవాలి. లేకపోతే రద్దు చేయాలనే జీ.ఓను గత ప్రభుత్వం ఇచ్చింది. అంతకు ముందు ఆ పద్ధతి లేదు. కాబట్టి కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతోమంది ఆందోళన కార్యక్రమాలు చేసినటువంటి సందర్భంలో, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో కానీ, ఇతర కార్పొరేషన్‌లో కానీ ఈరోజు చెట్లనేది అంతరించుకుపోయింది కాబట్టి 767 జీ.ఓను సడలిస్తే బాగుంటుంది. తెలంగాణ రాష్ట్రానికి కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి గతంలోని జీ.ఓ నెం.560 ప్రకారం రాబోవు రోజులలో ప్రతి సొసైటీకి ఒక ఐదు ఎకరాలు ల్యాండ్ ఇచ్చి చెట్లు పెంచే కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరుతున్నాను. గతంలో కొన్ని సొసైటీలకు ఇచ్చారు. కొన్నింటికి ఇవ్వలేదు. గీత వృత్తికి చాలా ప్రాధాన్యమున్నది. దాదాపు 40 లక్షల కుటుంబాలు ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్నారు.

12.20 మ. అటువంటి ఆలోచన చేసినట్లయితే సొసైటీలు మూత పడకుండా ఉంటాయి. కాబట్టి, గీత వృత్తిని కాపాడుకునేట్టు ఉంటుంది. ఒక్కొక్క గ్రామంలో దాదాపు 50, 100, 200 కుటుంబాలు ఉంటాయి. కాబట్టి వారికి 5 ఎకరాల భూమి ప్రభుత్వం తరపున కొనిచ్చే ఆలోచన ఏమైనా ఉందా? అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః అధ్యక్షా, త్రాగేవారి ఆరోగ్యం గురించి కూడా మనం ఆలోచన చేయాలి. గీత కార్మికుల కొరకు త్రాగేవారికి నష్టం రావద్దు. అన్ని సొసైటీలు కల్తీ చేస్తాయని నేను అనడం లేదు. మంచి వారు, చెడు వారూ ఉంటారు. కాని దానికి ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేస్తుంది. Adulteration వల్ల, కెమికల్స్ అంతా వాడుకొని వారియొక్క nervous system అంతా పాడైపోయి mental disorders అయిన సంగతి గతంలో మనం చూశాం. We have no objection, but quality of Kallu ఈరోజు దొరుకుతుందా? quality of Kallu దొరుకుతుందని ప్రజల్లో నమ్మకం కలిగితే అందులో గీతా కార్మికులు బాగుంటారు, త్రాగేవారు బాగుంటారు, సమాజం బాగుంటుంది. దానికోసం ప్రభుత్వం చేస్తున్న పద్ధతి ఏదైతే ఉన్నదో వివరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా బడికి గాని, గుడికి గానీ 100మీటర్ల లోపు కల్లు దుకాణం ఉండద్దని అంటున్నారు. కానీ, ఈరోజు విచ్చలవిడిగా బడి ముందున్నాయి, గుడి ముందున్నాయి, నాలాపై ఉన్నాయి. ఎక్కడంటే అక్కడ అనుమతులిచ్చారు. నాలాపైన ఉన్న వాటితో ఇబ్బందులు వస్తున్నాయి. అక్కడనుండి పోయే వారికి మరియు స్త్రీలకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ఎందుకంటే, ఎవరైనా ఒక్క సీసా కల్లు త్రాగితే రాత్రంతా అక్కడే పడుకుంటున్నారు. దానివల్ల ఒకతను చనిపోవడం కూడా జరిగింది. దీనిగురించి ముందు జాగ్రత్త చర్యలు ప్రభుత్వం తరపున ఏమి తీసుకుంటున్నారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు ః అధ్యక్షా, ప్రతి ఒక్క సొసైటీకి ఐదు ఎకరాల స్థలం ఇచ్చి ఆ చెట్ల పెంపకాన్ని ఆ ప్రాంతంలో చేస్తే ఇంకా వనాలను ఎక్కువ పెంచడం జరుగుతుంది. దానివల్ల క్లారిటీతో ప్యూర్ కల్లు వచ్చే సందర్భం ఉంటుంది. గౌడ కులాలకు కూడా మేము చేసిన వాళ్లము అవుతామని సభ్యులు శ్రీ ఉల్లోల్ల గంగాధర్ గౌడ్ గారు అడగడం జరిగింది. గౌరవ సభ్యులకు తెలిజేయునది ఏమిటంటే, ఆ ఐదెకరాలకు సంబంధించిన జీ.ఓ. ఇంతకు మునుపే ఉన్నది. కొన్ని వందల సొసైటీలకు ఇంతకు మునుపే భూ కేటాయింపు చేయడం జరిగింది. ముందున్న జీ.ఓ. ప్రకారం సొసైటీలకు ఐదెకరాల స్థలం కేటాయించబడుతుంది, ఆయా ప్రాంతాలలో స్థలాలను పరిశీలించండి, ఆ స్థలాలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని ఇవ్వడం జరుగుతుందని మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ గారు కల్తీ కల్లు గురించి అడగడం జరిగింది. ఈరోజు చాలామంది కల్తీ, కల్తీ అని అంటున్నారు గానీ కల్తీ ఎక్కడ జరుగుతుందో చెప్పడం లేదు. తెలంగాణాలో అపారమైన తాటి, ఈత చెట్లు కొన్ని లక్షల సంఖ్యలో వన సంపద ఉంది. ఆయా జిల్లాల్లో TFT లకు గానీ, TCH లకు గానీ సరిపోనూ సర్వేను కొన్ని లక్షల చెట్లు ఉంటాయి.

ఎక్సైజ్ డిపార్టుమెంటు ఏమి చేస్తుందంటే, తాటి, ఈత చెట్లను రేషన్ పద్ధతిలో అలాట్‌మెంట్ చేయడం జరుగుతుంది. అప్పట్లో రెంటల్స్‌కి కక్కుర్తి పడ్డారో, ఏమో గానీ ఇప్పుడు ఈ సొసైటీలు ఎలా అంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ, ప్రభుత్వమే గానీ డబ్బులకు ఆశపడి లక్షల్లో సొసైటీలకు రెంటల్ చెల్లించేటివి కాదు. చెట్లకి కేవలం రూరల్‌లో రూ.25/-, అర్బన్‌లో అయితే రూ.50/-. అర్బన్‌లో అయితే రెంటల్ తీసేసి గౌడ కులస్థులు బాగుపడాలి, వారికి మేలు చేయాలనే ఉద్దేశ్యంతో రెంటల్ లేకుండా సొసైటీలు అప్పగించడం జరిగింది. గతంలో ఎప్పుడైనా కల్తీ కల్లు వాడి ఉండవచ్చు, కొన్ని జిల్లాల్లో జరిగాయి. అదేమాదిరిగా హైదరాబాద్‌లో కూడా జరిగాయి. కానీ, ఇప్పుడు రెంటల్ సొసైటీలు లేవు. సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్

గారు అడిగిన దానికి సమాధానంగా సెక్షన్ 34 ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఏ లైసెన్సీ అయినా నిషేధిత మత్తు పదార్థాలను రవాణా చేయడం గానీ, వారి దగ్గర ఉంచుకోవడం గానీ, లేదా అమ్మడం గానీ చేపట్టినట్లయితే పైన తెలిపిన చట్టం ప్రకారం శిక్షార్హులు. గత మూడు సంవత్సరాలుగా క్రింద చూపబడిన విధంగా కల్తీ కల్లు కేసులను మరియు అక్రమ రవాణా కల్లు కేసులను చేపట్టడం జరిగింది.

శ్రీ ఎం.ఎస్ ప్రభాకర్ రావు (మైకు లేకుండా) : శిక్షా అంటే, ఎమి శిక్షా? వంద రూపాయలు ఫైన్ వేసి వదిలిపెట్టడం కాదు.

శ్రీ టి. పద్మారావు : శిక్షా అంటే, రూలు 16 ప్రకారం కల్తీ కల్లు నిషేధించబడినది. రూలు 17 ప్రకారం కల్లు నమూనాను ఎక్సైజ్ అధికారులచే తీయబడి అందులో నిషేధిత మత్తు పదార్థం ఉందో, లేదో తెలుసుకోడానికి పంపబడుతుంది. ఎక్సైజ్ శాఖా వారు కల్తీ కల్లును మరియు రవాణాను అరికట్టడానికి చాలా కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖలో రెగ్యులర్ వారే కాకుండా ఎన్‌ఫోర్సుమెంట్ వారు కలిపి కల్తీ కల్లును అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎక్సైజ్‌శాఖలోని ఫీల్డ్ ఆఫీసర్లందరికి కిట్లను దానికి సంబంధించిన కెమికల్స్‌తోపాటు కల్తీ కల్లును స్పాట్‌లో టెస్ట్ చేయడానికి కిట్లను ఇవ్వడం జరుగుతుంది.

కెమికల్ టెస్టులు అన్నీ అయిన తరువాత కల్లులో ఏవైనా మత్తు పదార్థాలు కలిశాయని తెలిస్తే, ఇమీడియట్‌గా కొన్ని గంటల వ్యవధిలో ఆయా సొసైటీలను సీజ్ చేయడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాలను అనుమతించం. వారి దగ్గర రెంటల్స్ లేవు. ఏమైనా రెంటల్స్ ఉండి ఉంటే, డబ్బులు కట్టాల్సి ఉంటుందని కల్తీ చేయడానికి ఆస్కారం ఉండేడిది. రెంటల్స్ లేకుండా ఈ గౌడ కులస్థులు బ్రతకడానికే, సొసైటీలకు జీవనోపాధి కల్పించడానికే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏదేమైనా తప్పులు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితే ఉండదు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 50 కిలో మీటర్ల పరిమితి అనగా చెట్టు 50 కిలో మీటర్ల లోపల ఉంటే కల్లు దుకాణాలకు అనుమతి ఇవ్వడమనే నిబంధన జీ.ఓ.ఎం.ఎస్.నెం.24, తేది:4-9-2014 ప్రకారం తొలగించడం జరిగింది. దాని ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కల్లు దుకాణాలకు చెట్లను రాష్ట్రంలో ఎక్కడినుండైనా మంజూరు చేయవచ్చు. ప్రభుత్వం కల్తీ కల్లు నిరోధించడానికి కృత నిశ్చయంతో ఉన్నది. ఏ కల్లు దుకాణం వారైనా కల్తీ కల్లును అమ్మినచో వారి యొక్క లైసెన్స్‌ని ఇమీడియెట్‌గా రద్దు చేయడం జరుగుతున్నది.

తెలంగాణాలోని హైదరాబాద్ మినహా మిగతా అన్ని జిల్లాలలో అపారమైన వన సంపద ఉంది. ఆయా జిల్లాలకు సరిపోను, కేవలం మెదక్ జిల్లాలోనే 42,796 గీత చెట్లు ఎన్యూమరేషన్లో రావడం జరిగింది. నల్గొండలో 33,297 ఈత చెట్లు , 90,620 తాటి చెట్లు, కరీంనగర్ జిల్లాలో 72,113 ఈత చెట్లు, 3201 తాటి చెట్లు ఉన్నాయి. వరంగల్‌లో 33,322 ఈత చెట్లు, 13,815 తాటి చెట్లు, మహబూబ్ నగర్ జిల్లాలో 78,425 ఈత చెట్లు 33,015 తాటి చెట్లు ఉన్నాయి. లోకల్ 73 ఈత చెట్లు, 281 తాటి చెట్లు హైదరాబాద్ జంట నగరాలకు ఏ సొసైటీకైతే లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందో వాటికి 2,60,234 ఈత చెట్లను, 1,40,932 తాటి చెట్లు అలాట్‌మెంట్ చేయడం జరిగింది. మొత్తంమీద 4,47,943 చెట్లను జంటనగరాలకు కేటాయించడం జరిగింది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, మంత్రి గారు ఫలానా జిల్లాలో ఇన్ని, ఇన్ని చెట్లు ఉన్నాయని ఏదైతే చెప్పారో, ఆయా చెట్ల ద్వారా ఉత్పత్తి ఎంత ఉంది? ఇక్కడ consumption ఎంత ఉంది? దానికి, దానికి కరెక్ట్‌గా సరిపోతుందా? లేదా వ్యత్యాసం ఏమైనా ఉందా? అని తెలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. గౌరవ మంత్రి వర్యులు చెట్లు ఉన్నవి కాబట్టి, ఇక్కడ కల్తీ జరగదనే పద్ధతిలో చెప్పారు. మీరు కల్లు దుకాణాలు తెరిచిన తరువాత ఎన్ని శాంపిల్స్ కలెక్ట్ చేసి ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి వరకు మీరు ల్యాబ్స్‌కు పంపించి ఎక్కడైనా కల్తీ ఉన్నట్లుగా ఏ శ్యాంపిలైనా ఇప్పటివరకు మీరు కనుగొన్నారా? కనుకొంటే, ఆ పరిశోధనలో వచ్చిన రిపోర్టులు ఏమిటి?

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఒక మంచి ఉద్దేశ్యంతోని కుల వృత్తులు చేసుకునే వారు, వారి వృత్తే నాశనం అయిపోయి కనీసం తిండి లేనటువంటి పరిస్థితిలో ఈయొక్క కులవృత్తికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇక్కడ 142, 200 సంఘాలకు అనుమతి ఉంటే, 45 సంఘాలకే స్థలం ఇచ్చి అనుమతినిచ్చిందని గౌరవ మంత్రిగారే చెబుతున్నారు. ఇంకా అది పురిటి దశలోనే ఉంది. కానీ, ఒక సభ్యుడేమో కేసులు ఏమిటని, ఇంకొకరేమో కల్తీ కల్లు అని అంటున్నారు. కల్తీ కల్లును అమ్మమని గాని, కల్తీ కల్లును ప్రోత్సహించమని మేము అనడం లేదు. కానీ, ఛీప్ లిక్కర్ వల్ల కొన్ని లక్షల కుటుంబాలు బయట పడుతుంటే ఎవరు మాట్లాడడం లేదు. నిన్ననే కదా మేము వచ్చింది. నిన్నటి దాకా ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు ఈరోజు ఎన్ని లక్షల ప్రశ్నలు వేస్తరండి. ఒక మంచి పని చేసుకున్నప్పుడు ఇంట్లో ఎలక ఉన్నప్పుడు ఇంటికి నిప్పు పెడతామా? అండి. కల్తీ కల్లు ఉన్నదని మొత్తం దుకాణాలు రద్దు చేస్తరా? అండి. కల్తీ కల్లును నిరోధించాలి, చట్టం కరెక్ట్‌గా అమలు చేయాలని చెబుతున్నాం. దీనిలో ఎక్కడా రాజీ పడడం లేదు. కానీ, 33 ప్రశ్నలు వేస్తరా? మీరు. వైన్, బారు షాపుల్లో జరిగిన దానికి ఒక్కరు మాట్లాడడం లేదు. ఒక్క ప్రశ్న వేయలేదు. ఒక కుల వృత్తికి సంబంధించిన దానికి ఎన్ని ప్రశ్నలు

వేశారు. ఎవరి గురించి మీరు వకాల్తా తీసుకున్నారు? వైన్ షాప్ డీలర్ల ద్వారానా మీరు మాట్లాడేది. కల్తీ కల్లును ప్రోత్సహించమని మేము ప్రభుత్వానికి చెప్పడం లేదు. మన ఎల్‌ఓపి గారు ఇచ్చిన దానికి మేము ఏకీభవిస్తున్నాము. కానీ, అది పురిటి దశలోనే ఉంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఒక కమ్యూనిటీ ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని, వారు అభివృద్ధిలోకి రావాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. మేము దానికి అనుకూలంగానే మాట్లాడాము. మాట్లాడిన తరువాత ఒక సభ్యుడికి ఏమైనా అనుమానం ఉంటే, దానిని నివృత్తి చేసుకునే ప్రయత్నం అందులో sixth entry ఆయన, ఇప్పుడు వైన్ అంటున్నారు, ఛీప్ లిక్కర్ అంటున్నారు, ఇంకేదో అంటున్నారు. మాట్లాడుదాం దానిమీద ఎవరు వద్దన్నారు. This is not right. ఇప్పుడు ఒక మంచి అంశం మీదా మంచిగా పోతూ ఉంటే దాన్ని రూలింగ్ పార్టీ వారే రెచ్చగొట్టుకొని దానిని spoil చేసుకుంటామంటే వారి ఇష్టం. ఎక్సైజ్ పాలసీ మీద ఒక షార్ట్ డిస్కషన్ పెట్టండి అన్ని విషయాలు చర్చిద్దాం. దయచేసి అర్థం చేసుకోవాలి. విషయం అంత స్మూత్‌గా పోతూ ఉంటే, ప్రభుత్వం వారే దాని మీద పడి spoil చేసుకుంటామంటే ఎలా? దయచేసి కంట్రోల్ చేయాలి మధ్యలో సభ్యులు లేవడానికి వీలు లేదు. ఇప్పుడు సమయం ఎంత అవుతుందండీ? దాదాపు 12.30ని.లు అయిపోయింది. 12.30ని.లు అయిపోయిన తరువాత ఇన్ని సప్లిమెంటరీలు అనవసరం.

( అంతరాయం )

MR. CHAIRMAN : Please cooperate. దయచేసి మీరు కూర్చోండి. ప్రభాకర్ గారు దయచేసి కూర్చోండి, కూర్చోండి, ప్రభాకర్ గారు దయచేసి కూర్చోండి. ప్రభాకర్ గారు మీకు కూర్చోమని మూడు సార్లు చెప్పాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు (మైకు లేకుండా) : అధ్యక్షా, వారికి సోషల్ రెస్పాన్సిబిలిటీ లేదా?

మిస్టర్ ఛైర్మన్ : అందరికీ ఉంటుంది సోషల్ రెస్పాన్సిబిలిటీ. మీరు కూర్చోండి.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, 2014 సంవత్సరంలో కల్తీ కల్లు అమ్మినదాని మీద 28 కేసులు పెట్టడం జరిగింది. 33మంది మీద కేసులు బుక్ చేయడం జరిగింది. 5,443 లీటర్ల కల్లును సీజ్ చేయడం జరిగింది. కల్లు అక్రమ అమ్మకాల్లో 890 కేసులు బుక్ చేయడం జరిగింది. 635మంది మీద కేసులు పెట్టడం జరిగింది. కేసులు పెట్టలేదని కాదు, ల్యాబ్‌కి పంపలేదని కాదు. 28 కేసులు ల్యాబ్‌కి పంపడం జరిగింది. జంట నగరాల్లో గడచిన 40 రోజుల్లో ఇప్పటికి కేవలం 103 షాపులకు గాను 47 షాపులకు లైసెన్స్ విడుదల చేయడం జరిగింది. స్థలాలు దొరకడం లేదు. ఏదో అనుమతులు ఇచ్చేశాం, మందిని చంపాలి, ఈ రాష్ట్రంలో ఎవరు ఉండవద్దు, హైదరాబాద్ జంట నగరాల్లో ఎవరు ఉండవద్దు, గీత వృత్తుల వారే మిగలాలి, అందరినీ చావ గొట్టాలనేది మా ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. ఈ రెండు, మూడు మాసాల్లోనే 28 కేసులు బుక్ చేయడం జరిగింది. కొన్ని శాంపిల్స్ ల్యాబ్స్ వెళ్లాయి. ల్యాబ్స్ నుండి వచ్చిన తరువాత కల్తీ అని తెలితే ఖచ్చితంగా ఆయా సొసైటీలను మూసివేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

12.40 మ.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న నెం.244కి సంబంధించి అవే ప్రశ్నలు, రిక్వెస్ట్‌లు వచ్చినాయి కాబట్టి, వేరే ఫార్మేట్‌లో వస్తే, అన్నింటినీ కలిపి, ఈ సమావేశాలలోనే వాటిని పోస్ట్ చేయడం జరుగుతుంది. సమయాభావం వల్ల 145, 136 ప్రశ్నలు వాయిదా వేయడం జరిగింది.

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

తెలంగాణా రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్ణయించు విషయమై స్పష్టమైన విధాన విడుదలకై తెలంగాణా విద్యార్థులు చేస్తున్న ఆందోళన పై చర్చించుటకు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది. వేరే ఫార్మేట్‌లో వస్తే వీటిని చర్చిద్దాము.

శ్రీ టి. భానుప్రసాదరావు : అధ్యక్షా, తమరు ప్రశ్నలు అన్నీ వేరే ఫార్మేట్‌లో వచ్చాయి కాబట్టి ప్రశ్నలు అయ్యేలోపు వీటిమీద అరగంటసేపు చర్చించటానికి అనుమతించమని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క జూబ్లీహిల్స్ మొదలైనచోట్ల కుంభకోణాలే కాదు, ఇంకా చాలా ఉన్నాయి, ఇది చాలా ముఖ్యమైన సబ్జక్టు. తప్పనిసరిగా దానిలో చాలా ఆరోపణలు వచ్చాయి. వీటి మీద సమగ్ర దర్యాప్తులు జరిపి తగిన జర్యలు తీసుకోవలసి ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : సమగ్ర సర్వే విచారణ అనంతరం తెలంగాణా రాష్ట్రంలో బి.సి. జనాభా 51.008 శాతంగా ఉన్న నేపథ్యంలో బిసి సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను గుర్తించి చర్చించుటకు శ్రీ పోట్ల నాగేశ్వరరావుగారు, ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నాను. వాటిని వేరే ఫార్మేట్‌లో వస్తే, ఈ విషయమై చర్చించడం జరుగుతుంది.

సభను 15 నిమిషములపాటు టీ విరామం కొరకు వాయిదా వేయడం జరుగుతుంది.

(Then, the House, adjourned at 12.42 p.m. for 15 Minutes Tea Break)

1.00 మ.

(THE HOUSE REASSEMBLED AT 1.04 P.M.)

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Item No.II –

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై నాల్గవ రోజు సాధారణ చర్చ

سید الطاف حیدر رضوی (Syed Altaf Hyder Razvi): Before I start,no one from Treasure Benches صاحب ہم بول رہے ہیں، نوٹ کرنے کے لئے کوئی تو موجود رہنا! Reply آیا تو ہم سمجھیں گے کہ نوٹ ہوا ورنہ صرف ہم بولنا یا نہ بولنا برابر ہے۔ شکریہ صاحب، آپ نے ہمیں موقع دیا بجٹ میں discussion کرنے کا۔ سب سے پہلے تو میں حکومت تلنگانہ کو مبارکباد دیتا ہوں، آپ نے بجٹ پیش کیا ہے اور ایک لاکھ کروڑ سے زیادہ بجٹ پیش کیا، آپ کو اور چیف منسٹر کے سی آر صاحب کو میں مبارکباد دیتا ہوں۔ چونکہ یہ تلنگانہ حکومت بننے کے بعد پہلا فل کا اجلاس ہے اور مختلف مسائل ریاست کے سامنے درپیش ہیں، میں خصوصی طور پر جن چیزوں کے بارے میں ذکر کرنا چاہوں گا وہ ہے برقی قلت، situation of power crisis, education, housing ان تمام مختلف چیزوں پر روشنی ڈالنا چاہوں گا۔ سب سے پہلے تو میں تلنگانہ حکومت کے چیف منسٹر صاحب کو مبارکباد دیتا ہوں کہ انہوں نے ایک لاکھ کروڑ کا بجٹ پیش کیا ہے، ساتھ میں جو بجٹ اقلیتوں کو دیا گیا ہے، ایک ہزار کروڑ سے زیادہ، خصوصی طور پر اس پر بھی میں مبارکباد دینا چاہوں گا کے سی آر صاحب کو۔ اس بجٹ کے utilization کے لئے already ہم نومبر کے مہینے میں ہیں، اور جو allocations کئے گئے بجٹ کے مختلف Heads کے through اس میں جس طریقے سے وقف بورڈ کے لئے 53 کروڑ، حج کمیٹی کے لئے 2 کروڑ، اسٹیٹ مائناریٹی کمیشن کے لئے 93 کروڑ، اسی طریقے سے دائرۃ المعارف کے لئے، ایک ایک محکمہ ہے، کافی وقت سے neglect کیا جاتا تھا، عثمانیہ یونیورسٹی کے تحت construction of buildings کے لئے دو کروڑ روپے دئے گئے، residential schools and hostels کے لئے 51 کروڑ دئے گئے، بینک کی سبسڈی اس میں آپ نے 95 کروڑ دئے ہیں، سروے کمشنر کے لئے 9 کروڑ دئے ہیں، بہر حال کسی طریقے سے مختلف اسکیموں کے تحت مختلف محکمہ جات کو allocate کیا گیا ہے، میں اس میں خصوصی طور پر ایک بات کہنا چاہوں گا صاحب کہ Minorities Department جو ہے، it is highly under-staffed, اس میں recruitment نہیں ہوا ہے، وہاں پر recruitment نہیں ہوا ہے، یہ ہم بار بار حکومت کے نظر میں لاتے رہے۔ جو subsequent governments تھے اس سے پہلے کانگریس کی حکومت تھی، ان کو بھی ہم نے کئی بار کہا کہ Minority Departments کئی محکموں میں recruitments ہوئے، کرن کمار ریڈی کے دور میں لیکن Minorities Welfare Department جو ہے وہاں پر ایک عرصہ دراز سے recruitment نہیں ہے، اور آج جو لوگ کام کر رہے ہیں وہ زیادہ تر deputation پر کام کر رہے ہیں، ان کو کئی additional charge ہوتے ہیں، responsibility زیادہ ہوتی ہے، اس لئے توجہ زیادہ نہیں ہوتی، اس لئے کئی وقت یہ ہو جاتا ہے کہ بجٹ utilize نہ ہونے کی وجہ سے Government Treasury کو واپس چلا جاتا ہے۔ یہ چیزیں ہیں، ابھی نئی حکومت آئی ہے، ہم توقع کرتے ہیں کہ یہ بجٹ ایک ہزار کروڑ سے زیادہ کا بجٹ آپ نے دیا ہے، پوری طریقے سے utilize ہوگا۔ اگر بجٹ utilize نہیں ہوتا ہے تو آپ ہزار کروڑ کا بجٹ دیجئے، دس ہزار کروڑ کا بجٹ دیجئے، مطلب اس کا یہ کچھ نہیں ہوتا، اگر آپ کو Minority Schemes کو لوگوں تک پہنچانا ہے۔۔۔۔

صاحب! میں آپ کے ذریعہ حکومت سے strongly یہ کہنا چاہوں گا کہ آپ recruitment کیجئے اور پھر جتنے minority instiutions ہیں، جس طریقہ سے وقف بورڈ ہے، Minorities Finance Corporation ہے، سروے کمیشنر ہے، wakf property، سروے ہو کر کتنا عرصہ گزر گیا ہے، مکمل سروے complete ہو چکا ہے، اس کو confirm نہیں کیا جا رہا ہے، تو یہ چیزیں ہیں، ان اقلیتی محکموں کو State bifurcation ہونے کے آج اتنے مہینے ہونے کے بعد بھی یہ ادارے bifurcate نہیں ہوئے ہیں۔ آج اے پی اسٹیٹ وقف بورڈ ہے، A.P.Finance Corporation ہے، آپ بجٹ دے رہے ہیں، اس کو کس طریقہ سے disburse کیا جائے گا؟ آفسرس پریشان ہیں کہ کیا کریں، confusion میں ہیں کہ کس طریقہ سے utilize کریں۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ اس institution کو پہلے الگ کرنے کی کاروائی کی جائے اور اس بارے میں فکر ہونی چاہئے کیونکہ آپ کے پاس وقت نہیں ہے۔ اب دیکھتے دیکھتے اگلے financial year کا بجٹ آ جائے گا۔ یہ تمام چیزیں ایسے ہی دھری رہ جائیں گی تو آنے والے دنوں میں اقلیتوں کے خاص طور پر بہت زیادہ مشکلات ہوں گے۔ صاحب، میں ساتھ میں یہ بھی کہنا چاہوں گا کہ جہاں تک Wakf Tribunal کا سوال ہے، آج کئی وقف کے کیسس جو Tribunal میں چلتے ہیں، because it is not properly constituted. Now under the new Act, جو 2013 کا پارلیمنٹ کا amended Act ہے، اس کے حساب سے Wakf Tribunal کو constitute کیا جائے، تین ججوں کا Wakf Tribunal ہونا چاہئے تو جب ہائی کورٹ ہی bifurcate نہیں ہوا ہے تو یہ ہماری تمام چیزیں رکی ہوئی ہیں، یہ کئی چیزوں کا کام ہونا ہے، تو ہم حکومت کی توجہ دلا رہے ہیں اس طرف، تو ان تمام چیزوں پر کام کیا جائے۔ دوسری طرف جہاں تک کہ protection of wakf properties کا سوال ہے، صاحب وقف بورڈ میں اسٹاف کئی کئی additional charge پر ایک ایک ڈپٹی سکریٹری تین تین چار چار عہدوں پر بیٹھا ہوا ہے، Accounts Officer بھی ہے، Law Officer بھی ہے، CEO بھی ہے، مطلب اس قسم سے ایک ایک آدمی پر اتنا burden ڈالا جائے گا، اسٹاف کو recruit نہیں کیا جائے گا تو ایک job کو بھی property handle نہیں کر سکتا۔ تو ہم کیسے expect کریں کہ وقف کا protection ہوگا۔ کچھ ہی دن پہلے کی بات کہہ رہا ہوں، کچھ ہی دن پہلے ایک incident ہوا، شہر کے بیچوں بیچ، چیف منسٹر صاحب کے گھر کے بازو ایک institution ہے نعل مبارک، اس کی attached property مین روڈ پر بیگم پیٹ، اور دن کے اجالے میں اس پر encroachment چل رہا تھا، وہ تو ہم نے Special Officer کی نظر میں لایا اس بات کو اور پھر وہاں پر جانے سے کیسس بک ہوئے، لیکن جو بھی بولنے کا مطلب ہے کہ کہ بے فکری سے لوگ وقف کی زمینات کو grab کر رہے ہیں۔ کسی کو ایک رتی بھر کسی کا ڈر نہیں ہے۔ حکومت کا ڈر نہیں ہے، administration کا ڈر نہیں ہے، کسی بھی طریقہ سے یہ لوگ وقف زمینات کو grab کرنا چاہتے ہیں۔ اگر آپ ان محکموں کو strengthen کرنا ہے، you have to give them enough staff. میں اس چیز پر زور بار بار اس لئے ڈال رہا ہوں کہ حکومت اس چیز کو address کرے، اس concern کو address کرے اور اسٹاف کو

strengthen کرے۔ اگر آج Minorities Commissionerate کو قائم کیا ہے تو کتنے لوگ ہیں اس میں، میں چاہوں گا کہ Government should come out with a proper reply as to individually which Department, what is the strength, staff being appointed ڈپٹیشن کو چھوڑ کر کتنے لوگ وہاں پر کام کر رہے ہیں؟ لوگوں کو temporary دوسرے محکموں سے لاکر ڈالتے ہیں، ان لوگوں کو چھوڑ کر کتنے لوگ کام کر رہے ہیں، حکومت جب اس بات کا جواب دے گی تو میں چاہوں گا کہ مکمل Department figure wise کون سے کون سے محکمہ میں کون کام کر رہا ہے۔ صاحب! اگر آپ تقابل کریں گے بی سی، ایس سی، ایس ٹی، تو وہاں پر جو اسٹاف ہے، اسٹاف کی جو strength ہے، کافی بڑی تعداد میں ہے۔ اس طریقہ سے Minorities Commissionerate میں ہم کو اگر اسٹاف کا تقرر ہو تو ہم چاہیں گے کہ منڈل لیول پر recruitment ہو، کیونکہ ان اسکیمس کو عوام تک پہنچانا ہے، لوگوں تک پہنچانا ہے تو آپ کو اس کا mechanism بنانا پڑے گا۔ جو ہزار کروڑ کا بجٹ ہے، ہزار کروڑ utilize کئے ویسا، یا پھر ہزار کروڑ کو جس طریقہ سے district wise, mandal wise utilization کیا جائے، جہاں جہاں پر بھی 10% مسلم آبادی ہے یا اقلیتی آبادی ہے، وہاں پر mandal level پر تقرر ہونا چاہئے۔ اور یہاں پر residential hostels and residential schools کی بات کی جارہی ہے، میں یہاں پر کہنا چاہوں گا کہ اچھا substantial amount ہے، اچھا بجٹ ہے، آپ حکومت کی ایک ایک جگہ پر گورنمنٹ فنڈس سے گورنمنٹ اراضیات کو identify کروائیں اور وہاں پر residential hostels بنائیں، کیونکہ پتہ یہ چلا ہے کہ جہاں جہاں پر بھی even Rangareddy, you have hostels, rental places اور جب امتحانات کے سامنے مجھے پتہ چلا کہ راجندر نگر منڈل میں جو کہ رنگاریڈی کا حصہ ہے، وہاں پر ایک ہاسٹل چل رہا تھا، اس کو بند کروانے کی کوشش کی گئی۔ Property owner نے ان کو نوٹس دیا، تو ہم نے intervene کیا، یہاں پر سکریٹری، اقلیتی بہبود سے بات کرکے اس کو روکا، طلبہ کو مسلسل اس tension میں، اس مصیبت میں، پریشانی میں آپ کو پڑنا پڑے کہ کل آپ کا ہاسٹل رہے گا یا نہیں، تو یہ بڑی پریشانی کی بات ہے، آپ خود کی جگہ میں residential schools بنائیں، ہاسٹلس بنائیں تاکہ یہ پریشانی نہ رہے اور عوام کو facility ملے۔ اور جس سب سے اہم چیز ہے، یعنی Education جو میں آج اسکول کی بات کرنا چاہوں گا، اردو میڈیم اسکولس حالانکہ تلنگانہ میں Urdu has been part and parcel of Telangana تلنگانہ میں صدیوں سے اردو کا چلن ہے، لیکن آج اردو اسکولس کو افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ systematically ختم کردیا جارہا ہے۔ اگر آج اردو زبان کو بچانا ہے، اردو آج اس زبان کو promote کرنا پڑے گا، اردو میڈیم اسکولس کو strengthen کرنا پڑے گا، کالجس کو strengthen کرنا پڑے گا، we should make sure that people coming out of the Urdu medium schools and colleges, they are able to proudly we have to say, اگر آپ زبان کو ختم کردیں گے اردو کا بولنے والا نہیں ملے گا۔ میں simple سی چیز آپ کو بتاتا ہوں، آپ Legislative Council میں بیٹھے ہیں، یہ Upper House ہے، یہاں پر آپ کو اردو میں interpret کرکے دینے والا کوئی نہیں ملے گا۔ اردو میں آپ کے پاس translate کرنے والا کوئی نہیں ملے گا تو باہر کیا بولیں گے؟ آپ کو چاہئے کہ یہاں پر اردو کو strengthen کریں to give an example for other people to follow. تو یہاں پر بھی اردو کے ساتھ ناانصافی ہورہی ہے۔ میں اس سے ہٹ کر جو اور چیزیں ہیں، جس طریقہ سے ہمارے پاس برقی قلت ہے، کافی discussions ہوئے ہیں برقی کے اوپر، آج situation پوری ریاست تلنگانہ جو face کر رہا ہے، صاحب، آنے والے دنوں میں ہم کس طریقہ سے کام کر رہے ہیں، جس طریقہ سے حکومت اقدامات لے گی، steps لے گی، آنے والے future میں اس پر تمام جو اس کا outcome رہے گا وہ آج کے فیصلہ پر رہے گا۔ اگر آج تلنگانہ کو برقی میں self sufficient بنانا ہے، we have to come up with power generation with various projects right away. آج پانچ مہینے ہوگئے حکومت تلنگانہ کو آکر، ہم چاہتے ہیں کہ یہ تمام چیزیں کل کے نہیں ہیں، جو مسلسل برسوں سے چلتی ہوئی آرہی ہیں، وہ اس کا ایک حصہ ہے، کیونکہ power generation جو ہوتا ہے وہ زیادہ آندھراپردیش میں ہوتا ہے اور وہاں سے آکر power supply ہوتا تھا لیکن اب ان چیزوں کو وہ corrective measures ہیں، وہ اب تیزی سے لینا پڑے گا، کیونکہ میں اس لئے کہہ رہا ہوں کہ آنے والے دنوں میں حالات اور بد سے بدتر ہونے والے ہیں، تو جب summer آئے گا، آپ کو اس وقت آپ کا requirement بڑھے گا، requirement آپ کا بڑھے گا، consumption آپ کا بڑھے گا تو آپ کس طریقہ سے اس کو fulfil کریں گے، وہ نہیں معلوم کہ اس بات پر گورنمنٹ کو clarity سے بتانا پڑے گا کہ آنے والے دنوں میں آپ کا کیا programme ہے۔ کس طریقہ سے آپ ان problems کو overcome کریں گے، کیونکہ academic year ختم ہونے والا ہے، طلبہ کو problem ہوگا، شہر میں power cuts ہوں گے طلبہ کو، کاروباری already پریشان ہے، اتنے زیادہ power cuts ہیں، کیونکہ تلنگانہ کے اندر جو irrigation ہے، farmer community ہے، it is all dependent on pumpsets. جو پانی ہوتا ہے وہ ground water سے irrigation ہوتا ہے۔ ان تمام چیزوں کے لئے آپ کو ضروری ہے power crisis کو جتنا جلدی ہوسکے overcome کرنا چاہئے۔ جہاں پر power crisis کی بات ہورہی ہے، وہیں پر پانی کا مسئلہ ہمارے سامنے ہے۔ کچھ دن پہلے میں ایک اخبار میں پڑھ رہا تھا کہ کرشنا فیز ون، کرشنا فیز ٹو، جس سے 11 TMC پانی شہر حیدرآباد کو دیا جاتا ہے، وہ آنے والے دنوں میں وہ پانی میں بھی، وہ supply میں بھی کمی آئے گی۔ تو یہ تمام چیزیں ہونے والی ہیں تو آپ کا کیا preparation ہے؟

1.20
మ.

آپ نے کس طریقہ سے prepare کر دیا کیونکہ شہر کی جو dependency ہے،صاحب آج بھی majority of the
drinking water needs of the city of Hyderabad is being catered by Osman Sagar
or Manjeera, Krishna Phase-I, Phase-II،اس میں جب گراوٹ آجائے گی،اس میں جب کٹوتی ہوگی،شہر کی
crisis اور بڑھے گی، کہ میں آپ سے یہی کہنا چاہتا ہوں کہ Summer is round the corner آپ کے پاس برقی کی
قلت ہے،water crisis آنے والا ہے، Government should have all these things prepared
so that the people do not suffer on account of water scarcity. تو اس کے علاوہ health
issue کا جہاں تک گورنمنٹ ہاسپٹلس کا حال جو آپ دیکھیں گے،عثمانیہ ہاسپٹل،گاندھی ہاسپٹل ، NIMS کو جیسے
modernize کیا گیا،it is all catering to the needs of the upper class اگر غریب شہر میں بیمار ہوتا ہے
تو اس کو پریشانی کے سوا کچھ نہیں، پھر بیمارے اس کے بعد اس کو علاج کرانے کے لئے لاکھوں روپے کا خرچہ ہوتا ہے تو آپ کے ذریعہ
حکومت سے کہنا چاہوں گا کہ Health Scheme for everyone below poverty line, حکومت کو آگے بڑھ کر
یہ کام کرنا چاہئے، اتنا بھی نہیں تو کم ازکم سرکاری دواخانوں کو develop کریں گے،اس کو improve کریں گے،تو وہاں پر غریب
جا کر علاج کرواسکتا ہے،لیکن جس قسم کی جو حالت ہے سرکاری دواخانوں کی،حیدرآباد میں کہیں اور وہاں پر اچھا آدمی جائے تو بھی بیمار پڑ کر
آتا ہے تو وہاں پر بیمار تو مر ہی جائے گا،یہ چیز کے لئے ہم کہہ رہے ہیں کہ عثمانیہ دواخانہ کو latest improvement
maintain کیجئے اور اچھے ڈاکٹرس کو رکھئے،غریب وہاں پر علاج کرواکر صحت یاب ہوکر باہر آئے تا کہ وہاں پر جانے کے بعد اچھا آدمی
بیمار ہو جائے،ان تمام چیزوں کے لئے ہم اسی لئے کہہ رہے ہیں تا کہ آپ urban life people are suffering, all
these problems have sparked people from urban areas. آپ کے پاس property اتنی مہنگی
ہوگئی ہے،آپ کے پاس property scheme نہیں ہے، آپ کے پاس housing نہیں ہے،حیدرآباد کے اندر کئی
government properties ہیں،جہاں پر آپ ہاؤزنگ اسکیمس شروع کرسکتے ہیں۔ہماری پارٹی ایم آئی ایم،ہم نے کئی جگہ پر
ہم نے طے کیا ہے کہ government lands کو ہاؤزنگ اسکیمس ،لیکن پچھلی حکومت نے بھی اس پر کوئی کاروائی نہیں کی۔ان
جگہوں پر آج encroachments ہورہے ہیں۔سرکاری زمینات encroachments میں جارہی ہیں،لیکن وہاں پر غریبوں
کو کچھ کرکے نہیں دیا جا رہا ہے۔میں حکومت تلنگانہ سے expect کرتا ہوں sincerity should work with اور
should work on all these issues. اسکالرشپس کے لئے آپ نے پیسہ رکھا ہے چھ سو کروڑ سے زیادہ، fees
reimbursement, scholarships میں اس کے لئے چاہوں گا Government should improve
infrastructure of schools.

(At that juncture, the Hon’ble Deputy Chairman chaired the House)

سرکاری اسکولوں کی strength دن بہ دن گرتی جاتی ہی۔اور جو اسکولس minority concentrated areas میں
ہیں،صاحب میں چاہوں گا کہ وہاں پر Education Department جا کر دیکھے،یہ جو بجٹ دیا جا رہا ہے اس کو وہاں پر
proper utilize کرے،یہاں پر Education سے ہٹ کر شہر کا کیا حال ہے دیکھے۔ Pollution, trafic
problems, various things have cropped up, over a period of time,traffic has
increased like anything اور پھر جہاں پر آپ لوگ ruling کرتے ہیں، the Department related to
all these works do not have any co-ordination آپ لوگ road widening, you will
find the street light poles, Electricity Department poles, the BSNL poles, there
are all the poles اس کو shift نہیں کیا جاتا ۔اس کی آڑ میں پھر encroachments بڑھتے ہیں۔اگر آپ road
widening اس وجہ سے کررہے ہیں،یہ تمام چیزیں آپ اس وجہ سے کررہے ہیں کہ یہ ٹرافک ختم ہوتو آپ کو subsequently اس
کو بھی کرنا پڑے گا۔آپ electric poles, electric lights کو shift نہیں کریں گے تو پھر middle of the
road, you will find electric poles. آپ kindly دیکھئے صاحب،کئی جگہوں پر road widening کرکے ایک
ایک سال ،دو دو سال ،تین سال ہو گئے ہیں،لیکن آپ کے شہر کے problems کو cater نہیں کر رہے ہیں۔ The
Department is not coming continuously, the traffic jam is taking place in various
areas اور پھر صاحب جہاں تک minorities کا سوال ہے،اردو میڈیم اسکولس میں our Party demands that
there should be a separate DSC for Urdu medium Urdu Teachers یہاں پر کئی اسکولس
ایسے ہیں جہاں پر ایک example آپ کو دینا چاہوں گا کہ تانڈور میں Government Degree College شروع کیا گیا
تھا اردو میڈیم کا، چھ سال ہوگئے، تین batches پاس ہوکر نکل گئے، not a single Lecturer is there. صاحب، وہاں
پر کیوں include نہیں کیا جاتا، permanent posting نہیں دی جاتی؟ بچے خود اپنے آپ سے پڑھ کر اس کے ذریعہ گھر میں
پڑھ کر صرف اور صرف نام کے لئے admission لے کر آج تین بیاچس Graduate ہو چکے ہیں۔ یہ سچ ہے کہ
Government when they know that the College is there, it is started 5/6 years ہم
بار بار کہہ رہے ہیں Government Departments سے Commissioner for Higher Education سے
recommendation کئے تو ایسے کئی کالجس ،اسکولس کے بارے میں District میں ہورہا ہے خاص طور پر یہ سب،ان چیزوں کو
حکومت فوراً address کرے۔جہاں تک budget allocation کا سوال ہے ،میں خاص طور پر کہنا چاہوں گا کہ
minority departments کے جیسا کہ میں نے point out کیا کہ وقف بورڈ ہے، Minorities
Commission ہے، Minorities Finance Corporation ہے،سروے کمشنر ہے،ان تمام محکموں کو فوراً

bifurcate کرنا چاہئے۔زیادہ تو کچھ کام نہیں ہو رہا ہے جس طریقہ سے تھا آج بھی سارا کام ویسے ہی بڑا ہوا ہے table standstill پڑا ہوا ہے۔ Funds utilize نہیں ہو رہے ہیں۔ آپ اگر ہم سے پوچھیں گے تو جواب ملے گا کہ کہاں کا کام ہے صاحب یہ؟ آندھرا کا ہے یا ادھر کا ہے؟ تو یہ اسٹیٹ divide ہو چکا ہے تو محکموں کو ایک جگہ رکھنے کی میں سمجھتا ہوں کہ کوئی ضرورت نہیں ہے اور ان تمام محکموں میں جہاں جہاں پر بھی elections ہوئے ہر وے کراتا، nominate کرتا ہے، appointments کیجئے، اور تمام محکموں کو strengthen کیجئے۔ صاحب! میں آپ کے ذریعہ حکومت تلنگانہ کو مبارکباد دیتا ہوں such a good budget اور پھر ہزار کروڑ اقلیتوں کو دئے ہیں، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ آخر میں کہنا چاہتا ہوں کہ آپ ان تمام چیزوں پر اگر آپ sincere ہیں تو آپ immediate غور کیجئے۔ اس پر react ہوئیے-

(At that juncture, the Hon'ble Deputy Chairman chaired the House)

Because of a good governance by its action, but not by its announcements or by theoretically saying something. Practically, it needs to be done and we sincerely hope and trust that this new Government, under the able leadership of Janab KCR Saab will do wonders in the days to come. From my Party side, I extend my fullest cooperation insofar as the progress of Telangana State is concerned. I once thank you Sir for giving me this opportunity to participate in the budget speech.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ తొలి రాష్ట్రంలో మొట్టమొదటి బడ్జెట్ సమావేశంలో మాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు మొట్టమొదటిగా మీకు మరియు సభ్యులకు ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రమనేది దాదాపు 60, 65 సంవత్సరాల కల. ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నటువంటి సమయం. చివరికి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో అన్ని రాజకీయపార్టీల కృషి, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల కృషి. తెలుగుదేశంపార్టీ నాయకులు చంద్రబాబునాయుడుగారు లేఖ ఇవ్వడం, సోనియాగాంధీగారు తెలంగాణ ప్రకటన చేయడం, కె.సి.ఆర్ పార్టీ ఉద్యమం చేయడం, అనేకమంది ఆత్మబలిదానం చేయడం, అనేకమంది ఆత్మబలిదానాల పునాదుల మీద తెలంగాణ నిర్మించబడ్డది. అనేకమంది ఆశయాల కోరికమేరకు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. 60 సంవత్సరాల నుంచి తెలంగాణ పది జిల్లాల ప్రజలు అంతకుముందు 400 సంవత్సరాలు ఒక రాజరిక పరిపాలనమీద పోరాటం చేయడం జరిగింది. ఎందుకంటే మన ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది, మన రాష్ట్రం మనకైతే బాగుంటుంది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి మనకొస్తే బాగుంటుందనేటటువంటి ఆలోచనతో 1969 సంవత్సరంలో కానీ, ఇప్పుడు కానీ అనేక సందర్భాల్లో అనేకమంది త్యాగఫలితాల వల్ల మనం ఈరోజు తెలంగాణ సాధించుకోవడం జరిగింది. నా తెలంగాణ రత్నాల వీణ అన్నట్లు, అనేకమంది కోరికల మేరకు ఈరోజు రాష్ట్రం సాధించుకున్నాము. రాష్ట్రం వచ్చిన తరువాత మన 60 సంవత్సరాల కల ఖచ్చితంగా నెరవేరుతుంది, మొట్టమొదటి బడ్జెట్ ఆ విధంగా ఉంటుందని మనందరమూ ఆశించాము. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఈ ప్రభుత్వానికి మొట్టమొదటిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మనం సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో లక్ష కోట్ల రూపాయలు చూశాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమైనప్పటికీ లక్ష కోట్ల రూపాయల ఫిగర్‌ను చూస్తున్నాము. సంతోషం. లక్ష ఫిగర్ దాటించాలనుకున్నారు దాటించారు. రు.17,300 కోట్లు లోటు బడ్జెట్‌తో లక్ష కోట్ల బడ్జెట్ పెట్టడం జరిగింది. మనం లక్షకోట్లు పెట్టుకున్నా, రు.82 వేల కోట్లు పెట్టుకున్నా బడ్జెట్ బడ్జెట్టే. వాస్తవానికి ఈ ప్రభుత్వానికి ఏం చెప్పదలచుకున్నానంటే రు.82 వేల కోట్లని చెప్పి బాగా అభివృద్ధి చేస్తే బాగుండేది. లక్ష కోట్లని చెప్పి మన ఆశయాలు నెరవేరకుండా ఈ బడ్జెట్ ఉన్నదనేది నా భావన. ఏది ఏమైనప్పటికీ వాళ్ళ ప్రభుత్వం లక్ష కోట్లు పెట్టాలనుకున్నారు పెట్టారు. దాంట్లో నాకేమీ కాంట్రోవర్సీ లేదు. ఈరోజు రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎవరి ఆత్మ బలిదానాలపై, పునాదులపై ఈ బిల్డింగ్ నిర్మాణం చేయబడ్డదో ఆ పునాదుల్నే ఈ ప్రభుత్వం మరిచిపోయిందని నా భావన. ఎందుకంటే ఇక్కడ సభలో ఉన్నవాళ్ళు కావచ్చు, ముఖ్యమంత్రి కావచ్చు, ఉద్యమకారులు కావచ్చు, ఎవరు మాట్లాడినా మనం ఒక్కటే మాట మాట్లాడాము. 1200 మంది ఆత్మ బలిదానాలమీద తెలంగాణ ఏర్పాటైనది. లేదు, లేదు 1200 మంది, కాదు ఇంకా ఇంక్లూడ్ చేయలేదు, ఇవన్నీ ఇంక్లూడ్ చేస్తే 1800 మంది అని ఒక ఫిగర్ అని మాట్లాడడం జరిగింది. ఎవరెన్ని మాట్లాడినా 1200 అనేఒక ఫిగర్ ఎస్టాబ్లిష్ అయ్యింది. దానిలో ఎలాంటి అనుమానంలేదు. ఏ రాజకీయపార్టీ మాట్లాడినా అది అయ్యింది. ఇవాళ వాళ్ళ పునాదులమీద మనం నిర్మాణం చేసుకుని, వాళ్ళవల్ల ఈ ప్రభుత్వం వచ్చి, వాళ్ళవల్ల మన ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులైన వ్యక్తులం మనం. మొట్టమొదటి హామీ అనేది తుంగలో తొక్కడం, ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం 450 మందికి అని ఫైనల్ చేయడమనేది దురదృష్టకరం. దీనిని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్ళు క్లారిఫికేషన్ ఇవ్వచ్చు. నాకేమీ అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : కూర్చోండి రాములునాయక్‌గారు. నర్సారెడ్డి గారిని మాట్లాడనియ్యండి.

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి : క్లారిఫికేషన్ ఇవ్వచ్చు. నాకేమీ అభ్యంతరంలేదు. మంత్రులివ్వవచ్చు. రేపు రిప్లైలో ముఖ్యమంత్రి ఇవ్వచ్చు. ఒకవేళ సుధాకర్ రెడ్డిగారుకానీ, రాములునాయక్ కానీ ఇచ్చినా నాకేమీ అభ్యంతరం లేదు. రిప్లై ఎవ్వరిచ్చినా నాకు అభ్యంతరం లేదు. నేను చెప్పినటువంటి ఫిగర్ ఒకవేళ తప్పు అనుకుంటే నేను ఈ సభలో క్షమాపణ కోరుతాను. మీరు బడ్జెట్ పుస్తకంలో చాలా స్పెసిఫిక్‌గా 450 మంది, రూ.100 కోట్లన్నారు. సరే నిన్న మంత్రి ఒక ప్రశ్నలో సమాధానం చెబుతా – లేదు, లేదు కంటిన్యూ చేస్తామని చెప్పి ఏదో మీది మీది మాటలు మాట్లాడినట్లు అనిపించింది తప్ప ఇది ఈ ప్రభుత్వ నిర్ణయమని, రేపు సభలో ఆర్థికమంత్రి రాజేందర్ గారు ఇస్తారా? లేకుంటే ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌గారు రిప్లై ఇస్తారా? ఆ రిప్లైలో మేము 1200 మందికి ఇస్తామంటే నేను ధన్యవాదాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దీంట్లో మనం ఎలాంటి భేషజాలకు పోయేది లేదు. ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం నాకు లేదు.

(అంతరాయం)

మేము లేఖ ఇవ్వడం తప్పయితే కావచ్చు. కానీ లేఖ ఇవ్వడంవల్లే తెలంగాణ వచ్చిందని మేము భావిస్తున్నాము. లేఖ ఇవ్వకపోతే తెలంగాణ రాదని మేము భావించాము. అదేదో ప్రజలే నిర్వహిస్తారు. దానిని చూసుకుందాం. మేం లేఖ ఇస్తే తెలంగాణ వస్తుంది. మీ లేఖ వల్ల తెలంగాణ ఆగిందని చెప్పినప్పుడు ...

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : నర్సారెడ్డిగారూ, సర్వే జరుగుతున్నది, ఫైనల్ రిపోర్టు రాలేదు. ఫైనల్ రిపోర్టు వచ్చినంక మనం దీనిమీద చర్చిద్దాం. ఇప్పుడు అనవసరంగా అభాండాలు వేయకండి. ఎంతమంది త్యాగాలు చేశారో ఆ లిస్టు సర్వేలో వచ్చిన తరువాత ఎవ్వర్నీ వదిలిపెట్టకుండా ప్రభుత్వం ఇచ్చేదానికి సిద్ధంగా ఉంది.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : రంగారెడ్డిగారూ, కూర్చోండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రేపు ప్రభుత్వ పరంగా ఈ రిప్లై వస్తే సంతోషించే మొట్టమొదటి వ్యక్తిని నేనే. ఈరోజు ఈ సభలో ఈటెల రాజేందర్‌గారుంటారని నేను భావించాను. మా జిల్లాలోని డిచ్‌పల్లి గ్రామంలో యూనివర్సిటీలో బి.యస్.సి చదివే సుమలత అనే అమ్మాయి చనిపోవడం జరిగింది. ఆమె శవం దగ్గరకు ఈటెల రాజేందర్‌గారు వెళ్ళారు. వారు చెప్పారు. తెలంగాణ ఉద్యమం కోసం నీ ప్రాణం త్యాగం చేసినావమ్మా, నీ ప్రాణ త్యాగం వల్ల ఈ తెలంగాణ రావాలని చెప్పేసి అక్కడ ప్రెస్ మీట్‌లో మాట్లాడినటువంటి విజువల్స్ (సభలో ప్రదర్శించారు) ఇవి. చివరికి సుమలత పేరే ఈ 450 లిస్టులో లేకపోవడమనేది దురదృష్టం.

(అంతరాయం)

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ : ఎవరు రెస్పాన్సిబుల్ సార్? 2009 సంవత్సరంలో తెలంగాణ డిక్లేర్ చేసిన తరువాత ఈ చంద్రబాబునాయుడు అపోజ్ చేసిన తరువాత ఇంతమంది బలిదానమిచ్చారు. దీనికి ఎవరు రెస్పాన్సిబుల్? మొత్తం తెలుగుదేశం వారు రెస్పాన్సిబుల్. చంద్రబాబునాయుడు రెస్పాన్సిబుల్.

శ్రీ అరికెల నర్సారెడ్డి : తెలంగాణ లేఖ ఇచ్చారు కాబట్టే, తెలుగుదేశం పార్టీ ఇచ్చింది కాబట్టే ఈ రాష్ట్రవిభజనకి కారణమైంది. ప్రతిపక్షంలో మేజర్ పార్టీ అయిన తెలుగుదేశంపార్టీ లేఖ ఇచ్చింది కాబట్టి ఈ రాష్ట్రం ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో వాళ్ళు స్పందించినందునే తెలంగాణ రావడం జరిగింది. కాబట్టి పూర్వాపరాలకు మనకు అవసరంలేదు. ఎవరు అడ్డం పడ్డారో ప్రజలు తెలుసుకున్నారు. ఆనాడు తెలంగాణ రాదు అని టి.ఆర్.యస్ పార్టీ ఆల్‌రెడీ ఒక నిర్ణయానికి వచ్చింది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : తెలుగుదేశం పార్టీకి మోరల్‌గా రైట్ లేదు మాట్లాడడానికి. చనిపోయిన వాళ్ళ గురించి కానీ, ఉద్యోగుల గురించి మాట్లాడే మోరల్ రైట్ లేదు. మీరు (తెలుగుదేశం పార్టీని ఉద్దేశించి ద్రోహులు. తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేసింన్రు. మీ చంద్రబాబు దగ్గర్నుంచి మీరందరూ కూడా ఒక్కరు కూడా తెలంగాణకు సపోర్టు చేయలేదు. మీరు ద్రోహులు. మీకు మాట్లాడే రైట్ లేదు.

1.40 మ. శ్రీ అరికెల నర్సారెడ్డి: సభ్యులు ఈ విధంగా మాట్లాడుకుంటూ పోతే మధ్యలో డిస్టర్బ్ చేసుకుంటూ పోతే బాగుండదు. సైడ్ ట్రాక్ పట్టించాలనే వాళ్ళ ఆలోచన వారికి ఉంటే ఉండవచ్చు. నేను సైడ్ ట్రాక్ అయ్యే సమస్యే లేదు. నేను మాట్లాడాలనుకున్న విషయం చాలా స్పష్టంగా మాట్లాడతాను. రేపు ముఖ్యమంత్రికానీ, నర్సింహారెడ్డి కానీ ఎవరు రిప్లై ఇచ్చినా నాకు

అభ్యంతరంలేదు. ఎందుకంటే నేను బడ్జెట్ నుండి బయటకెళ్ళడంలేదు. మీరు బడ్జెట్‌లో పెట్టినటువంటి అంశాలమీదనే చాలా స్పష్టంగా మాట్లాడుతున్నాను తప్ప అంతకన్నా ఎక్కువ మట్లాడాలనే ఉద్దేశంలేదు.

శ్రీ మహ్మద్ మామూద్ అలీ : బడ్జెట్‌మీద మాట్లాడితే మంచిదే. కానీ చనిపోయినా, బలిదానం ఇచ్చినా కారణం తెలుగుదేశం పార్టీ.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : సుధాకర్‌రెడ్డిగారూ, ఆయనని మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి: సరే ఆయనకే ఇవ్వండి. నాకేం అభ్యంతరం లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను రాజకీయాలకు పోదలచుకోలేదు. టిఆర్ఎస్ సభ్యులు రాజకీయాలు చేయాలనుకుంటారు కాబట్టి నేను మాట్లాడాలనుకుంటాను. మీరెంత రెచ్చగొడితే నేనంత రెచ్చిపోయి మాట్లాడతాను. నాకు అంతకన్న ఎక్కువ వాయిస్ ఉంది మాట్లాడవచ్చు. కానీ రాజకీయాలు మాట్లాడదలచుకోలేదు. మా పార్టీని తిడుతున్నారు. తిడితే తిట్టండి. మా నాయకుడ్ని, మమ్మల్ని తిడుతున్నారు. కానీ మీరు తెలంగాణని కాపాడండి. తెలంగాణని పట్టపగలు అమ్మేటటువంటి ప్రయత్నం చెయ్యద్దు అనే నా బాధ తప్ప ఇంకొకటేమీ లేదు. మీరు తెలంగాణ ఆత్మ బలిదానం మీద, వారి సమాధుల మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిండ్రో, మీరు 1200 మందికి నష్టపరిహారం కనుక ఇచ్చి ఉంటే ఇవాళ ఈ మాట్లాడే అవకాశం ఎందుకొస్తుంది. దానికి సమాధానం చెప్పండి. ఇవాళ మీరంతా నోరున్నదని మాట్లాడడంకాదు. కాబట్టి నేను చాలా స్పష్టంగా చెప్తున్నాను. ఇవాళ మీరు 1200 మందికి ఇవ్వలేక పోయారు కాబట్టే మాకు మాట్లాడే అవకాశం వచ్చింది. ఇంతకన్నా ఇంకొక అంశం లేదు.

(అంతరాయం)

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, ఒకేమాట. నిజానికి మీరు పదే పదే చెప్తున్నారు. నిజానికి చనిపోయినటువంటి పిల్లల లెక్కలు ఒక్కొక్క సందర్భంలో ఒక్కో పద్ధతుల్లో తీశారు. మేము మాట్లాడిన సందర్భంలో కావచ్చు, మంత్రులు మాట్లాడిన సందర్భంలో కావచ్చు మేము మాట్లాడినటువంటి విషయమేమంటంటే ఆనాడు కేబినెట్ తీర్మానం చేసిన తరువాత అన్నటువంటి మాటలేంటంటే 459 మందిని ఇప్పుడు నిర్ణయించడం జరిగింది. తహశిల్దార్ల ద్వారా, కలెక్టర్ల ద్వారా, లేక అక్కడున్న పార్టీల వల్లనో వచ్చిన సమాచారమది. రాజేందర్‌గారే అక్కడికు వచ్చారు. సుమలత పేరు మీరే కోట్ చేస్తున్నారు. లిస్ట్ ఇవ్వండి. దాంట్లో వివాదమెందుకు? అమరులని వివాదం చేసుకుంటూ మనం అవమానపరచుకోవడం సరైంది కాదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, నా నియోజకవర్గం కాబట్టి నేనొక పేరు ఇవ్వగలిగాను. 1200 మంది పేర్లు ఇవ్వాలంటే నా ఒక్కడితోనే సాధ్యమయ్యేది కాదేమో. మీరు ఎంక్వయరీ వేయండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ హోం మినిస్టర్‌గారూ, నర్సారెడ్డిగారు మాట్లాడినప్పుడు జవాబిచ్చినారేమంటే, ఆ జీ.ఓలో గతంలో కేబినెట్‌లో ఏమి నిర్ణయించినారంటే అమరవీరుల గురించి 1969 సంవత్సరం నుంచి ఇప్పటివరకూ చనిపోయిన వాళ్ళెంతమంది ఉన్నా వాళ్ళందర్నీ కూడా తెలంగాణ ప్రభుత్వం గౌరవించి వాళ్ళకు కావలసిన సౌకర్యాలన్నీ ఇస్తామన్నారు ధన్యవాదాలు. కానీ తుదకు జీ.ఓ.యం.యస్ నెం.4 ప్రకారంగా ఏమిచ్చినారంటే 2009 అని ఇచ్చినారు. మా దగ్గర అదే జీ.ఓ ఉంది. దయచేసి మీద్వారా హోం మినిస్టర్‌గారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఒకవేళ జీ.ఓ మారిస్తే ఆ కాపీని మాకు కూడా ఇచ్చి 1969 సంవత్సరంలో అని యాడ్ చేస్తే మేము సంతోషపడతాం.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: డెఫినెట్‌గా 1969 సంవత్సరం నుంచి ఎవరెవరైతే చనిపోయారో వాళ్ళందరికీ ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయడానికి కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. నర్సారెడ్డిగారూ మిస్‌గైడ్ చేసే ప్రయత్నం చెయ్యద్దు. ఇవాళ కొందరికి ఇచ్చి, కొందరికి ఇవ్వలేదంటే అప్పుడు మాట్లాడండి. సర్వే కంప్లీట్ కాలేదు. సర్వే సమాచారాలు సేకరిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా అవాయిడ్ అయితే, ఎక్కడైనా రాకపోతే మీరు మా దృష్టికి తీసుకురండి. ఇవ్వకపోతే అప్పుడు మీరు నిలదీసి అడగండి. మేము బాధ్యులమవుతాం. కానీ అదేం లేకుండా అనవసరంగా అభాండాలు మోపే ప్రయత్నం, అందులో ఉద్యమంలో లేని వాళ్ళు, మీరు (తెలుగుదేశం పార్టీ) ఉద్యమంలో లేరు, ఉద్యమ ద్రోహులు మీరు మాట్లాడేదేంది. కాంగ్రెస్‌వాళ్ళు కొద్దో, గొప్పో వాళ్ళు త్యాగంచేశారు. శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది. వాళ్ళు మాట్లాడితే అర్థముంది. మీరు ఏం చేశారయ్యా?

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ మెహమూద్ అలీ : తెలంగాణ రాలేకుంటే మీరు రెస్పాన్సిబుల్, మీపార్టీ రెస్పాన్సిబుల్ నర్సారెడ్డిగారూ. మీరే రెస్పాన్సిబుల్ ఇంతమంది బలిదానం ఇచ్చారంటే.

శ్రీ అరికెల నర్సారెడ్డి : ఒక క్లారిఫికేషన్ ఇవ్వండి. మంత్రులను ఇవ్వద్దని కాదు కానీ ప్రతిసారీ లేస్తే ఎట్లా అధ్యక్షా?

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ఒకవేళ మాకుగనుక 450 ఫిగర్ వీళ్ళు ఇచ్చి ఉండకపోతే మేమెట్లా మిస్‌గైడ్ చేస్తాము.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : ఈ ఇష్యూ చాలా సెన్సిటివ్. 1200 మంది చనిపోయారా? 1800 మంది చనిపోయారా అనేది ప్రభుత్వం చేసినా, మేం చేసినా, మీరు చేసినా వేరే రకంగా కాకుండా ఎందుకంటే పైనున్న అమరవీరుల ఆత్మలు కూడా శాంతింపబడాలి. అందరమూ బాగుండాలి. వాళ్ళ త్యాగం మామూలు త్యాగం కాదు. అది దృష్టిలో పెట్టుకుని శ్రీమతి సోనియాగాంధీగారు నిర్ణయం చేసినటువంటిది. కాబట్టి గౌరవ మంత్రి వర్యులు 1969 సంవత్సరం నుండి ఇస్తామని వారు చెప్పారు ఓ.కె. మా షబ్బీర్‌గారూ, మేమందరమూ కూడా వెల్‌కం చేశాము. ఆ రకంగా అంతటితో వదిలేసి ఫర్‌దర్ సబ్జెక్టుకు వెళ్ళండి.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : మీరు బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : మేము ఏం మాట్లాడాలో సభ్యులందరూ మాకు చెప్తే ఎట్లా? మమ్మల్ని డిస్టర్బ్ చేస్తే మళ్ళీ మేము మొదటికి పోవాల్సి వస్తుంది. సమయం లేదు ఎట్లా అధ్యక్షా? నేను లేని ఫిగర్ చెప్పడంలేదు. మీరు 1200 మంది అని ఇచ్చి ఉంటే పంచాయతే ఉండేది కాదు. మీరంతా కన్‌ఫ్యూజ్ అయినట్లున్నారు. ఓ.కె అధ్యక్షా వాళ్ళకి వదిలేస్తున్నాను. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు లేకుంటే ఈటెల రాజేందర్‌గారో ఈ 1200 మందికి ఇస్తూ ఇంకా రేప్పొద్దున 1969 సంవత్సరంలో చనిపోయినటువంటి 400 మందికి ఇస్తూ, అవసరమొస్తే 2000, 2500 మంది ఎంత ఉన్నా తెలంగాణకోసం ఆత్మత్యాగం చేసి వాళ్ళ పునాదుల మీద మనం నిలబడ్డామో వాళ్ళందరికీ కూడా పూర్తిస్థాయిలో ఇస్తారని చెప్పి నేను ఆశిస్తూ రేపు రెప్లై కూడా అదే విధంగా ఉంటుందని చెప్పి నేను ఆశిస్తున్నాను. ఇంక ఆ సబ్జెక్టును పక్కన పెడదాం.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని మనం కొత్తగా సాధించుకున్నాం. నిన్నటివరకూ ఏం తప్పు జరిగినా సమైక్యాంధ్ర ముఖ్యమంత్రులనో, ఆంధ్రా అధికారులనో మనం తెలంగాణాను పదిజిల్లాలను కలిపి చూడడంలేదు, కరెక్టు ఫిగర్ ఇవ్వడంలేదు, దీనివల్ల మన తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే విషయం అన్ని రాజకీయపార్టీలవారూ మాట్లాడుకున్నాము. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతోంది, కరెక్టు రికార్డులు ఇవ్వడంలేదు, రికార్డులు తప్పులు రాస్తున్నారు, తెలంగాణ అభివృద్ధిలో లేకున్నా, అభివృద్ధిలో ఉన్నారని చూపిస్తున్నారు. ఎందుకంటే కరీంనగర్ డెవలప్ అయిపోయింది, నిజామాబాద్ డెవలప్ అయిపోయింది అని తప్పుడు లెక్కలు ఇస్తున్నారని చెప్పి తెలంగాణ పది జిల్లాలకు సంబంధించినటువంటి ప్రతి నాయకులం మాట్లాడినటువంటి మాట. ఇది మొట్టమొదటి బడ్జెట్. తెలంగాణ అధికారులను పెట్టుకున్నాం. ఒక్కరిద్దరు ఉన్నా కానీ మన రాష్ట్రానికి సంబంధించిన వాళ్ళు లేకున్నా కానీ వాళ్ళని తీసేసుకున్నాం. బహిరంగంగా వాళ్ళని వెళ్ళగొట్టాము. మొట్టమొదటిగా మన అధికారులను పెట్టుకున్నాక సామాజిక, ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర వృద్ధిరేటు 2005 నుండి 2010 వరకు 10.5, 2012-13 4.5, రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,000. దేశ తలసరి ఆదాయం రూ.74,000. మన తలసరి ఆదాయం రు.93,000 ఉన్నదని మనం భావించినట్లయితే ఈ ఫిగర్ కరెక్టే. కానీ మరలా మీరిచ్చిన వివరాలలోనే ఇదే బడ్జెట్ పుస్తకంలో ఏమి రాసారంటే, కానీ ఇది వాస్తవానికి విరుద్ధము. అంటే ఇది ప్రభుత్వం ప్రింట్ చేసిందా? లేక ప్రతిపక్షాలు ప్రింట్ చేశాయా? లేకుంటే మనకు పడనటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమో, కేరళా ప్రభుత్వమో పక్క ప్రభుత్వమో ప్రింట్ చేసిందా? ఏంటిది? రాష్ట్రంలో ఒక పక్క మన పది జిల్లాలలో ఆర్థికంగా వెనుకబాటుతనం ఉన్నదని చెప్పేసి బి.ఆర్.జి.యఫ్ నిధులొచ్చాయి. బి.ఆర్.జి.యఫ్ నిధులు ఎవరికిస్తారు? దేశంలో వెనుకబడినటువంటి జిల్లాలకు ఈ నిధులిస్తారు. ఆల్‌రెడీ మనదగ్గర తొమ్మిది జిల్లాలకు బి.ఆర్.జి.యఫ్ నిధులొచ్చాయి. తొమ్మిది జిల్లాలకు బి.ఆర్.జి.యఫ్ నిధులు వచ్చాయంటే ఈ జిల్లాలు ఆర్థికంగా వెనుకబడ్డాయనే. ఇది నిజం కాదా? నిన్నటిదాకా ఆంధ్రాప్రాంతానికి సంబంధించిన వ్యక్తులందరూ చాలామంది అన్ని రాజకీయ పార్టీలవారు అయ్యా మీ తెలంగాణా అభివృద్ధి చెందింది. మీరు అనవసరంగా తప్పుడు వాదన తీసుకువస్తున్నారు అని అన్నప్పుడు లేదు, లేదు పది జిల్లాలు వెనుబాటుతనంలో ఉన్నాయని అందరం ఆర్గ్యుమెంట్ చేశాం. అందరం ఆర్గ్యుమెంట్ చేశాం కాబట్టే, తెలంగాణా జిల్లాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడ్డది కాబట్టే తెలంగాణ సపరేటు రాష్ట్రంగా ఇవ్వడానికి దోహదపడింది.

ఈరోజు మన రాష్ట్రం, మన ప్రణాళిక, మన ముఖ్యమంత్రి వచ్చాకా, ఇదేమి అధ్యక్షా? 93వేల తలసరి ఆదాయం వచ్చింది. దేశంలో 74వేలు, 94వేలు ఉంటే మనం ధనికులమే కదా. మనం మొన్నటిదాకా మాట్లాడిన మాటలు అబద్ధమే కదా. మన రాష్ట్రం

మనకు వచ్చాక, మన అధికారులు మనకు వచ్చాక మనకు ఇలా తప్పులు దొరికితే, ఇదే గనుక సమైఖ్యాంధ్రలో జరిగి ఉంటే మనం దీనికి ఒప్పుకునే వాళ్లమా? మాటలు కోటలు దాటుతున్నాయి. పనులు గడపలు దాటడం లేదు. ఈబడ్జెట్‌కే ఇది ఒక ఉదాహరణ. కాబట్టి, రాబోయే రోజుల్లో ఈవిధంగా తప్పు జరగవద్దని కోరుకుంటున్నాను. ఇంకొకసారి వేలెత్తి చూపేట్టు ఈ ప్రభుత్వం ఉండకూడదని నేను భావిస్తున్నాను. మన రాష్ట్రం వచ్చింది, మన ప్రభుత్వం మన ముఖ్యమంత్రి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలి తప్ప, ఇంకొకరు వేలెత్తి చూపేట్టుగా ఉండకూడదనేదే నా భావన గాని ఇంకోటి కాదు.

**ఇరిగేషన్ :**

అధ్యక్షా, ఈరోజు మన తెలంగాణ రాష్ట్రానికి కావాల్సింది నీరు, విద్యుత్. ఇది జగమెరిగిన సత్యం. ఈ రెండింటిలో మనం వెనుకబాటుతనంగా ఉన్నామనేది వాస్తవం. మనకు గ్రావిటీ మీద వచ్చే నీరు లేకపోవడం మన దురదృష్టం. ఆంధ్రా వారికి గ్రావిటీ మీద నీరు రావడం వారి అదృష్టం. మన రాష్ట్రం నుండి గోదావరి ఒక ప్రక్క నుండి, కృష్ణా ఒక ప్రక్క నుండి పోతుంది. కానీ, దురదృష్టం ఏమంటే గోదావరి, కృష్ణా మన కాళ్ల క్రిందినుండి పోతున్నాయి. ఆంధ్ర ప్రాంతం వారికి గోదావరి, కృష్ణా నెత్తిమీద నుంచి పోతున్నాయి. వారికి షెవర్ ఇప్పుకొని స్నానం చేసేట్టుగా వారికి ఉంటే, బకెట్లనుండి నీరు ముంచుకొని స్నానం చేసేట్టుగా మనకు ఉంటుంది. అలాగా మన రాష్ట్రం గుండా నీరు వెళుతున్నప్పటికీ మనం వాడుకోలేకపోయాం. ఎందుకంటే దానికి లిఫ్టు కావాలి, విద్యుత్ కావాలి. నిధులు కావాలి. ఇన్ని రోజులు ఎందుకంటే నిజామాబాద్ జిల్లాలో కొన్ని ఇరిగేషన్ లిఫ్టులు తెచ్చుకున్నప్పటికీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తెచ్చుకోలేకపోయాం.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చాకా, ఊహించిందేమంటే, సమైఖ్యాంధ్రలోనే ఇరిగేషన్‌కి రూ.15వేల కోట్లు, 20వేల కోట్లు పెట్టుకున్నాం. ఆరోజు సమైఖ్యాంధ్ర బడ్జెట్ లక్షా ఇరవై వేల కోట్లు ఉన్నప్పుడే ఇరిగేషన్‌కి బడ్జెట్‌లో 15వేల కోట్లు పెట్టుకున్నాం. ఈరోజు మనకు లక్ష కోట్ల బడ్జెట్ వచ్చింది. ఆ లక్ష కోట్లలో 15వేల కోట్లు ఇరిగేషన్‌కి ఉంటుందని నేను ఊహించాను. కానీ, ఈరోజు ఇరిగేషన్‌కి రూ.6,500కోట్లు పెట్టారు. ఈ రూ.6,500కోట్లతో ఏమవుతుంది. పెండింగ్ బిల్స్‌కు కూడా పేమెంట్ కావు. మొట్టమొదటగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గౌరవనీయులు శ్రీ కె. చంద్రశేఖర రావు గారు ఈ సభలో ప్రకటన చేసినప్పుడు చాలా సంతోషించాను. లేచి ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేశాను. ఎందుకంటే, ఒక ముఖ్యమంత్రికి పది జిల్లాల గురించి, వాగుల గురించి, వంకల గురించి, కెనాల్స్ గురించి, ప్రాజెక్టుల గురించి ఇంత అవగాహన ఉండడమనేది ఇది చాలా గొప్ప విషయం అని తెలిపాను. ప్రతి జిల్లాలోని లిఫ్టుల గురించి, వాగుల, వంకల గురించి చెప్పడం జరిగింది. ప్రతి నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు నీరు పారిస్తామని చెప్పడం జరిగింది. నేను ఆ మాటకు స్పందించి ముఖ్యమంత్రి గారు ఉండంగా అయ్యా ముఖ్యమంత్రి గారు మీకు ఇంత నాలెడ్జి ఉండడమనేది, ఇంత తెలియడం అనేది రాష్ట్రం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ రాష్ట్రం బాగుపడుతుందని ఆశించాను. కానీ, ఈరోజు బడ్జెట్‌లో ఏముంది? మీరు రూ.6,500కోట్లు పెట్టారు. ప్రతి నియోజక వర్గంలో లక్ష ఎకరాలు పారిస్తామన్నారు. ఏవిధంగా పారిస్తారు? ఈ రూ.6,500కోట్లతో పెండింగ్ బిల్లులే చెల్లించలేము. కొత్త లిఫ్టులు ఎక్కడ కడుతారు? ఎందుకంటే, ఈరోజు 45వేల చెరువులు త్రవ్విస్తామని చెప్పారు. వాస్తవానికి గతంలోని ప్రభుత్వాలు కూడా నీరు-మీరు అని, క్లీన్ అండ్ గ్రీన్ అని అనేక కార్యక్రమాలు చేశారు. ఆర్‌డీ ఉపాధి హామీ పథకం క్రింద తీస్తున్నటువంటి మట్టిని చెరువుల నుండి తీస్తున్నారు, కట్టమీద పోస్తున్నారు. కానీ, అలుగులు, తూముల మరమ్మత్తులు చేయడం లేదు. ఆ అలుగులు, తూములు రిపేరు చేయాలంటే ఇటువంటి నిధులు ఉపయోగపడతాయి. ఈ మట్టుకు నేను మనసారా అభినందిస్తున్నాను. 44వేల చెరువులు ఏవైతే నిర్మాణం చేయాలనుకుంటున్నారో, ఈ నిధులను మళ్లీ మట్టి పనికి పెట్టో, లేకుండా అన్ని రాజకీయ పార్టీలు పెట్టినట్లు మనం కార్యకర్తలకు ఇచ్చుకుంటెనో చేస్తే నష్టం జరుగుతుంది. వాస్తవానికి ఆ చెరువులు ప్రజలకు ఉపయోగపడే విధంగా, అలుగు కడితే ఉపయోగపడుతుందా? తూము కడితే ఉపయోగపడుతుందా అనేది ఆలోచించి ఆ చెరువులు కరెక్టు నిర్మాణం అయ్యేట్లు చేస్తే తప్ప, మనం బాగు పడలేము. నాలాంటి వాన్ని ఏవైనా నిధుల గురించి అడిగితే లేదంటే ఎవరైనా ఎమ్మెల్యేలు నిధుల గురించి అడిగితే మట్టి పనికే పెడతాను ఎందుకంటే నా కార్యకర్తలకు ఏమన్నా కావాలని. కాబట్టి అది పెట్టకూడదనేదే నాయొక్క విజ్ఞప్తి. నిజంగా మరమ్మత్తులు ఏవైనా ఉంటే అవి చేయండి. ఇరిగేషన్ బడ్జెట్‌తో నేను ఏకీభవిస్తలేను. రూ.6,500కోట్లు సరిపోవు.

మన రాష్ట్రంలో ముఖ్యంగా ప్రాణహిత-చేవెళ్ల పెద్ద ప్రాజెక్టు ఉంది. వాస్తవానికి తెలంగాణ పది జిల్లాలకు దీనితో 16లక్షల ఎకరాలు పారేటువంటి అవకాశం ఉంది. ముఖ్యంగా నా జిల్లాలో 3,50,000 ఎకరాలు పారేది ఉంది. నాజిల్లాలో 20,21 మరియు 22 ప్యాకేజీలు

ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో 6,7 మరియు 8 ప్యాకేజీలున్నాయి. ఆ మూడు ప్యాకేజీలు పూర్తయి, ఆయొక్క నీరు కాకతీయ కాలువలో పడితే దానిలోనుండి 35టిఎంసీలు తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఆ 35టిఎంసీలు వస్తే దాదాపు నిజామాబాద్ జిల్లా అంతా సస్యశ్యామలం అవుతుంది. వాటితో 3,56,000ఎకరాలకు నీరు పారే అవకాశం ఉంది. కాబట్టి ఈ 20,21 మరియు 22 ప్యాకేజీలు పూర్తి కావాలంటే రూ.1200కోట్ల నుండి రూ.1500కోట్లు కావాలి. మొత్తానికి ఉన్నటువంటి రూ.6,500కోట్ల బడ్జెట్ నుండి రూ.1200 నుండి రూ.1500కోట్లు ఈ ప్రాణహిత-చేవెళ్లకు పెట్టలేరని నాకున్న సమాచారం. ఒకవేళ పెడుతారని నాకు ఎవరైనా సమాచారం ఇస్తే సంతోషం. పెట్టరనే భావన నాది. బడ్జెట్‌లో రెక్టిఫై చేసుకొని కనీసం ఆ మూడు ప్యాకేజీలు, ఈ మూడు ప్యాకేజీలకు మొదటి ఫేస్‌లో పెడతారని ఆశిస్తున్నాను.

**వాటర్ గ్రిడ్ :**

అధ్యక్షా, వాటర్ గ్రిడ్ గురించి 15, నెల రోజుల నుండి వింటున్నాము. పంచాయతీ రాజ్ మంత్రి గారు గుజరాత్ రాష్ట్రాన్ని సందర్శించి వాటర్ గ్రిడ్ బ్రహ్మాండంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాలకు కూడా ఇది అవసరమని చెప్పి భావించి, ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే ఆలోచనతోని ఈ ప్రభుత్వం ఉన్నదని నేను భావిస్తున్నాను. ఆయొక్క ప్రాజెక్టుకు రూ.35వేల కోట్లు అవుతాయని అంటున్నారు. అయినా సరే ఖచ్చితంగా అది కావాల్సిందే, పూర్తి చేయాల్సిందే.

సభ్యులు మధ్యలో అడ్డుపడుతున్నారు. సభ్యులు సుధాకర్ రెడ్డి గారికి ఎంతో కొంత అడ్డుకోవాలనే ఆవేదన ఉంటుంది. దానికి నేను తప్పు పట్టడం లేదు. స్పోర్టివ్‌గా తీసుకుంటున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, దీనికి ప్రభుత్వం రెండు వేల కోట్లు పెట్టింది. రెండు వేల కోట్లతో ఏమి కాదు. కాంట్రాక్టు తీసుకున్న వారికి మొబిలైజేషన్ అడ్వాన్సు మరియు మిగతా కొన్నింటికే ఆ నిధులు సరిపోతాయి. నేను ఏమంటున్నానంటే ఆల్‌రడీ ఫ్లోరైడ్ స్కీమ్ క్రింద నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ మరియు నల్గొండ జిల్లాలలోని అనేక పథకాలకు గాను ప్రపంచ బ్యాంకు నుండి నిధులు తీసుకున్నాము.

2.00 మ. రెండవ దశలో మనకు కావల్సిందేమంటే పైప్‌లైన్స్ వేస్తే గ్రామాలకు నీళ్లు పెడతాయి. వాస్తవానికి తెలంగాణాలో కొన్ని జిల్లాలలో నీటి సౌకర్యం ఉన్నది. మరీ రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో ఉన్న పరిస్థితులు మనకు లేవు. మనకు కృష్ణా, గోదావరి నదులు ఉన్నాయి. చిన్న చిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. అక్కడ నుండి నీటిని లిఫ్ట్ చేసి గ్రామాలకు నీటిని అందించే అవకాశం ఉన్నది. కామారెడ్డి ప్రాజెక్టు రూ.160కోట్లతో ఉన్నది. అందుకు ఎస్ఆర్ఎస్‌పిలో నీళ్లు ఉన్నాయి. నేను చెప్పిన స్కీములకు ఎక్కడో ఒకచోట నీళ్లు ఉన్నాయి. వాటన్నింటినీ పూర్తి చేయాలని కోరుతున్నాను. వాటర్ గ్రిడ్ పేరు మీద కొత్త కాంట్రాక్టర్లు, కొత్త పనుల పేరుతో నీటిని తీసుకుని పాతవాటిని మరుగున పెడతారేమోనని నాకు భయం కలుగుతున్నది. కాబట్టి వాటన్నింటినీ టేకప్ చేసి పూర్తి చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడున్న మనందరం ఎక్కడో ఒకచోట వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవాళ్లమే. వ్యవసాయంతో సంబంధం లేకుండా ఎవరమూ లేము. వ్యవసాయం విషయంలో ప్రభుత్వానికి నేను ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మా జిల్లాలో ఎర్ర జొన్నల విషయంలో కాల్పులు జరిగాయి. వాస్తవంగా ప్రభుత్వానికి సంబంధం లేని విషయమైనప్పటికీ వాళ్లనెత్తిమీద వేసుకుని రైతులను గందరగోళం చేసి రైతుల పేమెంట్‌కు ముప్పు కలిగే పరిస్థితులు వచ్చాయి. అప్పుడు టిఆర్ఎస్, తెలుగుదేశం అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఉద్యమం చేశాయి. అయినప్పటికీ ఆ ప్రభుత్వం ఎందుకనో స్పందించలేదు. రూ.11కోట్ల 50 లక్షలు అలాట్ చేసినందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రైతులు ఆశించిన మేరకు వచ్చినదానిని నేను అభినందించాలి. పంట రుణాల మాఫీ విషయానికి వస్తే, రూ.4,200కోట్లు పెట్టారు. దానికి కూడా సంతోషం. లెక్కలు వేస్తే రూ.17,000 లేదా 18,000 కోట్లు వచ్చాయి. కాబట్టి, 25 శాతం ఇచ్చామని ఈ ప్రభుత్వం చెప్పుకుంటున్నది. అందులో ఎటువంటి అనుమానం లేదు చెప్పుకోవాల్సిందే. మిగతాది ఏం చేస్తారో చెప్పాలి. ప్రభుత్వ మానిఫెస్టోలో 9 వ పేజీలో చాలా స్పష్టంగా రైతు రుణ మాఫీ లక్ష్యమని పెట్టుకున్నారు. మేము మాట తప్పుతున్నాము, వెనకకు పోతున్నాము,క్షమించమని చెబితే మాకేమీ అభ్యంతరం లేదు. ఇంగ్లీషులో ఒకటి, తెలుగులో మరొకటిగా ఉంటే తెలంగాణాలో ఇది రాని వారు ఎవరైనా ఉన్నారా? తెలంగాణా ప్రజలు అంత అమాయకులా? చదువు రాని వాళ్లా? తప్పు జరిగితే అందులో షేమ్ ఏమీ లేదు. మేము అనుకోలేదు, మా ఉద్దేశ్యం ఇదే అనడంలో తప్పు లేదు. ఒక రాజకీయ పార్టీగా సవరించుకోవచ్చు. మాట మార్చుకోవచ్చు. కానీ, ఇవాళ ఇది బ్లండర్ మిస్టేక్. ప్రజలను గుడ్డి వాళ్లను చేస్తున్నారు. నాకు ఇంగ్లీషు రాకపోవచ్చు కానీ, ఇంగ్లీషు వచ్చినవాళ్లు ఉంటారు.

ట్రాన్స్‌లేషన్ తప్పు అంటే ఎలా? ఈ ప్రభుత్వ విధానం, ఆలోచనే తప్పు కావచ్చు.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : తెలుగు అనువాదంలో తప్పు రావచ్చు. కానీ, మా యొక్క లక్ష్యం ఒక్కటే. మేము గానీ, మా నాయకుడు గానీ ఎన్నికల సందర్భంలో చెప్పిన విషయం ఒక్కటే – లక్షలోపు ఋణం ఉన్న రైతుల ఋణాలు మాఫీ చేస్తామని చెప్పాము. అది నర్సన్నకు కూడా తెలుసు.

(కొంతమంది సభ్యులు దానికి రాజకీయం చేస్తే ఎలా? అని అనసాగారు)

శ్రీ అరికెల నర్సారెడ్డి: నేను పుస్తకంలో ఉన్నదే మాట్లాడుతున్నాను. నేను రాజకీయ నాయకుడినే. నేనేమీ సన్యాసిని కాను. భజన చేయడానికి ఇక్కడకు రాలేదు. అయితే, నేను అడ్డగోలుగా విమర్శించకుండా పుస్తకంలో ఉన్నంతవరకే నేను విమర్శిస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సమయం అయిపోతున్నది. త్వరగా ముగించండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : ఎన్నికల సమయంలో ఏవైనా వాగ్దానాలు ఇవ్వవచ్చు. మాటలు తప్పవచ్చు......

(అంతరాయం)

(టిఆర్ఎస్ మ్యానిఫెస్టో సభలో చూపిస్తూ) ఇది టిఆర్ఎస్ పార్టీ పుస్తకమే కదా! ఇదేమన్నా తెలుగుదేశం పార్టీ ప్రింట్ చేసిందా?

శ్రీ డి. రాజేశ్వర రావు : అది తెలంగాణా రాష్ట్రసమితి విడుదల చేసిన మ్యానిఫెస్టో. అందులో డీవియేట్ అయ్యే ప్రశ్నే లేదు. అందులో చెప్పిన విషయాలను పూర్తిగా అమలు చేసి తీరతామని మీకు చెబుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అవన్నీ అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలనే కోరుతున్నాను. కొత్త రాష్ట్రంలో మంచిగా ఉండాలనే నేను కోరుకుంటున్నాను. రూ.4,200కోట్లు చేశారు. సరే సంతోషం. ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోవచ్చు. నేను ఒప్పుకుంటాను. ఇంకా ప్లానింగ్ చేసుకోవాలి. వాస్తవానికి గ్రామాలలో రైతుల పేరు మీద బ్యాంకులలో 25 శాతం ప్రభుత్వం కట్టింది. ఇందులో మోసం ఏం జరుగుతోందంటే, దానిని వడ్డీ కింద కట్ చేస్తున్నారు. అయితే, లక్ష రూపాయలు ప్రభుత్వమే కడుతుందని ప్రకటన చేసింది. కానీ, బ్యాంకర్లు ఒప్పుకోవడం లేదు. లక్షకు రూ.25,000 వడ్డీ కట్ చేస్తున్నారు. వాళ్లు లక్ష రూపాయలకు అదనంగా లోన్ కింద 30 శాతం వేస్తున్నారు. అంటే బ్యాంకు వాళ్లు కట్ చేసిన రూ.25,000లు పైన అదనంగా వేసే 30 శాతం, మిగిలిన 15,000లు కలిపి అదనంగా రైతుకు రూ. రూ.45,000లు రుణం కొత్తగా అదనంగా రైతుకు ఇస్తున్నారు. బ్యాంకు వాళ్లు ముందుగా వడ్డీ కట్ చేస్తున్నారు.

(అంతరాయం)

బ్యాంకర్లు ముందు పదివేలు వడ్డీ కింద కట్ చేస్తున్నారు. తరువాత మిగిలేది రూ.15,000లు. పోనీ, రూ.25,000లు ఉన్నది అనుకోండి దానిగురించి మనం వివాదానికి వెళ్లవద్దు. ఒక రైతుగా ఉన్న విషయాలను నేను చెబుతున్నాను. సుధాకర రెడ్డి గారు చెప్పినట్లు రూ.25,000లు, రూ.30,000లు కలిపి రూ.55,000లు అవుతుంది. అయితే, ఈ రూ.55,000లు రైతుకు ఇచ్చినప్పుడు అందుకు మాత్రమే సంతకాలు తీసుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, బ్యాంకర్లు చేస్తున్న మోసం ఏమిటంటే, లక్షా ముప్పై వేలకు బ్యాంకు రుణం పై సంతకాలు తీసుకుని డాక్యుమెంటేషన్లు తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. నేను జిల్లాలకు వెడుతున్నాను. బ్లాంక్ పేపర్లమీద రైతులతో సంతకాలు తీసుకుంటున్నారు. ఈ సభ ద్వారా సభ్యులు దీనిని ముఖ్యమంత్రిగారికి చెప్పి రూ.55,000లకే సంతకాలు తీసుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. రైతులు మిమ్మల్ని హర్షిస్తారు. ఒకవేళ రూ.55,000లు కాకుండా రూ.1,30,000లు అని సంతకాలు తీసుకునే పరిస్థితులలో గ్రామాలకు పోలేరు. సమాధానం చెప్పుకోలేరు. ప్రభుత్వం పొరపాటు చేస్తే ప్రతిపక్ష పార్టీగా మేము సంతోషిస్తాము. కానీ, ఇది వాస్తవంగా జరుగుతున్నది. దీనిని రెక్టిఫై చేసుకుంటే మంచిది.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : నర్సన్న చెప్పిన విషయానికి నేను సవాల్ విసురుతున్నాను. ఏ బ్యాంకుకైనా వెళ్లి రూ.55,000 రీ షెడ్యూల్ చేస్తున్నటువంటి వారికి తప్పకుండా రూ.55,000లు అప్పు ఇస్తున్నామని విన్నాము. మిగతా అప్పు మాఫీ చేస్తాము. మేము మా ప్రభుత్వ పరంగా మాఫీ చేస్తామనే మాట చెబుతున్నాము.

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, నేను సుధాకర్ రెడ్డి చెప్పేదాంట్లో నేను స్వాగతిస్తున్నాను. అధ్యక్షా, సుధాకర్ రెడ్డి చెప్పేది నిజమైతే నేను ఈ సభలో సారీ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఎందుకంటే నిజామాబాద్ డిఆర్‌సి మీటింగ్‌లో ...

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: టిఆర్ఎస్ పార్టీని విమర్శించేట్లుగా మాట్లాడతారా? బడ్జెట్ మీద మాట్లాడి సజెషన్స్ ఇవ్వండి. తప్పకుండా మీ సజెషన్స్ తీసుకుంటాము. సజెషన్స్ ఇవ్వకుండా ప్రొవొకేషన్ బాగుండలేదు. ప్రొవొకేషన్లతో సమస్యలు పరిష్కారం కావడం లేదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: నేను వాస్తవాలే మాట్లాడుతున్నాను. నేను మాట్లాడినమాటలలో ఏ ఒక్క పదమైనా తప్పు ఉంటే, నేను క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. వ్యవసాయ శాఖ మంత్రి, పోచారం శ్రీనివాసరెడ్డి, బ్యాంకర్స్ ఛైర్మన్లనే అడిగినప్పుడు మీరు చెప్పింది వాస్తవమనే చెప్పారు. ఎందుకంటే వాళ్ళు అక్కడ ఒప్పుకున్నారు కాబట్టే ఈ అంశం డైరెక్టు వ్యవసాయశాఖామంత్రి దృష్టికి వచ్చింది కాబట్టి, నేను తమ దృష్టికి తీసుకువచ్చాను. కనుక నీటిని రెక్టిఫై చేస్తే, రైతులకు లాభం జరుగుతుంది. అధ్యక్షా, సుధాకర్‌రెడ్డిగారు ఏమంటున్నారంటే, రెక్టిఫై చేసింది వాస్తవమేనని అంటున్నారు. వాస్తవమతే రేపు సభలో చెప్పమనండి. ఒక మంత్రిగా, ముఖ్యమంత్రిగా చెప్పమనండి, ఒక సభ్యుడిగా మైకుల ముందు మీడియా ముందు మాట్లాడడం కాదు కద. ఈ రోజున రైతులకు చాలా అన్యాయం జరుగుతోంది. బ్యాంకులకు అప్పుల కోసం వెళ్ళినప్పుడు చూడకుండా సంతకాలు పెట్టించుకుంటారు. అదేవిధంగా జరుగుతుంది. కావాలంటే మీరు వ్యవసాయ శాఖ మంత్రి ద్వారా సమాధానం చెప్పించండి, మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ, వాస్తవాలు చెప్పాలి. ఒక ప్రతిపక్షపార్టీ సభ్యులుగా భజన చేస్తే మాకు ఏమి వస్తుంది అధ్యక్షా, వాస్తవాలు చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: బడ్జెట్ మీద మాట్లాడండి. సమయం తక్కువగా ఉంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, వాళ్ళే నన్ను డిస్టర్బ్ చేస్తున్నారు. ఛైర్ కూడా అన్యాయంగా మాట్లాడకూడదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు ఆయనను రెచ్చగొట్టడానికే పంపించారు. దాంతో మాకేమీ ఫరక్ పడదు. క్షమాపణ చెప్పే అవసరం మీకు ఉంటుంది కానీ, మాకు లేదు. మేము వాస్తవాలే మాట్లాడతాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఊళ్ళల్లో ఒక సామెత ఉంటుంది. ఊళ్ళల్లో బిడ్డ డెలివరీ కాకపోతే అల్లుడ్ని తిట్టారుట. అల్లుడేం చేస్తాడు, డాక్టర్లు చెయ్యాలి కానీ. ఈ ప్రభుత్వం వారు రాసుకున్న పుస్తకాలకు కూడా చంద్రబాబునాయుడే కారణమా? నవ్వొస్తోంది అధ్యక్షా. తెలంగాణా భారత విత్తన కర్మాగారం కోసం రూ.50 కోట్లు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త వరి వంగడాలను కనుగొనడానికి నిజాం ప్రభుత్వ హయాం నుండి మనకు ఒక కేంద్రం ఉన్నది. వ్యవసాయ శాఖామంత్రి స్వంత నియోజకవర్గంలో వర్ని మండలం, రుద్రవరం మండలంలో ఉన్నాయి. బొప్పాసపల్లి రుద్రూర్‌లో కూడా ఉన్నాయి. 20 మంది శాస్త్రవేత్తలు ఉండాలి. ఇప్పుడు 5గురికి పడిపోయారు. 15మంది షార్టేజి ఉన్నారు. దాదాపు 10, 15 సంవత్సరాలనుండి మూతపడి ఉన్నది. తెలంగాణాలో ఉన్నది అది ఒక్కటే. వ్యవసాయ శాఖ మంత్రికి చెందిన నియోజకవర్గమది. ఈ రెండు వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రాలకు అదనంగా డబ్బులు పెట్టి పూర్తి స్థాయిలో కొత్త వంగడాలను కనుగొనే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

అధ్యక్షా, హార్టికల్చర్ కూడా చాలా ప్రధానమైనది. కోళ్ల పరిశ్రమలో కేజికి పది రూపాయలు ఇస్తామని పెట్టారు. సంతోషం. కోళ్ల పెంపకం పెంచాలి. తెలంగాణాలోని పది జిల్లాలలో కోళ్ల షెడ్లు ఉన్నాయి. కోళ్ల ఉత్పత్తి కూడా మన దగ్గర ఎక్కువ జరుగుతుంది. పది రూపాయల ప్రకటన చేశారు, అయితే ఇది చిన్న కోళ్ల పరిశ్రమలకా, పెద్ద పెద్ద ఇండస్ట్రీలకా? ఎవరికనేది క్యాటగారికల్‌గా ఇందులో లేదు. ఎందుకంటే పెద్ద పరిశ్రమలకు ఇస్తే, దుర్వినియోగమవుతుందనేది చూసుకోవలసి ఉన్నది. తెలంగాణా జిల్లాలలో నీటి సౌకర్యం లేదు. మనది వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లాలు. పాల ఉత్పత్తికి **రూ.16 కోట్ల 30వేలు** పెట్టారు. ఇది సరిపోదు. సబ్సిడీ పెంచాలి. పంజాబ్, హర్యానా, సూరత్ వంటి రాష్ట్రాలలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి రైతు ఆర్థికంగా ప్రయోజనం పొందే విధంగా ఉన్నాయి. కనీసం ఆ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని, తెలంగాణా జిల్లాలలో పాడిపరిశ్రమ అభివృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అందుకొరకే నాలుగు రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. హెరిటేజ్ మాదిరిగా మోసం చేయడం లేదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, కాంట్రవర్సీస్ వద్దులెండి. నేనేమంటున్నానంటే, ఈ ప్రభుత్వం సబ్సిడీ మీద సుమారు రూ.16కోట్లు పెట్టారు. వాటితో ఏం వస్తుంది? జిల్లాకు 50 నుండి 100 బర్రెలు వస్తాయి. అవి ఎవరికిస్తారు? మీరు ప్రతి గ్రామానికి 10 బర్రెలు వచ్చే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించమని అంటున్నాను. మీ ప్రభుత్వానికి సజెషన్స్ ఇవ్వడం కూడా తప్పేనా?

శ్రీ డి. రాజేశ్వరరావు: అధ్యక్షా, ఒక చిన్న రిక్వెస్టు. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు, ప్రజల పట్ల మంచి జరగాలనే

ఉద్దేశ్యంతో పాలకు సంబంధించి నాలుగు రూపాయలు పెంచడం జరిగింది. చంద్రబాబునాయుడుగారి గవర్నమెంటులో విజయడైరీని నాశనం చేసి, దానిని ముక్కలు ముక్కలుగా చేశారు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఆయనకు అర్థం కాకపోతే ఏం చేయాలి? బహుశా, ఆయనకు ఒకటే అర్ధమయినట్లుంది. నేను ఈ ప్రభుత్వానికి చేసేది మంచి సూచనే. పాడిపరిశ్రమ పెరిగి తద్వారా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే మాట్లాడుతున్నాను తప్ప, ముఖ్యమంత్రి గారు మేము ఇంకా ఏ పనులు మొదలు పెట్టలేదని అంటుంటే, మరికొంతమంది సభ్యులు మొత్తం అన్ని పనులు మేమే చేశామని అంటున్నారు. కనీసం మేము చెప్పినవన్నా మీరు నోట్‌చేసుకుని, ఈ మార్చి బడ్జెట్‌కన్నా ఇంప్లిమెంట్‌చేయండి. అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి రాక ముందు నుంచి కే.సి.ఆర్ గారు ప్రతి సభలో కే.జి నుంచి పిజి వరకు ఉచిత విద్య అని మాట్లాడారు. ఈ రాష్ట్రంలో సమైక్యాంధ్రకు సంబంధించిన మంత్రులు, ముఖ్యమంత్రులు ఉన్నారు. దానివలన మనం మంచి భవనాలు, హాస్టళ్లు, మొదలైనవి కట్టుకోలేకపోతున్నామని, సరైన విద్య చెప్పలేకపోతున్నాము కాబట్టి, రేపు ప్రొద్దున తెలంగాణా రాష్ట్రం సాధించుకున్న తరువాత కె.జి. టు పి.జి. విద్య ఇచ్చేద్దామని, బ్రహ్మాండమైన ఎవరి మనవళ్ళైనా చదువుకోవడానికి స్టార్ హోటల్ లెక్కన ఆ భవనాలు ఉంటాయి. 15 ఎకరాలలో భూమి తీసుకుని, అందులో స్విమ్మింగ్ పూల్ కడతామని, అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేట్లు, కేజి టు పిజి వరకు ఉచిత విద్యనందిస్తామని చెప్పారు. ఒక సందర్భంలో కనీసం నా పిల్లలైనా ఆ స్విమ్మింగ్‌పూల్‌లో స్నానం చేసి, అక్కడ చదువుకోలేదని నేను బాధపడ్డాను. కనీసం నా మనమలైనా ఉంటారని ఆశించాను.

శ్రీ మహమ్మద్ మెహమూద్ ఆలీ: ఎడ్యుకేషన్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వ హయాములోనే ఎక్కువ నష్టం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేసి, ప్రైవేటు పాఠశాలలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఇలా మధ్యలో నన్ను డిస్టర్బ్‌చేస్తే నాకు మర్చిపోయే గుణం ఉంది. నేను సబ్జెక్టును మరచిపోతాను. కాబట్టి, దయచేసి నన్ను మాట్లాడనివ్వండి.

2.20 మ. శ్రీ నాయిని నర్సింహారెడ్డి: నర్సారెడ్డిగారూ, కె.జి. నుంచి పి.జి. బంద్ అయిపోయిందా? నాలుగు నెలల పాపయ్యా. నాలుగు నెలల పాప అప్పుడే డాన్స్ చేయమంటే ఎలా చేస్తుందన్నా?

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మేము అడుగుతలేము. మేము పుట్టి నాలుగు నెలలే అయింది, మేము ఏం చేయాలంటారు. ఒకవైపు మేము బ్రహ్మాండాలు చేశాం, అద్భుతాలు సృష్టించాము అని ఒక దిక్కు అంటారు. మీకు క్లారిటీ లేకపోతే మేమేం చేయాలి. ఇది రాష్ట్రానికి సంబంధించిన విషయం. వాస్తవానికి ఇది పెద్ద అంశం. తెలంగాణా యూనివర్సిటీకి సంబంధించి మన పది జిల్లాల్లో ఒక్క హైదరాబాదులో తప్ప ఏదైనా జిల్లాలో యూనివర్సిటీ ఉందా? తెలంగాణా యూనివర్సిటీ ఒక్కటే ఉన్నది. ఎందుకంటే ఇప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మేము, కాంగ్రెస్‌పార్టీవారు మాలో ఎవరు మాట్లాడినా నిన్నటి వరకు ఏమి మాట్లాడినాము? అధ్యక్షా, మాతెలంగాణాకు అన్యాయం జరుగుతుంది. లక్షకోట్ల బడ్జెటులో కడప జిల్లాకు రూ.100 కోట్లు పెడతారు. తెలంగాణా యూనివర్సిటీకి రూ. 20 కోట్లు పెడతారా అని చెప్పి విమర్శించిన సభ ఇది. తెలంగాణా ప్రజలందరినీ కూడా మీరు అవమానం చేస్తున్నారు. కడప జిల్లాకు రూ. 100 కోట్లు ఎలా దోచుకు పోతారు. తెలంగాణా యూనివర్సిటీకి రూ. 20 కోట్లు ఎలా ఇస్తారని పోరాడిన నాయకులం మేమందరం. మన ప్రభుత్వము, మన పార్టీ, మన అధికారం ఇక్కడ వచ్చిన తరువాత మనం ఏమి చేశాము. వాస్తవంగా రూ. 24 కోట్లు పెట్టారు. అవును, వాస్తవమే. సమైక్య రాష్ట్రంలో తెలంగాణా యూనివర్సిటీకి అన్యాయం జరిగింది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: కడప జిల్లాకు తీసుకుపోయిన మాట వాస్తవమా? కాదా? అది వాస్తవమే కదా? వాస్తవం మాట్లాడితే ఇంకెందుకు? ఇంక సమస్యెందుకు?

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, నేనేమంటానంటే నేనింకా మొత్తం మాట్లాడకముందే అలా ఎగబడితే ఎలా? ఇలా డిస్టర్బ్ చేయడం కరెక్ట్ కాదు.నేను ఏది మర్చిపోను.

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్‌రెడ్డి గారు మీరు కూర్చోండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఇక్కడ మన ఉపన్యాసాలు కాదు. ఎవరు గట్టిగా మాట్లాడారనేది కాదు. మన తెలంగాణా యూనివర్సిటీ వచ్చిన తరువాత ముగ్గురు ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రంలో మారారు. సమైక్య రాష్ట్రంలో మొట్టమొదటగా శ్రీ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి గారు, దానితరువాత శ్రీ కె.రోశయ్యగారు, దానితరువాత శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు. మనం ఈ ముగ్గుర్ని కలిపి తిట్టాము. కడప జిల్లాకు రూ.100 కోట్లు, తెలంగాణాకు 20 కోట్లు ఇచ్చారని మనం ఈ సభలో వారిని తిట్టాము. కాబట్టి నాకు జ్ఞాపకం వుంది. ఈ రోజు మీరు కూడా లక్షకోట్ల బడ్జెటులో 24 కోట్లు పెట్టారు. అవి చాలవు. మీరు

దీనికి ఏవిధంగా సమాధానమిస్తారు. చాలా గొప్పగా దానిగురించి చెప్పుకుంటున్నారు. సిగ్గుగా అనిపించడంలేదా? ఇది బడ్జెటా? తెలంగాణా ప్రజల ఆశ ఇదా?

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః శ్రీ నర్సారెడ్డిగారు మనం ఏదైనా తెలంగాణా జిల్లాలకే ఇచ్చుకున్నాము. ఆంధ్రజిల్లాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

శ్రీ అరికెల నర్సారెడ్డిగారుః తెలంగాణా యూనివర్సిటీ మనకు ఒక్కటే ఉన్నది. నేను అబద్దాలు ఆడడం లేదు. అబద్దాలు ఎవరాడుతున్నారు. మీరా? నేనా? మీరు బడ్జెట్ పుస్తకంలో రూ. 24 కోట్లు పెట్టారు. నేను బడ్జెటులో పెట్టిన ఫిగరు మాట్లాడితే మీరు అబద్దాలు అంటున్నారు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అది తెలుగుదేశం ఆఫీసు నుంచి వచ్చిన అబద్దాల ట్రైనింగ్. అదే ట్రైనింగ్ మీరు కొనసాగిస్తున్నారు.

శ్రీ అరికెల నర్సారెడ్డిః ఆయన ట్రేడ్ లీడర్. సభలలో మంచి వక్తగా మాట్లాడుతారు. ఎదుటివారి నోరు మూయించే శక్తి ఆయనకు ఉంది. మేము కేవలము ఫిగర్స్ గురించి మాట్లాడుతున్నాము. మీరు తెలంగాణా యూనివర్సిటీకి రూ. 24 కోట్లు పెట్టారా? లేదా 100కోట్లు పెట్టినా మేము అబద్ద మాడుతున్నామా? దానికి సమాధానం చెప్పమనండి. మీరు రూ. 24 కోట్లు పెట్టారు. ఈ బడ్జెటు ఏమైనా తప్పా? వారు ఇలా చేస్తే మేము ఏమి చేయాలి. గత ముఖ్యమంత్రులు కడప జిల్లాకు రూ. 100 కోట్లు పెట్టారు, తెలంగాణా యూనివర్సిటీకి అన్యాయం చేశారనే మాట అబద్దమా? మనం కిరణ్‌కుమార్‌గారిని, రోశయ్య గారిని, వై.యస్. గారిని తిట్టలేదా? మీరు ఈ రోజు 100 కోట్లు పెట్టాలి గానీ, 24 కోట్లు ఎందుకు పెట్టారు? స్వయంగా తెలంగాణా కొత్త ముఖ్యమంత్రి కేసి.ఆర్ గారు పదవి చేపట్టిన తరువాత మాజిల్లాకు వచ్చారు. నేను కూడా ఆ సభకు వెళ్లాను. ముఖ్యమంత్రిగారికి మేము ఏమి ప్రశ్న వేశామంటే, సమైక్యాంధ్రలో తెలంగాణా యూనివర్సిటీకి అన్యాయం జరిగింది. మనం రూ. 100 కోట్లు పెట్టాలని ప్రతిపక్షంగా మేము, తెలంగాణా యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు కూడా ఆ సభలో చెప్పారు. అయినా కూడా 24 కోట్లు పెట్టారు. మేము తలెత్తుకోలేకపోతున్నాము.

మిస్టర్‌ఛైర్మన్ః మీరు ఏమి సలహాలు ఇస్తారో చెప్పండి?

శ్రీ అరికెల నర్సారెడ్డిః అధ్యక్షా, ఇలా మధ్యలో వారు మాట్లాడటం మంచిది కాదు. నేను ప్రభుత్వాన్ని తిడితే అప్పుడు మీరు మధ్యలో వచ్చి మాట్లాడాలి. కానీ నేనేమీ తిట్టడం లేదు. నేను వాస్తవాలు చెబుతున్నాను. ఎక్కడా నేను తప్పులు చెప్పడం లేదు. ఈ రోజు గృహనిర్మాణ శాఖ వుంది. కెసిఆర్ గారు సభల్లో ఒక్కటే మాట చెప్పారు, ఈ రాష్ట్రంలో మనం 40 వేలు, 50 వేలతో ఇళ్లు ఇస్తున్నాము. ఆరు అడుగులున్న వాడు పడుకుంటే ఒక వైపు గోడ తగులుతుంది, మరొకదిక్కు చేతులు తగులుతున్నాయి. మనకు ఒక మేక లేదా బర్రె ఉంటుంది. ఆ మేక యూరిన్‌కు పోతే మన ముఖం మీద పడుతుందని ముఖ్యమంత్రిగారు ఆవేదనతో మాట్లాడారు. ఆ ఆవేదనని నేను కూడా అర్థం చేసుకున్నాను. అది కరెక్ట్. ఎందుకంటే ఇల్లు చిన్నగా ఉంది. మనకు ఇల్లు పెద్దగా ఉండాలి. డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తానని ఆయన అన్నారు. దానికి సంతోషం. ఒక పేదవాడు, మామూలు వ్యక్తి డబుల్ బెడ్‌రూం ఇల్లు కడితే, ఒక బెడ్‌రూం ఉంటుంది. అల్లుడు వచ్చి వాకిట్లో కాలుమీద కాలువేసుకుని కూర్చోవచ్చు. ముందు మేకను వెనుక బర్రెను కట్టేసుకోవచ్చు, అని నేను కూడా అనుకున్నాను. సంతోషం, రూ. 1000 కోట్లు పెట్టారు. ముఖ్యమంత్రిగారు మొట్టమొదటి సభలో గజ్వేల్ నియోజక వర్గంలో 5000 ఇళ్లు ఇస్తామని ప్రకటనిచ్చారు. నేను సంతోషపడుతున్నాను. ముఖ్యమంత్రి గారు తన సొంత జిల్లాలో అలా చెయ్యాలి. అందులో తప్పులేదు. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. నేను ఏమని అనుకున్నానంటే, 119 నియోజకవర్గాలలో కూడా ఇదేవిధంగా 5000 ఇళ్లు ఈ 5 సంవత్సరాలలో ఇస్తారని నేను భావించాను. అప్పుడు ప్రతి పేదవాడికి కూడా డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టుకోవచ్చు. అల్లుడు వచ్చి వాకిట్లో కాలుమీద కాలువేసుకుని కూర్చోవచ్చు. ముందు మేకను వెనుక బర్రెను కట్టేసుకోవచ్చు అని అనుకున్నాను. బడ్జెట్ రూ. 1,000 కోట్లతో ప్రవేశపెట్టారు. రూ.400 కోట్లు మీ గజ్వేల్ నియోజకవర్గానికి సరిపోతాయి. ఇక మిగిలింది రూ. 600 కోట్లు. ఒకవేళ రూ. 1000 కోట్లు పంచినాగానీ కేవలం 150 ఇళ్లకు సరిపోతుంది. డబుల్ బెడ్ రూం ఫ్లాటు అంటే ముందు స్థలం కొని తర్వాత నిర్మించాలి. అంటే దాదాపు ఒకొక్క ఇంటికి సుమారుగా రూ 4.50లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఖర్చవుతుంది. ఒకొక్క ఇంటికి ప్రభుత్వం రూ 3.50 లక్షలు ఇస్తానంటుంది, కానీ రూ 1.50 లక్షల వరకు స్థలం కొనడానికి సరిపోతుంది.

(అంతరాయం)

శ్రీ మహ్మద్ మహమూద్ అలీః నర్సారెడ్డి గారూ, మీరు కన్ఫ్యూజ్ చేస్తున్నారు. వాళ్లు 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామంటున్నారు. ఒక సంవత్సరంలో కడతామని వారు చెప్పడం లేదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : ఇంతకుముందు ఎంజాయ్‌మెంటు సర్టిఫికెట్‌సిస్టమ్‌లో ఈ స్కీము ఉండేది. వీరికి సబ్జెక్టు అర్థం కాకపోతే మేము ఏమీ చేయలేము. ఎంజాయ్‌మెంటు సర్టిఫికెటు ప్రక్కన పెట్టేసి, ముఖ్యమంత్రిగారు స్వయాన ఒక హౌసింగ్ కాలనీ కట్టించి ఇస్తాను, రూ.3.50 లక్షలతో ఇళ్లు కట్టించి ఇస్తాను అంటున్నారు. రూ.3.50 లక్షలతో ఇళ్లు వస్తాయి. కానీ స్థలం కూడా ప్రభుత్వమే కొనాల్సి ఉంటుంది. మీకు అర్థమైతే మాకు ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: నర్సారెడ్డి గారూ, ముఖ్యమంత్రిగారు చెప్పింది చెప్పినట్లు అక్షరాలా చేసి చూపిస్తాం. రెండు బెడ్‌రూమ్‌లు, హాలు, వంటగదితో కూడిన ఇంటిని నిర్మిస్తాము. అది మీరు కూడా చూస్తారు. అప్పుడు మీరు నోరెళ్లబెడతారు. అప్పుడు మీ తెలుగుదేశం పార్టీ బండారం బయటపడుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎం.రంగారెడ్డి: 40 లక్షల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం 5 సంవత్సరాలలో నిర్మించింది. సంవత్సరానికి 10 లక్షల ఇండ్లను నిర్మించాలి. వారిని చెప్పమనండి మాకు ఏమీ అభ్యంతరం లేదు. చప్పట్లు కొడతాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి: సరే అధ్యక్షా, నేనంటే రూ.3.50 లక్షలతో ఇంటిని నిర్మించాలనుకుంటున్నాను. నేను డబ్బుల గురించి ఎందుకు మాట్లాడుతున్నానంటే మీరు పెట్టిన రూ 1,000 కోట్లు సరిపోవనే తప్ప నాకు వేరే ఉద్దేశ్యం లేదు. వీళ్లు చెప్పిన స్కీం కు రూ. 42 వేల కోట్లు కావాలి. రూ 1,000 కోట్లతో కట్టిస్తామంటే మమ్మల్ని ఎలా నమ్ముమంటారు? నియోజకవర్గానికి 250 ఇళ్లు నిర్మిస్తామంటున్నారు. కానీ ఒక్కొక్క నియోజకవర్గంలో 100 నుండి 50 గ్రామాలవరకూ ఉంటాయి. 250 ఇళ్లు ఎలా సరిపోతాయి?

మిస్టర్ ఛైర్మన్ : నర్సారెడ్డి గారూ, మీరు త్వరగా ముగించండి. ఈ రోజు బడ్జెట్‌పై చర్చకు చివరిరోజు. మాట్లాడేవారు ఇంకా ఉన్నారు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : నేను ప్రతీదీ బడ్జెట్‌లో పెట్టింది కోట్ చేస్తున్నాను. కావాలంటే మీరు రిప్లై ఇవ్వండి. మాకు ఏ అభ్యంతరం లేదు. ఇళ్లు కట్టించి మంచిపేరు తెచ్చుకోండి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు సలహాలు, సూచనలు ఇవ్వండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: ప్రతిపక్ష పార్టీగా మేము సలహాలు, సూచనలు ఇస్తున్నాము. మీరు విని పాటిస్తే బాగుంటుంది. లేదంటే మేము ఏమీ చేయలేము. మీరు బడ్జెట్ లో పెట్టిన రూ. 1,000 కోట్లు ఏమాత్రం సరిపోవేది నా ఆవేదన అధ్యక్షా. నాకు మాట్లాడడానికి కొంత సమయం కావాలి.

శ్రీ ఎస్.రాములు నాయక్: అధ్యక్షా, నర్సారెడ్డి గారు మాట్లాడేది వాస్తవంగా ఉండాలి. వారు అమరవీరుల దగ్గరి నుండి మొదలు పెట్టారు. శ్రీ చంద్రబాబునాయుడు గారు, శ్రీ వెంకయ్యనాయుడు గారు సపోర్టు చేయకపోతే అదే రోజు తెలంగాణా వచ్చి ఉండేది.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్ష గౌరవసభ్యులు చెప్పింది నిజం. తెలుగుదేశం సపోర్టు చేసింది కాబట్టే తెలంగాణా వచ్చింది. దీనిలో ఎటువంటి అనుమానం లేదు. మేము కూడా ఒప్పుకుంటున్నాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులకు ఇవ్వాల్సిన దానికంటే ఎక్కువ సమయం ఇచ్చారు. వారు అనవసర విషయాలు మాట్లాడి సభా సమయం వృధా చేస్తున్నారు. దయచేసి వారిని ముగించవలసిందిగా కోరుతున్నాము.

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, మరొకసమస్య విద్యుత్. రాబోయే 5 సంవత్సరాలలో 20 వేల మెగావాట్లు విద్యుత్ కొనుగోలు చేస్తామంటున్నారు. దానిని మేము కూడా స్వాగతిస్తున్నాము. కానీ మన పయనం కూడా అదే దిశలో ఉండాలి. కేవలం రూ. 1000 కోట్లు పెట్టి ఏవిధంగా 20 వేల మెగావాట్లు చేస్తారో తెలియదు. మీరు సమర్థించుకుంటే మాకు అభ్యంతరం లేదు. కానీ, మనకు కరెంటు కావాలి. వారిని కరెంటు తెమ్మని చెప్పండి. ఈ బడ్జెట్ సరిపోదు. ఎందుకంటే, మనం పెట్టిన ప్లాన్‌కు 20 వేల మెగావాట్ల విద్యుత్ కావాలంటే, 6 వేల మెగావాట్ల విద్యుత్ జెన్‌కో ద్వారా వెయ్యాలి. దానికే నిధులు సరిపోవు. నిధులు ఇంకా పెంచుకుంటే బాగుంటుందని, వారు అనుకున్న కోరికలు నెరవేరతాయని నేను భావిస్తున్నాను.

మరొక అంశం పరిశ్రమలు. యువనాయకులు శ్రీ కెటిఆర్‌గారు కొన్ని పథకాలను అనౌన్స్ చేయడం జరిగింది. మెదక్ జిల్లాలో 12,300 ఎకరాలు రూ. 40 వేల కోట్ల పెట్టుబడితో పరిశ్రమల జోన్‌ను తీసుకువస్తామంటున్నారు. అయితే నా విన్నపం ఏమిటంటే, హైదరాబాద్ చుట్టు ఇన్ని వేలకోట్లు పెడితే మిగతా జిల్లాలకి అన్యాయం జరుగుతుంది. మా నిజామాబాద్ జిల్లాలో ఎన్.హెచ్.44 మెదక్ నుంచి ఆదిలాబాద్ వరకూ ఉన్నది. ఆ రహదారిమొత్తం కారిడార్‌గా ప్రకటించాలి, వీలైతే మెదక్‌లో పెట్టకుండా మూడుజిల్లాలకు ఉపయోగపడే విధంగా మూడు లక్షల యాభైవేల ఉద్యోగాలు

అంటున్నారు. కాబట్టి మీరు మెదక్‌లోనో, రంగారెడ్డిలోనో పెడితే ఉత్తరతెలంగాణ సెపరేట్, దక్షిణ తెలంగాణ సెపరేట్‌గా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందాలని నేను కోరుకుంటున్నాను.

2.40 మ. ఇప్పటి వరకు మాట్లాడారు. తెలంగాణాలో యన్‌యస్‌యఫ్, యన్‌సియఫ్ షుగర్ ఫ్యాక్టరీలు నిజామాబాదు, మెదక్ మరియు మెట్‌పల్లిలో ఉన్నాయి. గత ప్రభుత్వాలు వీటి విషయంలో తప్పులు చేశాయి, అగ్రిమెంట్ నచ్చడం లేదు, దీన్ని మారుస్తామని వీళ్లు చెప్పారు. దీని మీద నేను రెండు ప్రశ్నలు వేశాను కాని అవి కట్ అయిపోయాయి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఇక్కడ అంతా సీనియర్ సభ్యులే ఉన్నారు, షుగర్ పేషంట్స్ ఉన్నారు . నర్సారెడ్డి గారికి గంటకు పైగా టైము ఇచ్చారు. అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు. బడ్జెట్‌కి సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. మీరేమో ఆయన్ని కంటిన్యూ చేయిస్తున్నారు. ఇది న్యాయం కాదు, సభ్యులందరూ వెళ్లిపోయారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: నర్సారెడ్డి గారూ, మీరొక్కరే ఎక్కువ టైము తీసుకుంటే ఎలా? తొందరగా పూర్తి చేయండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : సార్, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. యన్‌యస్‌యఫ్, యన్‌సియఫ్ షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించింది. ఇది సీజన్. ఈ ప్రభుత్వం ఏమి చేసిందంటే – గత అగ్రిమెంటు బాగాలేదు, ప్రభుత్వమే ఈ షుగర్ ఫ్యాక్టరీలను టేకోవర్ చేస్తుందని చెప్పారు, సంతోషం . మీరు టేకోవర్ చేస్తారా లేక ఉన్న అగ్రిమెంటునే నడిపిస్తారా? ఏదో ఒక నిర్ణయం తీసుకోండి. ఇప్పుడు షుగర్‌కేన్ విత్తనం వేయాలి, అక్కడున్న యాజమాన్యం విత్తనం వేయడం లేదు. దాని వల్ల ఫ్యాక్టరీ మూత పడే పరిస్థితి వచ్చింది. టేకోవరైనా చేసుకోండి, లేదా పాత అగ్రిమెంటునైనా కంటిన్యూ చేయండి. యన్‌సియఫ్ షుగర్ ఫ్యాక్టరీ గత పది సంవత్సరాల నుంచి ఖాయిలా పడింది. మా ప్రభుత్వం వస్తే ఈ రెండు షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి ప్రారంభిస్తామని టిఆర్‌యస్ వాళ్లు ఉద్యమ సమయంలో చెప్పారు. రెండూ మూత పడే పరిస్థితుల్లో ఉన్నాయి. వాటిని తిరిగి ప్రారంభించాలని కోరుతున్నాను.

మన తెలంగాణ రాష్ట్రంలో గల్ఫ్ బాధితులు, బీడీ కార్మికులు చాలా మంది ఉన్నారు. నిజామాబాదు జిల్లాలో బీడీ కార్మికులు 3.50లక్షల మంది ఉన్నారు. అలాగే కరీంనగర్ జిల్లాలో 3.50లక్షల మంది ఉన్నారు. ఉద్యమ సమయంలో వీళ్లందరినీ మనం వాడుకున్నాం . గత ప్రభుత్వంలో వీళ్లకి రోజు వారీ కనీస వేతనం రూ.130 లు నిర్ణయిస్తూ జీ.ఓ. నెం. 41 జారీ చేశారు. ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా పని చేసిన నాయిని నర్సింహారెడ్డి గారికి ఈ విషయం తెలుసు . ఈ కనీస వేతనాన్ని మా ప్రభుత్వం రూ.150లు చేస్తుందని కె.సి.ఆర్. గారు చెప్పడం జరిగింది. వీళ్లకి కనీస వేతనం క్రింద రూ.150లు రావాలి. అలాగే 20 పని దినాలు రావాలి. ఇవి ఇంప్లిమెంటు చేసి బీడీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. భృతి క్రింద వాళ్లకి నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామని ఈ ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ బడ్జెటులో ఎక్కడా దాని ప్రస్తావన లేదు. దీన్ని కూడా బడ్జెటులో ఇన్‌క్లూడ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

గల్ఫ్ బాధితుల విషయాన్ని మనం ప్రతి సందర్భంలో వాడుకున్నాం . ముఖ్యంగా టిఆర్‌యస్ పార్టీ చాలా వాడుకుంది. తెలంగాణాలో టిఆర్‌యస్ ప్రభుత్వం ఏర్పడితే ఏవిధంగానైతే కేరళలో ప్యాకేజీ ఇస్తున్నారో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ఒక ప్యాకేజీ ఇస్తామన్నారు. వీసాలు, సిస్టంలో అన్యాయం జరుగుతోంది, మేము కొత్త విధానం తీసుకొస్తామన్నారు. అయితే దాని గురించి కూడా బడ్జెటులో ఎక్కడా ప్రస్తావన లేదు. కాబట్టి ఈ గల్ఫ్ బాధితుల విషయాన్ని కూడా బడ్జెటులో ఇన్‌క్లూడ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఇంకా ఆర్ అండ్ బి, ఇరిగేషన్, బిసి, యస్సీ, యస్టీ , మైనారిటీ సంక్షేమం వంటి ఐదు ముఖ్యాంశాలున్నాయి, ఒక పది నిముషాల సమయం ఇస్తే ముగిస్తాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: లేదు, సమయం అయిపోయింది. సభ్యులు ఏమంటున్నారో మీరు కూడా వింటున్నారు కదా ! సభ్యులలో షుగర్ పేషంట్స్ ఉన్నారు, వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు, దయచేసి అర్థం చేసుకోండి. మీకు గంటన్నర సమయం ఇచ్చాం, ఇంకా మాట్లాడుతామంటే ఎలా?

శ్రీ అరికెల నర్సారెడ్డి: అవును సార్, ఆ పెద్ద మనుష్యులను చూస్తుంటే బాధ కలుగుతోంది. ఇప్పుడు ముగిస్తాను కానీ మరి రేపు నన్ను కంటిన్యూ చేయనిస్తారా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: లేదు, రేపు ఇక సమయం ఇవ్వం, ఈరోజే త్వరగా పూర్తి చేయండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: ఓ.కె. సార్ . యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కి రూ.15వేల కోట్లు పెట్టాలి, కానీ కేవలం రూ.7వేల కోట్లే పెట్టారు. గత

ప్రభుత్వాలు పెట్టలేదు కాబట్టి పోయాయి. దీనికి సంబంధించి చట్టం వచ్చింది. కంపల్సరీగా యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ క్రింద అవసరమైన నిధులు కేటాయించాలి. చట్టం అమలు చేయమని అంటున్నాం . బిసి, మహిళా మరియు శిశు సంక్షేమానికి చాలా తక్కువ కేటాయింపులు చేశారు. వచ్చే మార్చి బడ్జెట్‌లోనైనా వీటిని రెక్టిఫై చేయాలని, ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం మంచి దారులు వేయాలని, నవ తెలంగాణ నిర్మాణం కోసం ఈ ప్రభుత్వం పాటుపడాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ తరపున మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ, ఎక్కువ కేటాయింపులు చేయకపోయినా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: నవంబర్ 13, ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 2.46p.m.to meet again at 10.00a.m. on Thursday, 13th November, 2014).

***

"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."